RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 259, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 24 - డిసెంబర్ - 2025 , వెల రూ.5/-

### సత్తా ఉన్నవాళ్లు తక్కువగా మాట్లాడతారు బొత్స సత్యనారాయణ



- పీకుడు భాష ప్రజలకు ఉపయోగపడదన్న బొత్స

2లో

### భారత్-న్యూజిలాండ్ వాణిజ్య ఒప్పందంపై ఆ దేశ విదేశాంగ మంత్రి తిరుగుబాటు



- భారత్-న్యూజిలాండ్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం
- ఇది న్యూజిలాండ్‌కు తీవ్ర నష్టం చేకూరుస్తుందన్న విదేశాంగ మంత్రి విన్‌స్టన్ పీటర్స్

2లో

### అసెంబ్లీకి రాని కేసీఆర్ మీడియా సమావేశంలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు



- ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విషం కక్కుతున్నారని ఆగ్రహం
- ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు పెడుతున్నామన్న ఉపముఖ్యమంత్రి

2లో

# 29 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలి

- ★ అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో సాగునీటి ప్రాజెక్టులపై విస్తృత చర్చ నిర్వహించాలి
- ★ కృష్ణా, గోదావరి జలాలపై బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలి
- ★ బీఆర్ఎస్ హయాంలో చేసిన నిర్ణయాలు, కుదుర్చుకున్న ఒప్పందాలు వివరించాలి
- ★ అవసరం అయితే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలన్న ముఖ్యమంత్రి
- ★ సచివులతో దాదాపు మూడున్నర గంటల పాటు భేటీ
- ★ మరింత కష్టపడితే అత్యధిక పంచాయతీలు వచ్చేవని వ్యాఖ్య
- ★ మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో గట్టిగా పనిచేయాలని సూచన



హైదరాబాద్: జల వివాదాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంపై అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో విస్తృత చర్చ నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ముఖ్యంగా కృష్ణా, గోదావరి జలాలపై బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని శాసనసభ వేదికగా ఎండగట్టాలని సహచర మంత్రులకు సూచించారు. బీఆర్ఎస్ అధినేత, విపక్ష నేత కేసీఆర్ తాజాగా విలేకరుల సమావేశం నిర్వహించి రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో సాగునీటి రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేశారని, కృష్ణా జలాలపై హక్కులను రాబట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. మిగతా.. 2లో



2లో

### భారత్ - బంగ్లాల మధ్య ఉద్రిక్తతల వేళ రష్యా కీలక వ్యాఖ్యలు

- బంగ్లాదేశ్ స్వాతంత్ర్యోద్యమంలో భారత్ పాత్రను గుర్తు చేసుకోవాలని హితవు
- సాధ్యమైనంత త్వరగా భారతదేశంతో సంబంధాలు మెరుగుపర్చుకోవాలని సూచన
- ఇరు దేశాల మధ్య స్థిరత్వం కోసం వైరాన్ని వీడాలన్న రష్యా రాయబారి

### ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, కేటీఆర్ లకు నోటీసులు ఇవ్వాలని సిట్ నిర్ణయం!..

స్వాగతించిన బండి సంజయ్

ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, కేటీఆర్‌లకు నోటీసులు సిట్ నిర్ణయాన్ని స్వాగతించిన కేంద్రమంత్రి బండి సంజయ్
ఎస్ఐబీని అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేశారని ఆరోపణ
టీవీ సీరియల్స్ పూర్తయ్యాయి, కానీ కేసు తేలలేదన్న విమర్శ
విచారణ అధికారులకు స్వేచ్ఛనివ్వాలని డిమాండ్



హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లకు నోటీసులు జారీ చేయాలని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నిర్ణయించింది. ఈ నిర్ణయంపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ స్పందిస్తూ, దీనిని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మిగతా.. 2లో



2లో

### మంచు కమ్ముతోంది.. చలి చంపుతోంది!

బాపట్ల పట్టణంలో దట్టంగా మంచు

బాపట్ల : జిల్లాలో పట్టణాలు, పల్లెలపై పొగమంచు కమ్ముతోంది. ప్రజలు చలికి గజగజ వణుకుతున్నారు. ఉదయాన్నే బయటకు రావాలంటే భయపడుతున్నారు. శీతల వాతావరణంలో వైరస్‌లు, బ్యాక్టీరియాలు విజృంభించి పలురకాల వ్యాధుల బారినపడుతున్నారు. బాపట్ల, చీరాల ప్రాంతీయ ఆసుపత్రులు, రేపల్లె, అద్దంకి, పర్చూరు సామాజిక ఆసుపత్రుల్లో ఔట్‌పేషెంట్ విభాగానికి అనారోగ్యంతో వచ్చే వారి సంఖ్య పెరిగింది. మంచులో సాధ్యమైనంత వరకు బయట తిరగకుండా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. నిరుడి కన్నా ఈ ఏడాది చలి మిగతా.. 2లో

### 2030 నాటికి దేశంలో 2,550 జీసీసీలు..



ఉద్యోగార్థులు వ్యూహాత్మకంగా ఏఐని అనుకరించాలి..

'డిజిటల్ సేవల మార్కెట్ కేంద్రంగా భారత్'పై ఐఎల్‌వో నివేదిక




హైదరాబాద్ : కృత్రిమ మేధ(ఏఐ) కార్యకలాపాల ఉత్పత్తులు, రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా నిలుస్తోందని ప్రపంచ కార్మిక సంస్థ(ఐఎల్‌వో) వెల్లడించింది. ఏఐతో ఎంట్రీలెవల్ ఉద్యోగాలకు కొంత ముప్పు ఉన్నప్పటికీ... దీన్ని అధిగమించేందుకు సంస్థలు, కార్మికులు, ఉద్యోగార్థులు వ్యూహాత్మకంగా ఈ టెక్నాలజీని అనుకరించాలని సూచించింది. ఉద్యోగావకాశాలను మిగతా.. 2లో

# ఐటీ విప్లవం తర్వాత క్వాంటం విప్లవం.. దానికి ఏపీనే నాయకత్వం

అమరావతిని భారత క్వాంటం వ్యాలీగా అభివృద్ధి చేయడమే లక్ష్యమన్న సీఎం

- ★ వచ్చే రెండేళ్లలో ఏపీలోనే క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు ఉత్పత్తి చేస్తామని ప్రకటన
- ★ లక్ష మంది క్వాంటం నిపుణులను తయారు చేయాలనేది ప్రభుత్వ ప్రణాళిక అన్న చంద్రబాబు
- ★ విశాఖ డేటా సెంటర్ల గ్లోబల్ హబ్‌గా మారుతోందని వ్యాఖ్య
- ★ క్వాంటం, ఏఐ, గ్రీన్ హైడ్రోజన్‌తో ఫ్యూచర్ రెడీ ఏపీ నిర్మాణమని వెల్లడి



అమరావతి: "క్వాంటం టాక్ బై సీఎం సీబీఎన్" కార్యక్రమంలో సీఎం చంద్రబాబు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగం చేశారు. క్వాంటం టెక్నాలజీ, భారత విజ్ఞాన చరిత్ర, దేశ-రాష్ట్ర భవిష్యత్ ఆర్థిక దిశపై సమగ్రంగా వివరిస్తూ, అమరావతిని భారత క్వాంటం వ్యాలీగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజెంటేషన్ ద్వారా క్వాంటం ప్రోగ్రామ్‌లోని కీలక అంశాలను వివరించిన సీఎం, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మిగతా.. 2లో

### నేషనల్ హెరాల్డ్ కేసు.. సోనియా, రాహుల్‌లకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

- ఈ నెల 16న విచారణ కోర్టు జారీ చేసిన ఆదేశాలపై స్టే విధించాలని ఈడీ కోరింది
- జస్టిస్ రవీందర్ దుదేజా ఈ కేసుపై విచారణను వచ్చే ఏడాది మార్చి 12కు వాయిదా



ఢిల్లీ: నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ తదితరులపై దాఖలు చేసిన ఛార్జిషీటును పరిగణనలోకి తీసుకునేందుకు నిరాకరిస్తూ విచారణ కోర్టు జారీ చేసిన ఆదేశాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఢిల్లీ హైకోర్టులో సవాలు చేసింది. ఈడీ దరఖాస్తుపై స్పందించాల్సిందిగా సోనియా, రాహుల్ తదితరులకు ఉన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. మిగతా.. 2లో

# ఏపీలో పర్యాటకుల భద్రతకు టూరిజం సేఫ్టీ, ప్రొటెక్షన్ పాలసీ

పర్యాటక ప్రదేశాల్లో ప్రత్యేక ప్రవర్తనా నియమావళి అమలుకు సూచన



అమరావతి: ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకునే విధంగా ప్రణాళికలకు రూపకల్పన చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రానికి వచ్చే పర్యాటకులకు 100 శాతం భద్రతకు భరోసా ఇవ్వాలని, ఆంధ్రప్రదేశ్ అన్ని విధాలా సురక్షితమన్న భావన పర్యాటకుల్లో కలిగేలా చూడాలని అన్నారు. అందుకోసం టూరిజం సేఫ్టీ అండ్ ప్రొటెక్షన్ పాలసీ తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రానికి వచ్చే పర్యాటకులు సంతోషంగా తిరిగి వెళ్లాలని, ముఖ్యంగా కుటుంబ సభ్యులందరూ తరలి వచ్చినప్పుడు వారికి భద్రమైన పరిస్థితులు కల్పించాలని, మహిళా పర్యాటకుల భద్రతకు ప్రత్యేక విధానం తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, ఉపాధి కల్పనపై పర్యాటక, దేవాదాయ, ఆర్ అండ్ బి శాఖల మంత్రులు, అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. మిగతా.. 2లో




### ముందస్తు ప్రణాళికలో రాష్ట్ర ఎన్నికల అధికారులు

2002 ఓటరు జాబితాతో 2025 జాబితా మ్యాపింగ్

హైదరాబాద్: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) సర్వేకు కావాల్సిన ముందస్తు ఏర్పాట్ల ప్రక్రియ రాష్ట్రంలో వేగంగా కొనసాగుతోంది. మూడో దశలో తెలంగాణలోనూ ఎస్ఐఆర్ ఉంటుందని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్(సీఈసీ) స్పష్టం చేయడంతో రాష్ట్ర ఎన్నికల యంత్రాంగం క్షేత్రస్థాయిలో మ్యాపింగ్ సర్వే వేగవంతం చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చివరిసారిగా మిగతా.. 2లో

# ఏపీలో పర్యాటకుల భద్రతకు టూరిజం సేఫ్టీ, ప్రొటెక్షన్ పాలసీ

మొదటి పేజి తరువాయి

ఈ సమావేశంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ ప్రత్యక్షంగా పాల్గొనగా, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో యువత, గిరిజన ప్రాంతాల ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు పర్యాటక శాఖలో అద్భుత అవకాశాలు ఉన్నాయన్నారు. టూరిజం హాట్ స్పాట్లను గుర్తించడం, అక్కడ సౌకర్యాలు మెరుగుపర్చడం ద్వారా దేశ, విదేశాల నుంచి పర్యాటకులను ఆకర్షించవచ్చని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో హెలీపోర్టులు ఏర్పాటు చేయవచ్చని, అందుకోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలన్నారు. నిర్ణీత సమయంలో వాటిని అమలు చేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తాను చాలా సందర్భాల్లో టూరిజం పాలసీపై చర్చించామని వివరించారు. రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా భద్రతకు ఇబ్బంది ఉండదన్న భావన టూరిస్టుల్లో కల్పించాలన్నారు. ప్రకృతిని ఇష్టపడుతూ అటవీ ప్రాంతాల్లో పర్యటించేవారికి తగిన భద్రత అందించాలని ఆదేశించారు. పర్యాటక ప్రదేశాల్లో లా అండ్ ఆర్డర్ పూర్తిగా అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎకో టూరిజం అభివృద్ధి చేస్తున్న ప్రాంతాల్లో మన సంస్కృతి, సామాజిక పరిస్థితులపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. పర్యాటకులతో ఎలా మసలుకోవాలో అనే అంశంపై ఒక ప్రవర్తనా నియమావళి తీసుకువచ్చి, దాన్ని కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఉల్లంఘనలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, ముఖ్యంగా హోటల్స్ నిర్వాహకులు, ట్రావెల్స్ నిర్వాహకులు ఈ నియమావళి కచ్చితంగా పాటించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రకృతి సంపదను వారసత్వ సంపదగా గుర్తించాలని తెలిపారు. కృష్ణా, గోదావరి జలాల్లో బోట్ రేసులు వంటి వాటిని నిర్వహించడం ద్వారా ఆకర్షించాలని, మంగళగిరి, కొండపల్లి, సిద్ధవటం తదితర కొండ ప్రాంతాల్లో పర్వతారోహణకు అనువైన పరిస్థితులు కల్పించాలన్నారు. మరిన్ని శాఖలను కూడా భాగస్వాముల్ని చేయాలని సూచించారు. తదుపరి సమావేశం జనవరి 6వ తేదీన నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, ఉన్నతాధికారులు అజయ్ జైన్, అమ్రపాలి కాట, శాంతిప్రియ పాండే, రాహుల్ పాండే, శరవణన్, రామచంద్ర మోహన్, శ్రీనివాస్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కృష్ణబాబు, కాంతిలాల్ దండే, హరి జవహర్ లాల్ పాల్గొన్నారు.

# 29 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలి

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో గతంలో జలాల వినియోగానికి సంబంధించి కేసీఆర్ చేసిన ప్రసంగాలు, వారి హయాంలో చేసిన నిర్ణయాలు, కేంద్రానికి రాసిన లేఖలు, కుదుర్చుకున్న ఒప్పందాలు, బీఆర్ఎస్ హయాంలో తెలంగాణకు ఏ విధంగా అన్యాయం చేశారన్న అంశాలను సభకు వివరించాలని నిర్ణయించినట్లు తెలిసింది. సీఎం రేవంత్ సోమవారం రాత్రి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో దాదాపు మూడున్నర గంటలపాటు మంత్రులతో సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే అంశాలపై దిశానిర్దేశం చేశారు. వీటికి సంబంధించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ప్రాజెక్టులపై సమగ్ర చర్చ తెలంగాణ, ఏపీ మధ్య కృష్ణా జలాల పంపిణీ, కేంద్రం దగ్గర పెండింగ్‌లో ఉన్న అనుమతులు, ఏపీ అక్రమ నీటి వినియోగం, అనుమతి లేకుండా చేపడుతున్న ప్రాజెక్టులను అడ్డుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలను సభలో చర్చకు పెట్టనున్నారు. సాగునీటి రంగం విషయంలో గత ప్రభుత్వం అనుసరించిన విధానాలతో రాష్ట్రానికి జరిగిన నష్టం వి వరించడంతో పాటు బీఆర్ఎస్ చేస్తున్న అసత్యాలను ఎండగట్టాలని నిర్ణయించారు. అవసరం అ యి తే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడానికి సిద్ధం కావాలని కూడా సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. మొత్తం 4 రోజులు అసెంబ్లీ ఈ నెల 29న అసెంబ్లీ సమావేశాలను ప్రారంభించాలని, ఆ తర్వాత జనవరి రెండో తేదీ నుంచి కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిసింది. మొత్తం నాలుగు రోజులు నిర్వహించే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తైన సందర్భంగా ఇటీవల నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్, ఇటీవల ముగిసిన పంచాయ తీ ఎన్నికల ఫలితాల సరళి, ఇతర వర్తమాన రాజకీయ అంశాలపై సమావేశంలో విస్తృతంగా చ ర్చించారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయంపై సీఎం రేవంత్ సంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు మరికొంత కష్టపడితే సీట్లు పెరిగేవని, కొన్ని జిల్లాల్లో ఇబ్బంది ఎదుర్కొన్న విషయాన్ని, నియోజకవర్గాల వారీగా గెలుచుకున్న పంచాయతీలను మంత్రులకు ముఖ్యమంత్రి వివరించారు. త్వరలో జరగనున్న జిల్లా పరిషత్ ఎన్నికల్లో గట్టిగా పనిచేయాలని సూచించారు. జిల్లాల ఇన్‌చార్జి మంత్రు లే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో గెలుపు బాధ్య త చేపట్టాలని, మొత్తం జెడ్పీలను కైవసం చేసుకోవాలని స్పష్టం చేసినట్లు తెలిసింది. ఇక జీహెచ్ఎంసీలో శివారు మునిసిపాలిటీల విలీనం అనంతరం చేపట్టిన డివిజన్ల పునర్వ్యవస్థీకరణ తీరుతెన్నులను వివరించినట్లు తెలిసింది. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో చర్చించే అంశం అప్పటి పరిస్థితులను బట్టి నిర్ణయిద్దామని సీఎంచెప్పినట్టు సమాచారం.

## ముందస్తు ప్రణాళికలో రాష్ట్ర ఎన్నికల అధికారులు

మొదటి పేజి తరువాయి

2002లో ఎస్ఐఆర్ సర్వే జరిగింది. నాటి ఓటర్ల జాబితాతోపాటు 2025 జాబితాను కూడా అధికారులు బీఎల్‌వోలకు అందించారు. దీని ఆధారంగా బీఎల్‌వోలు ప్రతి ఓటరు ఇంటికి వెళ్లి పాత జాబితాలోని పేరు ప్రస్తుత జాబితాలోనూ ఉంటే మ్యాపింగ్ చేస్తున్నారు. వారి సంతానం వివరాలను సేకరిస్తున్నారు. సంతానం పేర్లు ఓటరు జాబితాలో ఉంటే వాటిని మ్యాపింగ్ చేస్తున్నారు. పాత జాబితాలోని ఓటర్లు చనిపోయినా కొత్త జాబితాలో ఉంటే వారి పేర్లను తొలగిస్తున్నారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ చేపడుతున్నట్లు ప్రకటన వెలువడితే ఈ మ్యాపింగ్ కీలకం కానుంది. 50శాతం ఓటర్లు కూడా కనిపించడం లేదు? తాజాగా రాష్ట్రంలో చేపడుతున్న మ్యాపింగ్‌లో పలు చోట్ల 2002 జాబితాలో ఉన్న ఓటర్లలో సగటున 50 శాతం కూడా స్థానికంగా ఉండడం లేదని బీఎల్‌వోల సర్వేలో వెల్లడవుతున్నట్లు సమాచారం. కొన్ని చోట్ల 30 శాతానికి మించి కూడా లేనట్లు బీఎల్‌వోలు అంటున్నారు. రాష్ట్రంలో మొత్తం 33 జిల్లాలు, 76 రెవెన్యూ డివిజన్లు, 620 మండలాలు, 13 పురపాలిక కార్పొరేషన్లు, 129 పురపాలికలు, 10,434 రెవెన్యూ గ్రామాలు, 12,769 గ్రామపంచాయతీల వివరాలను విభాగాల వారీగా అధికారులు గుర్తించి పెట్టుకున్నారు. రాష్ట్రంలో మొత్తం 83.04 లక్షల కుటుంబాలు ఉన్నాయి. రాష్ట్రంలో ఎస్ఐఆర్ సర్వే నిర్వహిస్తే ఈ కుటుంబాల వారీగా ఇంటింటికి వెళ్లి బీఎల్‌వోలు ఓటర్ల జాబితాపై సర్వే నిర్వహిస్తారు. ఇందులో భాగంగా కేంద్రం గుర్తించిన మొత్తం 11 కార్డులను ప్రామాణికంగా తీసుకోనున్నారు.

11 కార్డులు ఇవే..

1. పాస్‌పోర్టు2. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, పీఎస్‌యూ ఉద్యోగుల గుర్తింపు కార్డు3. 01-07-1987 కంటే ముందు దేశంలో ప్రభుత్వ/స్థానిక సంస్థలు/బ్యాంకులు/ఎల్ఐసీ జారీచేసిన ఆధారాలు4. సాధికార సంస్థ జారీచేసిన జననధ్రువీకరణ పత్రం5. కుల ధ్రువీకరణ పత్రం 6. గుర్తింపు పొందిన బోర్డు/విశ్వవిద్యాలయం జారీచేసిన విద్యా ధ్రువీకరణ పత్రం7. అధికారిక స్థిర నివాస ధ్రువీకరణ పత్రం8. అటవీ హక్కుల పత్రం 9. జాతీయ గుర్తింపు కార్డు10. స్థానిక అధికారుల ద్వారా రూపొందించిన కుటుంబ గుర్తింపు పత్రం11. ప్రభుత్వం ద్వారా జారీ అయిన భూమి లేదా ఇంటి కేటాయింపు పత్రం.

## 2030 నాటికి దేశంలో 2,550 జీసీసీలు..

మొదటి పేజి తరువాయి

ఉద్యోగావకాశాలను పెంచేందుకు, విదేశీ పెట్టుబడులకు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీల) ఏర్పాటుకు పారిశ్రామిక క్లస్టర్లను ప్రోత్సహించాలని పేర్కొంది. ఈ మేరకు 'డిజిటల్ సేవల మార్కెట్ కేంద్రంగా భారత్' అనే అంశంపై నివేదిక విడుదల చేసింది. నివేదికలోని ముఖ్యాంశాలివీ... దేశంలో ప్రస్తుతం 1,700 జీసీసీ లుండగా.. 2030 నాటికి ఆ సంఖ్య 2,550కి పెరుగుతుంది. హైదరాబాద్, బెంగళూరు, అహ్మదాబాద్, ముంబయి నగరాలు జీసీసీలకు ప్రధాన కేంద్రాలుగా నిలుస్తాయి. దేశంలో అత్యధిక నైపుణ్యాలు కలిగిన కార్మిక బలగం, డిజిటల్ మౌలిక సదుపాయాలు, కేంద్ర, రాష్ట్రాల పెట్టుబడి రాయితీలు, ఇన్నోవేషన్లకు ప్రోత్సాహకాలతో జీసీసీలు టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్‌లుగా మారుతున్నాయి. డీడీఎస్.. ఐదో స్థానంలో భారత్ భారత 'డిజిటల్లీ డెలివర్డ్ సేవల (డీడీఎస్)' ఎగుమతుల విలువ 269 బిలియన్ డాలర్లు. ఈ మేరకు దేశం ప్రపంచంలోనే ఐదో స్థానంలో నిలిచింది. 2022-2024 మధ్య భారత్ వార్షిక వృద్ధిరేటు అమెరికా, చైనాల కన్నా ఎక్కువగా ఉంది. గత ఆరేళ్లలో విదేశీ పెట్టుబడుల్లో మహారాష్ట్ర, కర్ణాటక, దిల్లీ, తమిళనాడు, గుజరాత్, తెలంగాణ రాష్ట్రాలు బలంగా ఉన్నాయి. విద్యావంతులైన యువత ఎక్కువ.. దేశంలో 25-29ఏళ్ల యువతలో 2.5 కోట్ల మంది యూనివర్సిటీ డిగ్రీ, ఇతర ఉన్నత విద్యార్హతలతో ఉన్నారు. మరో 1.4 కోట్ల మంది ఉన్నత పాఠశాల విద్యను అభ్యసిస్తున్నారు. ప్రపంచంలో ఏ దేశంలోనూ ఈ స్థాయిలో విద్యావంతులైన యువత లేరు. జీసీసీలు ఐటీ, పరిశోధన, అభివృద్ధి, ఆర్థిక, డేటా ఎనలిటిక్స్ రంగాల్లో ఆఫ్‌షోర్ కేంద్రాలుగా ఉన్నాయి. డిజిటల్ సర్వీసుల్లో కంప్యూటర్‌లో డిగ్రీ చదివిన వారికే నాణ్యమైన ఉద్యోగాలు లభిస్తున్నాయి. విదేశీ ఉద్యోగాలు సైతం వీరిని ఊరిస్తున్నాయి. ఐటీ రంగంలో పనిచేసేవారిలో 49% మంది యువతే. ఆర్థికసేవల్లో 34% మంది ఉన్నారు. మిగతా రంగాలతో పోల్చితే ఐటీలో ఉన్నవారు అత్యధికంగా వారానికి చట్టబద్ధమైన 48 పనిగంటల కన్నా ఎక్కువగా పనిచేస్తున్నారు. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో సగటు కార్మికుడు వారానికి 58.6 గంటలు పనిచేస్తుండగా.. వ్యవసాయరంగంలో అది 37.9 గంటలు మాత్రమే. ఆర్థికసేవల రంగంలో 56.4, ఇతర రంగాల్లో 45.7 గంటలు పనిచేస్తున్నారు. తెలంగాణలో ఇలా.. ఏఐ కార్యకలాపాలకు హైదరాబాద్ కేంద్రంగా ఉండగా.. ఇక్కడ తీసుకుంటున్న చర్యలు ఈ రంగం వృద్ధికి దోహదం చేస్తున్నాయి. జీసీసీలను ఆకర్షించేందుకు ప్రభుత్వం పారిశ్రామిక విధానంలో పన్ను రాయితీలు, డిజిటల్ మౌలిక సదుపాయాల వృద్ధిపై దృష్టి సారిస్తోంది. కొత్త జీసీసీలకు ఐదేళ్ల వరకు అద్దె, ఇతర నిర్వహణ సబ్సిడీలు అందించడంతోపాటు జీసీసీ నియామక అవసరాలు తీర్చేందుకు యూనివర్సిటీ పాఠ్య ప్రణాళికలను అప్‌డేట్ చేస్తోంది.

# మంచు కమ్ముతోంది..చలి చంపుతోంది!

మొదటి పేజి తరువాయి

నిరుడి కన్నా ఈ ఏడాది చలి ఎక్కువగా ఉంటోంది. సాయంత్రం నాలుగు గంటల నుంచే చల్లని గాలులు వీస్తున్నాయి. ఉదయం తొమ్మిది గంటల వరకు మంచు ప్రభావం ఉంటోంది. ఉదయాన్నే పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రయాణికులు చలి తీవ్రతకు ఇబ్బంది పడుతున్నారు. వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక వ్యాధులున్న వారు ఎక్కువగా అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు ఫ్లూ, కఫంతో కూడిన దగ్గు, గొంతు నొప్పి, శ్వాసకోస సమస్యలు, ఒళ్లు నొప్పులు, జ్వరంతో బారులు తీరుతున్నారు. బాపట్ల ప్రాంతీయ ఆసుపత్రి ఓపీ విభాగానికి రోజూ 350 నుంచి 400 మంది రోగులు వస్తున్నారు. పదిరోజులుగా ఈ సంఖ్య 450కు పెరిగింది. గతంలో శ్వాసకోస సమస్యలతో వచ్చేవారు 70 మంది వరకు ఉండేవారు. ప్రస్తుతం వారి సంఖ్య 150కు పెరిగింది. వీటితో పాటు చర్మం పొడిబారడం, దురద, దద్దుర్లు, అలర్జీలు వంటి సమస్యలతో రోగులు వస్తున్నారు. సంక్షేమ వసతిగృహాల్లో ఉదయాన్నే చన్నీళ్ల స్నానం చేయాల్సి రావటంతో విద్యార్థులు వణికిపోతున్నారు. జాగ్రత్తలు పాటిస్తే మేలు ..శీతల పదార్థాలకు దూరంగా ఉండాలి. వేడి ఆహారం తీసుకోవాలి. మంచులో రాత్రులు, ఉదయం తిరగటం తగ్గించాలి. అవసరమైతే మాస్కులు, ఉన్ని దుస్తులు, స్వెట్టర్లు ధరించాలి. చలికాలంలో తక్కువ నీరు తాగుతుంటారు. దీని వల్ల పలు సమస్యలు వస్తాయి. ఎక్కువ నీరు తాగితే లోపల పేరుకుపోయిన కఫం బయటకు వస్తుంది. న్యూమోనియా రాకుండా చిన్నారులు, పెద్దలు టీకాలు వేయించుకోవాలి. అప్రమత్తంగా ఉండాలిరెండువారాల నుంచి చలి బాగా పెరిగింది. ఈ పరిస్థితుల్లో వృద్ధులు, చిన్నారులు మరింత అప్రమత్తంగా ఉండాలి. న్యూమోనియా వచ్చే ప్రమాదముంది. దీని వల్ల జ్వరం, దగ్గు, జలుబు, శ్వాస తీసుకోవటంలో ఇబ్బందులు ఎదురవుతాయి. చలికాలంలో జాగ్రత్తలు పాటించకుంటే రక్తనాళాలు గడ్డకట్టి గుండె, బ్రెయిన్ స్ట్రోక్‌లు వంటివి వచ్చే ప్రమాదం ఉంటుంది. అనారోగ్యానికి గురైతే వెంటనే ఆసుపత్రిలో చేరి చికిత్స చేయించుకోవాలి.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, కేటీఆర్ లకు నోటీసులు ఇవ్వాలని సిట్ నిర్ణయం!.. స్వాగతించిన బండి సంజయ్

మొదటి పేజి తరువాయి

ఈ నిర్ణయంపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ స్పందిస్తూ, దీనిని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. తనతో పాటు ఎందరో నేతల ఫోన్లను ట్యాప్ చేయడమే కాకుండా, కుటుంబాల్లో చిచ్చు పెట్టారని విమర్శించారు. "కన్నబిడ్డ, అల్లుడి ఫోన్లనూ ట్యాప్ చేయించి, ఎంతో పేరున్న ఎస్ఐబీ వ్యవస్థను భ్రష్టు పట్టించారు" అని మండిపడ్డారు. ఎస్ఐబీని అడ్డుపెట్టుకొని కాంట్రాక్టర్లు, నేతల నుంచి బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలపై కూడా సమగ్ర దర్యాప్తు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే, ఈ విచారణపై ఆయన పలు సందేహాలు వ్యక్తం చేశారు. కేవలం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకొంటారా, లేక దోషులను తేలుస్తారా అని ప్రశ్నించారు. "ఫోన్ ట్యాపింగ్ కేసు మొదలైనప్పుడు ప్రారంభమైన టీవీ సీరియళ్లు కూడా పూర్తయ్యాయి కానీ, ఈ కేసు మాత్రం ఇంకా కొనసాగుతూనే ఉంది" అని ఎద్దేవా చేశారు. విచారణ అధికారులపై ఎలాంటి ఒత్తిడి లేకుండా వారికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని, ఈ కుట్ర వెనుక ఉన్న సూత్రధారులను బయటపెట్టాలని ఆయన కోరారు.

## మంగోలియా సరిహద్దులో 100 ఖండాంతర క్షిపణులను మోహరించిన చైనా

ఢిల్లీ: అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళన రేకెత్తించే రీతిలో చైనా తన అణ్వాయుధ సామర్థ్యాన్ని శరవేగంగా విస్తరిస్తోంది. మంగోలియా సరిహద్దుకు సమీపంలో కొత్తగా నిర్మించిన మూడు క్షిపణి క్షేత్రాలలో (సైలో ఫీల్డ్స్) 100కి పైగా ఘన ఇంధన ఆధారిత డీఎఫ్-31 ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను చైనా మోహరించినట్లు అమెరికా రక్షణ శాఖ కార్యాలయం పెంటగాన్ రూపొందించిన ఒక ముసాయిదా నివేదిక వెల్లడించింది. గతంలో ఈ సైలో క్షేత్రాల నిర్మాణం గురించి పెంటగాన్ ప్రస్తావించినప్పటికీ, వాటిలో క్షిపణులను లోడ్ చేశారన్న విషయాన్ని బయటపెట్టడం ఇదే తొలిసారి. పెంటగాన్ నివేదిక ప్రకారం, చైనా తన అణు ఆయుధాగారాన్ని ఇతర అణ్వస్త్ర దేశాల కంటే వేగంగా విస్తరిస్తోంది, ఆధునికీకరిస్తోంది. 2024 నాటికి చైనా వద్ద సుమారు 600 అణు వార్‌హెడ్‌లు ఉండగా, 2030 నాటికి ఆ సంఖ్య 1,000 దాటుతుందని అంచనా వేస్తున్నారు. ఈ క్షిపణి క్షేత్రాలను పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ రాకెట్ ఫోర్స్ నిర్వహిస్తోంది. డీఎఫ్-31 క్షిపణులు దాదాపు 11,700 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలవు. అణ్వాయుధాల నియంత్రణకు సంబంధించిన చర్చల విషయంలో చైనా ఏమాత్రం ఆసక్తి చూపడం లేదని ఈ నివేదిక స్పష్టం చేసింది. "ఈ తరహా చర్యలు లేదా సమగ్ర అణ్వస్త్ర నియంత్రణ చర్చలు జరిపేందుకు బీజింగ్ వైపు నుంచి ఎలాంటి ఆసక్తి కనిపించడం లేదు," అని నివేదికలో పేర్కొన్నారు. 2026 ప్రారంభంలో అమెరికా-రష్యాల మధ్య ఉన్న 'న్యూ స్టార్ట్' అణు ఒప్పందం ముగియనున్న నేపథ్యంలో చైనా విస్తరణ ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల నవంబర్ 22న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. చైనా, రష్యాలతో నిరాయుధీకరణ చర్చలు జరిపే అవకాశం ఉందని సూచించడం గమనార్హం. అయితే, తమ అణ్వాయుధాల విస్తరణపై వస్తున్న ఈ నివేదికలను చైనా మొదటి నుంచి ఖండిస్తోంది. "ఇదంతా చైనాను అప్రతిష్టపాలు చేయడానికి, అంతర్జాతీయ సమాజాన్ని తప్పుదోవ పట్టించడానికి చేస్తున్న దుష్ప్రచారమే," అని చైనా అధికారులు గతంలో పలుమార్లు ఆరోపించారు. ప్రస్తుతానికి ఇది ముసాయిదా నివేదిక మాత్రమేనని, అమెరికా కాంగ్రెస్‌కు సమర్పించే ముందు ఇందులో మార్పులు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ తాజా నివేదికపై వ్యాఖ్యానించేందుకు పెంటగాన్, చైనా రాయబార కార్యాలయ అధికారులు వెంటనే నిరాకరించారు.

## ఐటీ విప్లవం తర్వాత క్వాంటం విప్లవం.. దానికి ఏపీనే నాయకత్వం: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ప్రజెంటేషన్ ద్వారా క్వాంటం ప్రోగ్రామ్‌లోని కీలక అంశాలను వివరించిన సీఎం, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

అమెరికాకు సిలికాన్ వ్యాలీ ఉన్నట్లే.. భారత్‌కు క్వాంటం వ్యాలీగా అమరావతి

25 ఏళ్ల క్రితమే ఐటీ విజన్ రూపొందించి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామని గుర్తు చేసిన చంద్రబాబు, అదే తరహాలో ఇప్పుడు క్వాంటం రంగంలోనూ ముందడుగు వేస్తున్నామని చెప్పారు. అమెరికాకు సిలికాన్ వ్యాలీ ఉన్నట్లే, భారత్‌కు క్వాంటం వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దుతామని ప్రకటించారు. విజ్ఞానం భారతీయుల డీఎన్ఏలోనే ఉందని, క్రీస్తుపూర్వం 2500 నాటికే అర్బన్ ప్లానింగ్, జీరో ఆవిష్కరణ, అడ్వాన్స్ అస్ట్రానమీ వంటి రంగాల్లో భారత్ ప్రపంచానికి దారి చూపిందని వివరించారు. ఒకప్పుడు ప్రపంచ జీడీపీలో 40 శాతం వాటా భారత్‌దేనని, 'బంగారు పిచ్చుక'గా పేరొందిన దేశం ఇప్పుడు ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు. హరిత విప్లవం, పారిశ్రామిక విప్లవం తర్వాత టెక్నాలజీ ఆధారిత సేవల రంగంలో భారత్ విప్లవం సాధించిందని చెప్పారు. గూగుల్‌కు సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్‌కు సత్య నాదెళ్ల, ఐబీఎంకు అరవింద్ కృష్ణ వంటి భారతీయులే నాయకత్వం వహించడం దేశ ప్రతిభకు నిదర్శనమన్నారు.

### ఇప్పటికే క్వాంటం స్కిల్ ప్రోగ్రామ్‌కు 54 వేల మంది రిజిస్ట్రేషన్

ఏపీ అభివృద్ధి ప్రణాళికలను వివరించిన సీఎం, అమరావతిని నాలెడ్జ్ ఎకానమీ, క్వాంటం వ్యాలీగా, తిరుపతిని స్పేస్ సిటీగా, విశాఖను డేటా సెంటర్ల గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. వచ్చే రెండేళ్లలో అమరావతిలోనే క్వాంటం కంప్యూటింగ్ పరికరాల ఉత్పత్తి ప్రారంభిస్తామని, లక్ష మంది క్వాంటం నిపుణులను తయారు చేయడమే లక్ష్యమని తెలిపారు. ఇప్పటికే క్వాంటం స్కిల్ ప్రోగ్రామ్‌కు 54 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం యువత ఆసక్తికి నిదర్శనమన్నారు.

ఏపీ నుంచి ఎవరైనా నోబుల్ ప్రైజ్ సాధిస్తే వంద కోట్లు

క్వాంటం కంప్యూటింగ్ వైద్యం, విద్యుత్, వ్యవసాయం, వాతావరణ అంచనాలు, మెటీరియల్స్ డిస్కవరీ వంటి రంగాల్లో మానవాళికి విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందని చెప్పారు. ఏపీ నుంచి ఎవరైనా నోబుల్ ప్రైజ్ సాధిస్తే వంద కోట్లు ఇస్తామని గతంలో ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసిన సీఎం.. క్వాంటం టెక్నాలజీ ద్వారా దీనిని ఎవరైనా అందిపుచ్చుకుంటే వారికి వందకోట్లు ఇస్తామన్నారు. 'ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్'ను భారతీయులు అందిపుచ్చుకోవాలని, ఏపీ ఏ టెక్నాలజీ విప్లవానికైనా నాయకత్వం వహిస్తుందన్నారు. విద్యార్థులు ఈ విజన్‌ను అందిపుచ్చుకుంటే భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

## భారత్ - బంగ్లాల మధ్య ఉద్రిక్తతల వేళ రష్యా కీలక వ్యాఖ్యలు

డిల్లీ: భారత్ - బంగ్లాదేశ్ ల మధ్య ఇటీవల ఉద్రిక్తతలు పెరిగిన విషయం విదితమే. అంతర్గత అశాంతితో పాటు ఇటీవలి రాజకీయ పరిణామాల నేపథ్యంలో భారత్ కు బంగ్లాదేశ్ దూరమవుతోంది. భారత్ పట్ల శత్రుభావంతో వ్యవహరిస్తోంది. ఇరుదేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ లోని రష్యా రాయబారి అలెగ్జాండర్ గ్రిగొరివిచ్ ఖోజిన్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశంతో శత్రుత్వం మంచిది కాదంటూ బంగ్లాదేశ్ కు హితవు పలికారు. వైరాన్ని వీడి ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని సూచించారు. బంగ్లాదేశ్ స్వాతంత్ర్య పోరాటంలో భారత్ పాత్రను గుర్తు చేసుకోవాలని చెప్పారు. ఢాకాలో జరిగిన ఓ కార్యక్రమంలో ఖోజిన్ మాట్లాడుతూ.. "భారత్ తో ఉద్రిక్తతలను ఎంత త్వరగా తగ్గించుకుంటే అంత మంచిది. 1971 లో బంగ్లాదేశ్ కు స్వాతంత్ర్యం వచ్చిందంటే కారణం భారతదేశం చేసిన సాయమేననే విషయం మర్చిపోవద్దు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి అవసరమైన సాయం చేసేందుకు రష్యా సిద్ధంగా ఉంది. భారత్, బంగ్లాదేశ్, రష్యా.. మూడు దేశాలు కలిసి పనిచేస్తూ అభివృద్ధి సాధించాలి. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించుకోవడం ఆసియా ప్రాంతంలో స్థిరత్వానికి దోహదపడుతుంది" అని వ్యాఖ్యానించారు. అదేసమయంలో భారత్, బంగ్లాదేశ్ ల ద్వైపాక్షిక సంబంధాల్లో రష్యా తలదూర్చాలని అనుకోవడం లేదని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఇరు దేశాల మధ్య ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్తతలు మరింత పెరగకూడదని రష్యా భావిస్తోందని, అవసరమైన పక్షంలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు ముందుకు రావడానికి సిద్ధమని ఖోజిన్ స్పష్టం చేశారు.

# బెంగాల్ ఎస్ఐఆర్.. తప్పుల తడక

## ఈసీపై మమత విమర్శలు

కోల్‌కతా: 'భాజపా మార్గదర్శకత్వంలోనే ఎన్నికల సంఘం(ఈసీ) పనిచేస్తోంది. రాష్ట్రంలో నిర్వహించిన ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో చాలా తప్పులున్నాయి. చట్టపరంగా ఓటు హక్కు కలిగిన అనేక మంది ఓట్లను తొలగించారు. కనీసం రెండేళ్లు పట్టే ఓటరు గణన ప్రక్రియ కేవలం రెండు నెలల్లోనే పూర్తిచేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటి' అంటూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విరుచుకుపడ్డారు. కోల్‌కతాలోని నేతాజీ ఇండోర్ స్టేడియంలో టీఎంసీ బూత్ లెవల్ ఏజెంట్ల(బీఎల్ఏ) సమావేశంలో ప్రసంగించిన ఆమె.. ఎస్ఐఆర్ పేరుతో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఎస్ఐఆర్ విచారణల కోసం నియమించిన కేంద్ర అధికారులపై కూడా మమత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థానిక భాషపై అవగాహన లేని వారిని పరిశీలకులుగా నియమించడం సరికాదని, వారు రెండో దశ ధ్రువీకరణ ప్రక్రియ నిర్వహించడానికి అనర్హులని అన్నారు. రాష్ట్రంలోకి భాజపా బయట రాష్ట్రాల నుంచి ప్రజలను తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తోందని, వీరిని గుర్తించి నిలువరించాలని బీఎల్ఏలకు మమత దిశానిర్దేశం చేశారు.

## తులం రూ.1.38 లక్షలకు చేరిన బంగారం ధర

### ఢిల్లీలో రూ.1,685 పెరిగి రూ.1,38,200కు చేరిన పసిడి ధర

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో బంగారం ధరలు జీవనకాల గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం ఢిల్లీలో 10 గ్రాముల బంగారం ధర రూ.1,685 పెరిగి రూ.1,38,200కు చేరుకుంది. వెండి ధర కూడా భారీగా పెరిగింది. కిలో వెండి ధర రూ.2,14,500కు చేరుకుంది. ప్రపంచ మార్కెట్‌లలో బలమైన ర్యాలీ, పెట్టుబడిదారుల సెంటిమెంట్ బలపడటంతో బంగారం ధరలు పెరిగాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థలో పెరుగుతున్న అనిశ్చితి ప్రభావం బంగారం, వెండి ధరలపై పడిందని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లోను బంగారం, వెండి ధరలు పెరిగాయి. ఔన్స్ బంగారం ధర 80 డాలర్లకు పైగా పెరిగి 4,420 డాలర్లకు చేరుకుంది. అమెరికాలో వడ్డీ రేటు తగ్గింపు అంచనాలు బలపడటం, ఆర్థిక ఆందోళనలు పెరుగుతుండటంతో సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం, వెండి ధరలు పైపైకి చేరుకుంటున్నాయి. 2025 సంవత్సరం ప్రారంభం నుంచి బంగారం ధర దాదాపు 67 శాతం పెరిగింది. భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్య యుద్ధాలు, ప్రపంచ ఆర్థిక అనిశ్చితుల నేపథ్యంలో పసిడి ధరలు ఈ సంవత్సరం పెరిగాయి.

## నేషనల్ హెరాల్డ్ కేసు.. సోనియా, రాహుల్‌లకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

మొదటి పేజి తరువాయి

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దిల్లీ హైకోర్టులో సవాలు చేసింది. ఈడీ దరఖాస్తుపై స్పందించాల్సిందిగా సోనియా, రాహుల్ తదితరులకు ఉన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16న విచారణ కోర్టు జారీ చేసిన ఆదేశాలపై స్టే విధించాలని ఈడీ కోరింది. దర్యాప్తు సంస్థ ఎఫ్ఐఆర్ ఆధారంగా తన ఛార్జిషీటు దాఖలు చేయలేదని, అందువల్ల దాన్ని అనుమతించడం చట్టసమ్మతం కాదని ట్రయల్ కోర్టు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. వ్యాజ్యానికి సంబంధించిన తన ప్రధాన పిటిషన్‌ను కూడా పరిశీలించాలని ఈడీ తాజా అభ్యర్థనలో దిల్లీ హైకోర్టును కోరింది. జస్టిస్ రవీందర్ దుదేజా ఈ కేసుపై విచారణను వచ్చే ఏడాది మార్చి 12కు వాయిదా వేశారు. ఈడీ దాఖలు చేసిన అభ్యర్థన ఆధారంగా హైకోర్టు గాంధీలతోపాటు సుమన్ దుబే, శాం పిట్రోడా, యంగ్ ఇండియన్, డోటెక్స్ మర్చండైజ్ ప్రైవేట్ లిమిటెడ్, సునీల్ భండారీలకు నోటీసులు జారీ చేసింది.

## సత్తా ఉన్నవాళ్లు తక్కువగా మాట్లాడతారు బొత్స సత్యనారాయణ

అమరావతి: మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో పీకుడు డైలాగులు వినిపించవచ్చని, కానీ, ఇలాంటి డైలాగులు ప్రజలకు ఉపయోగపడవని ఆయన అన్నారు. మెడికల్ కాలేజీల పీపీపీలపై మాట్లాడితే చర్యలు ఉంటాయంటూ బెదిరిస్తున్నారని మండిపడ్డారు. ఏపీలో మరోసారి వైసీపీ అధికారంలోకి రాదని జోస్యం చెబుతున్నారని విమర్శించారు. పీకుడు భాష డైలాగులకు పనికొస్తాయే కానీ, ప్రజలకు ఎంత మాత్రం ఉపయోగపడదని అన్నారు. చేవ, సత్తా ఉన్నవాళ్లు తక్కువగా మాట్లాడతారని, చేతలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. సంక్రాంతి నాటికి రోడ్లపై గోతులు ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని... అయితే, అది ఏ సంవత్సరమో ఆయన చెప్పలేదని బొత్స ఎద్దేవా చేశారు. ఎదుటి వ్యక్తిని తూలనాడటం రాజకీయాల్లో మంచిది కాదని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఫెయిల్ అయిందని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ మారు వేషాల్లో వెళ్లి పరిశీలిస్తే ప్రజల సమస్యలు వారికి అర్థమవుతాయని చెప్పారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

## భారత్-న్యూజిలాండ్ వాణిజ్య ఒప్పందంపై ఆ దేశ విదేశాంగ మంత్రి తిరుగుబాటు

ఢిల్లీ: భారత్, న్యూజిలాండ్ మధ్య ఇటీవల కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పై న్యూజిలాండ్ ప్రభుత్వంలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆ దేశ విదేశాంగ మంత్రి విన్‌స్టన్ పీటర్స్ ఈ ఒప్పందాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ఇది 'స్వేచ్ఛాయుతమైనది కాదు.. నిష్పాక్షికమైనది అసలే కాదు' అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది న్యూజిలాండ్‌కు తీవ్ర నష్టం చేకూర్చే 'బ్యాడ్ డీల్' అని ఆయన అభివర్ణించారు. న్యూజిలాండ్ ఫస్ట్ పార్టీ అధినేతగా, సంకీర్ణ ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న పీటర్స్ ఈ ఒప్పందంపై ఎక్స్ వేదికగా తన అసహనాన్ని వ్యక్తం చేశారు. న్యూజిలాండ్ ప్రధాన ఎగుమతి రంగమైన డెయిరీ (పాలు, వెన్న, చీజ్) ఉత్పత్తులపై భారత్ ఎటువంటి సుంకాలు తగ్గించలేదని, ఇది తమ రైతులకు తీవ్ర అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. డైరీ ఉత్పత్తులు లేని మొదటి వాణిజ్య ఒప్పందం ఇదేనని మండిపడ్డారు. ఈ ఒప్పందం ద్వారా భారతీయ కార్మికులు, విద్యార్థుల వలసలకు న్యూజిలాండ్ భారీగా రాయితీలు ఇచ్చిందని, ఇది తమ దేశ నిరుద్యోగులపై ప్రభావం చూపుతుందని ఆయన హెచ్చరించారు. ప్రధానుల హర్షం.. మంత్రి అసంతృప్తిన్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ మాత్రం ఈ ఒప్పందాన్ని సమర్థించారు. భారత్ లాంటి వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థతో జతకట్టడం వల్ల తమ దేశానికి భారీగా ఉద్యోగాలు, వృద్ధి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అటు భారత ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఈ ఒప్పందాన్ని ఒక 'చారిత్రాత్మక మైలురాయి'గా అభివర్ణించారు. కేవలం 9 నెలల్లోనే ఈ చర్చలు ముగియడం విశేషమని, రాబోయే ఐదేళ్లలో ద్వైపాక్షిక వాణిజ్యం రెట్టింపు అవుతుందని మోదీ పేర్కొన్నారు. త్వరపడి తప్పు చేశారు!న్యూజిలాండ్ విదేశాంగ మంత్రి పీటర్స్ మాత్రం తన ప్రభుత్వంపైనే విమర్శలు గుప్పించారు. "మంచి ఒప్పందం కోసం మరికొంత కాలం వేచి చూడాలని మేము కోరినా, మా సంకీర్ణ భాగస్వామి (నేషనల్ పార్టీ) వినకుండా హడావుడిగా తక్కువ నాణ్యత గల ఒప్పందాన్ని కుదుర్చుకుంది" అని ఆయన ఆరోపించారు. అయితే, తన వ్యతిరేకత కేవలం ఒప్పందంలోని అంశాలపైనే తప్ప, భారత్ దేశంపై కాదని పీటర్స్ స్పష్టం చేశారు. భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పట్ల తనకు గౌరవం ఉందని, తమ మధ్య ఉన్నది కేవలం అభిప్రాయభేదమేనని ఆయన వివరించారు. భారత్‌తో సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి తాము కట్టుబడి ఉన్నామని, కానీ తమ దేశ ప్రయోజనాలను పణంగా పెట్టి కాదని ఆయన తేల్చి చెప్పారు. భారత్ తన రైతుల ప్రయోజనాల దృష్ట్యా డైరీ, సుగంధ ద్రవ్యాలు, వంట నూనెలు వంటి సున్నితమైన రంగాలను ఈ ఒప్పందం నుంచి మినహాయించింది. ఈ నేపథ్యంలో, న్యూజిలాండ్ ప్రభుత్వంలోని ఈ అంతర్గత విభేదాలు భవిష్యత్తులో ఈ ఒప్పందం అమలుపై ఎటువంటి ప్రభావం చూపుతాయో వేచి చూడాలి.

## అసెంబ్లీకి రాని కేసీఆర్ మీడియా సమావేశంలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు

హైదరాబాద్: రెండేళ్లుగా అసెంబ్లీకి హాజరు కాని కేసీఆర్ మీడియా సమావేశంలో మాత్రం ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విషం చిమ్ముతున్నారని ఆయన విమర్శించారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయలేదని అన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ప్రతి సంవత్సరం రూ.12,500 కోట్లు విద్యుత్ శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని భట్టివిక్రమార్క తెలియజేశారు. బీఆర్ఎస్ నాయకులు తోలు తీస్తామంటూ దిగజారి మాట్లాడుతున్నారని, తాము వారిలా మాట్లాడలేమని పేర్కొన్నారు. అలా మాట్లాడే వారికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ అసెంబ్లీకి రావడానికి భయపడుతున్నారని భట్టివిక్రమార్క అన్నారు.

## అలా చేస్తే ఏపీలో ఏం జరిగిందో అందరూ చూశారు నోటీసుల ప్రచారంపై హరీశ్ రావు

హైదరాబాద్: రాజకీయ కక్షతో ఇబ్బంది పెడితే ఆంధ్రప్రదేశ్‌లో ఏం జరిగిందో అందరూ చూశారని, తమను కావాలని ఇబ్బంది పెడితే ఇక్కడ తెలంగాణలో కూడా అదే జరుగుతుందని బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో తనతో పాటు పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లకు అసెంబ్లీ సమావేశాల తర్వాత నోటీసులు ఇస్తారని జరుగుతున్న ప్రచారంపై ఆయన స్పందించారు. ప్రజల కోసం, తెలంగాణ కోసం పోరాడుతున్న తమకు కేసులు కొత్తేమీ కాదని అన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసే 3వ తేదీ సాయంత్రం నోటీసు ఇవ్వాలని చెప్పారని తెలిసిందని పేర్కొన్నారు. కొందరు అధికారులు పోస్టింగుల కోసం అక్రమ కేసులు పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోసం అధికారులు అతి చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్‌కు జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రం

### మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



నేటి శుభోదయ 23డిసెంబర్ పలనాడు జిల్లా కారంపూడి : కారంపూడి: పల్నాడు జిల్లా లోని కారంపూడి మండలంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించి, సేకరించిన రక్తాన్ని రెడ్‌క్రాస్ సొసైటీకి అందించిన సందర్భంగా తహసీల్దార్ ఆర్. వెంకటేశ్వర్లు నాయక్‌కు జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్ల మాట్లాడుతూ, ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా రక్తదాన శిబిరాల నిర్వహణ ఎంతో అవసరమని, రెవెన్యూ శాఖ అధికారులు సామాజిక బాధ్యతతో ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు మరింత చేరువగా ఉండేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. రక్తదాన శిబిరం నిర్వహణలో రెవెన్యూ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక యువకులు విశేషంగా సహకరించారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెరిగిందని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో ఉండేందుకు ఇది ఉపయోగపడుతుందని పలువురు ప్రశంసించారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుక

### ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్



హైదరాబాద్ , చింతల్ :: **(నేటి శుభోదయ):** శ్రీ చైతన్య స్కూల్ చింతల్ బ్రాంచ్ లో జాతీయ గణతంత్ర దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతా రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్స్ మరియు ఎస్సై రైటింగ్ కాంపిటీషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ రకాల గణితానికి సంబంధించిన నమూనాలను తయారు చేసుకొని వచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతారెడ్డి మాట్లాడుతూ.. ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి ని పురస్కరించుకొని డిసెంబర్ 22 న జాతీయ గణిత దినోత్సవం జరుపుకుంటాము అని గణిత ప్రాముఖ్యతను గురించి వివరించారు. పాఠశాల డీన్ సైదులు మాట్లాడుతూ రామానుజన్ జీవితము మరియు ఆయన అద్భుతమైన కృషిని వివరించారు. ఈ ప్రసంగంలో భాగంగా గణితము సైన్స్, టెక్నాలజీకి మూలం అని రామానుజన్ వంటి మేధావులు సమస్యలను సులభంగా పరిష్కరించడం ద్వారా ప్రపంచానికి ఎలా సాయపడ్డారో వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏ. జి. ఎం శివరామకృష్ణ , ఆర్ ఐ పద్మజా అకాడమిక్ కోఆర్డినేటర్స్ మురళీకృష్ణ మరియు వెంకట శివ, ప్రిన్సిపాల్ శ్వేతారెడ్డి, పాఠశాల డీన్ సైదులు, సి బ్యాచ్ ఇంచార్జ్ అంజలీదేవి, అసిస్టెంట్ డీన్ శివేంద్ర, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# డ్రైనేజీ శుభ్రం.. ప్రజల హర్షం

### డ్రైనేజిని శుభ్రం చేయిస్తున్న వార్డు సభ్యులు రాములమ్మ బాలయ్య.



కేశంపేట ప్రతినిధి నేటి శుభోదయ: అలా ప్రమాణస్వీకారం చేశారో లేదో ఇలా గ్రామంలో పనులు ప్రారంభించచారు. మండల పరిధిలోని పోమాల్ పల్లి గ్రామంలో 7వ వార్డు సభ్యులు హనుమగళ్ళ రాములమ్మ బాలయ్య ఆధ్వర్యంలో కాలనీలో పారిశుధ్య నిర్వహణ సరిగా లేక డ్రైనేజీ మురుగుతో నిండి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్న సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి ఆదేశానుసారం వార్డు సభ్యులు రాములమ్మ దగ్గరుండి పారిశుధ్య కార్మికులైన బ్యాగరి నరసింహ,శ్రీశైలం లతో మురుగు కాల్వలను శుభ్రపరిచారు. దీంతో కాలనీప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ పనులను పరిశీలించిన వారిలో కాలనీ వాసులు దాసరి అంజయ్య,పెబ్బే చంద్రయ్య,తదితరులు ఉన్నారు...

# బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

### బోనకల్ మండలాన్ని బాల్య వివాహ రహితంగా మార్చుదాం

### ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్




**(నేటి శుభోదయ):** బోనకల్ మండలాన్ని బాల్యవివాహ రైతంగా మార్చడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ పిలుపునిచ్చారు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల నందు బాల్యవివాహాల నిర్మూలనకై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి నలిని శ్రీ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ బాల్య వివాహాలను 2030 కల్లా జిల్లాలో పూర్తిగా నిర్మూలించడానికి గత రెండున్నర సంవత్సరాలుగా సంబంధిత ప్రభుత్వ శాఖల సహకారంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు కేంద్ర ప్రభుత్వ బాల్ వివాహ ముక్త్ భారత్ లో భాగంగా వందరోజుల ప్రచార కార్యక్రమాన్ని ఇటీవల కేంద్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి అన్నపూర్ణాదేవి విజ్ఞాన్ భవన్ ఢిల్లీ నందు ప్రారంభించారని తెలిపారు . ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం వరకు జరుగుతుందని దానిలో భాగంగానే బోనకల్ మండల కేంద్రంలో బాల్య వివాహాలు వ్యతిరేకంగా ప్రతిజ్ఞలు చేయించడం జరుగుతుందని తెలిపారు బాల్య వివాహాలు అనేవి బాలికల యొక్క విద్య ఆరోగ్యం మరియు జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని కావున వివాహం చేసే ముందు తల్లిదండ్రులు ఆలోచించాలన్నారు బాల్య వివాహం చేయడం వల్ల నూరు శాతం నష్టాలు తప్ప ఎటువంటి లాభం లేదని పేర్కొన్నారు వందరోజుల ప్రచార ఉద్యమంలో ప్రజలు ప్రభుత్వ అధికారు లు యువత ఇలా ప్రతి ఒక్కరు సహకరించాలని తద్వారాన్ని బాల్య వివాహాలు లేని ఖమ్మం జిల్లాను 2030 లోపే చూడవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు అనంతరం బాలబాలికల తోటి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో హెడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్, పారా లీగల్ వాలంటీర్ మాధవి లత,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతి రావు, అధ్యాపకులు జనార్ధన్ బాబు, రాజేంద్రకుమార్, లక్ష్మీకాంతం, పద్మావతి, రామకృష్ణ ,రమేష్ ,ప్రియ కుమార్ రెడ్డి ,కృష్ణ ,యశోద అధ్యాపక సిబ్బంది మదార్ ,జస్వంత్ ,బుజ్జమ్మ ,అరుణ మరియు కేజీబీవీ స్పెషల్ అధికారిని సక్కుబాయి ఉపాధ్యాయునులుమరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.








# ప్రియదర్శినిలో బ్యాంకింగ్ రంగానికి మార్గం చూపిన క్యాంపస్ ఇంటర్వ్యూలు

### ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ - టైమ్స్ ప్రో సంయుక్తంగా క్యాంపస్ ఇంటర్వ్యూలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా లోని ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో ఎంబీఏ ఫైనల్ ఇయర్, అవుట్‌గోయింగ్ బ్యాచ్‌ల విద్యార్థుల కోసం ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ సంస్థ టైమ్స్ ప్రో సహకారంతో అసోసియేట్ మేనేజర్ పోస్టుల భర్తీకి క్యాంపస్ ఇంటర్వ్యూలను విజయవంతంగా నిర్వహించింది. ఈ క్యాంపస్ డ్రైవ్‌లో అప్టిట్యూడ్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, వ్యక్తిగత ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక ప్రక్రియ నిర్వహించగా, మొత్తం 70 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా ప్రతిభ ఆధారంగా 19 మంది విద్యార్థినులు ఎంపికయ్యారని. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.33,000 వేతనం అందించనున్నట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ నవీన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే మా ప్రధాన లక్ష్యం. ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థతో జరిగిన ఈ క్యాంపస్ డ్రైవ్ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా టైమ్స్ ప్రో సంస్థ తో కళాశాల అవగాహన ఒప్పందం



కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యాభ్యాసంతో పాటు ప్రాక్టికల్ ఎక్స్‌పోజర్‌ను పొందేందుకు ఇలాంటి క్యాంపస్ ఇంటర్వ్యూలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల్లో ప్రొఫెషనల్ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, లీడర్‌షిప్ లక్షణాలు పెంపొందించేందుకు కళాశాల నిరంతరం కృషి చేస్తోందని




ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఎంపికైన విద్యార్థులను అభినందించారు. టైమ్స్ ప్రో ప్రతినిధి ఎన్. రాకేష్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో స్థిరమైన ఉద్యోగం, మంచి వేతనం, వృత్తిపరమైన ఎదుగుదల కల్పించే రంగంగా బ్యాంకింగ్ రంగం నిలుస్తుందని, ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో యువతకు అనేక ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, మంచి కమ్యూనికేషన్ స్కిల్స్, బ్యాంకింగ్ పరిజ్ఞానం, డిజిటల్ టెక్నాలజీ అవగాహన కలిగి ఉంటే బ్యాంకింగ్ రంగంలో త్వరితగతిన ఎదుగుదల సాధ్యమవుతుందని, విద్యార్థినులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కళాశాల ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ పి విజయలక్ష్మి మాట్లాడుతూ మా




కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ కార్యక్రమంలో ఎంబీఏ విద్యార్థులు విజయవంతంగా ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందని, సమాజానికి మరియు పరిశ్రమలకు ఉపయోగపడే సమర్థవంతమైన మేనేజ్‌మెంట్ నిపుణులను తీర్చిదిద్దడంలో మా విభాగం నిరంతరం కృషి చేస్తుందని, ఈ విధమైన కార్యక్రమాలు విద్యార్థుల్లో నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు మరియు వృత్తిపరమైన ధోరణిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ ఇలాంటి పరిశ్రమ-విద్యాసంస్థల అనుసంధాన కార్యక్రమాలు విద్యార్థినుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, ఉద్యోగ అవకాశాలను విస్తృతంగా అందిస్తాయని ఈ క్యాంపస్ ఎంపికలు మా విద్యా ప్రమాణాలకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ అధ్యాపకులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ తివారి మన్మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతలకు ప్రజల ద్వారా బుద్ధి చెప్పిస్తాం

### కెసిఆర్ మీకు అసెంబ్లీ అంటే భయం ఎందుకు
### తోలు వలుస్తాం అంటే ఇక్కడ ఖాళీగా ఎవరూ లేరు, చూస్తూ ఊరుకోం
### తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజలకు పనికొచ్చే సంక్షేమ పథకాలు చేపడుతున్నాం కాబట్టే ప్రజలు కాంగ్రెస్ బలపరిచిన 85 శాతం మందిని సర్పంచులు గా గెలిపించి పంపిస్తే తోలువలుస్తా అని కేసిఆర్ మాట్లాడుతున్నారు మాకు దిగజారి మాట్లాడడం రాదు చేతల



ద్వారా ప్రజా సంక్షేమ కార్యక్రమాల ద్వారా బీఆర్ఎస్ నేతలకు బుద్ధి చెప్పిస్తామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం తల్లాడ మండలం పాత పినపాక గ్రామంలో పలు సబ్ స్టేషన్ ల పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం స్థానికంగా ఏర్పాటుచేసిన వారికి బహిరంగ సభలో డిప్యూటీ సీఎం ప్రసంగించారు. రెండు సంవత్సరాల పాటు ఫామ్ హౌస్ లో పడుకొని నిన్న, మొన్న ఒక పెద్దాయన మీడియా సమావేశంలో మాట్లాడుతున్నారు అంటే ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ కార్యక్రమాలు చక్కగా జరుగుతున్నాయి మంచిగా చేయండి అని ఆశీర్వదిస్తారని భావించాం కానీ ఆయన తోలు తీస్తాం అంటూ మాట్లాడటం సరైంది కాదు అన్నారు. తోలు తీస్తాం అని కెసిఆర్ అంటున్నారు ఆయన తోలు వలిచే ఉద్యోగం ఎప్పుడు తీసుకున్నారో అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ప్రతిపక్ష నాయకుడిగా రెండు సంవత్సరాల్లో ఒక్కరోజు కూడా కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. అసెంబ్లీ అంటే కెసిఆర్ కు ఎందుకంత భయం అన్నారు. అసెంబ్లీకి రాణి ఆయనకు అసలు ప్రధాన ప్రతిపక్ష నాయకుని హోదా అవసరం లేదా? ఆయనకు ఆ హోదా అవసరమా? అని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. తాము ప్రతిపక్షంలో ఉన్న పది సంవత్సరాలు ప్రధాన ప్రతిపక్ష నాయకునిగా తాను ఏ ఒక్కరోజు అసెంబ్లీకి గైర్హాజరు కాలేదు, ప్రతిరోజు ప్రజల సమస్యలపై అసెంబ్లీలో గళం వినిపించామని డిప్యూటీ సీఎం అన్నారు. పదిమంది నాయకులను పక్కన కూర్చోబెట్టుకొని ప్రజల కోసం పనిచేస్తున్న వారిని తోలు వలుస్తాం అంటే చూస్తూ ఊరుకోం, ఇక్కడ ఖాళీగా ఎవరూ లేరు అని డిప్యూటీ సీఎం ఘాటుగా బదులు ఇచ్చారు. రాష్ట్రంలో అత్యంత ప్రజాస్వామ్య పద్ధతుల్లో సర్పంచ్ ఎన్నికలు జరిగాయి, ఆ ఎన్నికల్లో టిఆర్ఎస్ మద్దతుదారులు ప్రజలకు అన్ని విషయాలు వివరించారు అయినప్పటికీ కాంగ్రెస్ బలపరిచిన 85 శాతం మంది అభ్యర్థులను రాష్ట్ర ప్రజలు గెలిపించి ఆశీర్వదించారని డిప్యూటీ సీఎం తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో నువ్వు పనికిరాని పక్కకు కూర్చోబెట్టారు, తాజాగా సర్పంచ్ ఎన్నికల్లో అంతకన్నా ఎక్కువ మెజారిటీతో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు పల్లె ప్రజలు పట్టం కట్టారని డిప్యూటీ సీఎం తెలిపారు. తెలంగాణ రైజింగ్ అవుతుంది, రాష్ట్రానికి దేశవ్యాప్తంగా నాయకులు, బడా పారిశ్రామికవేత్తలు తరలివస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వాన్ని పొగుడుతున్నారు. ఈ సమయంలో తాము ఎక్కడ కనిపించకుండా





పోతామని ఆందోళనతో రెండు సంవత్సరాల తర్వాత బయటకు వచ్చి రాష్ట్ర ప్రభుత్వం పై విషయం కక్కి తిరిగి ఫామ్ హౌస్ లో పడుకోవడానికి వెళ్లారు మీకు ప్రజలే బుద్ధి చెబుతారని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రంలోని 94 శాసనసభ నియోజకవర్గాల్లో పంచాయతీ ఎన్నికలు జరిగితే 85 శాసనసభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలుపొందారని ఈ మధ్యకాలంలో ఏ రాజకీయ పార్టీకి ఇంత పెద్ద ఎత్తున ప్రజల ఆశీర్వాదం లభించలేదని అన్నారు. ప్రజల మధ్య నిలబడి ప్రజల కోసం ఇందిరమ్మ రాజ్యం నిర్ణయాలు చేయడంతోనే సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులు పెద్ద సంఖ్యలో గెలుపొందారని డిప్యూటీ సీఎం తెలిపారు.

# వైఎస్ఆర్ సీపీ గ్రామ పరిశీలకులనియమకం



నేటిశుభోదయ-గోకవరం.: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జ్ తోట నరసింహం సమక్షంలో గోకవరం మండలంలోని వివిధ గ్రామాలకు పరిశీలకులుగా పలువురు వైసిపి నాయకులను నియమిస్తూ పార్టీ కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ అయినట్లు తోట నరసింహం వెల్లడించారు. కృష్ణుని పాలెం, హేమలెట్స్ గ్రామాలకు సుంకర వెంకట వీరభద్రరావు (వీరబాబు). కొత్తపల్లి, హేమలేట్స్ గ్రామాలకు దాసరి.వెంకటేశ్వరరావు (చినబాబు). కామరాజుపేట, గంగంపాలెం, హేమలేట్స్ గ్రామాలకు అక్షింతల లక్ష్మణమూర్తి రాజా. గోకవరం హేమలెట్స్ గ్రామాలకు సమ్మెట మోహన్(నాని).తిరుమలాయపాలెం, రంపఎర్రంపాలెం హేమలేట్స్ గ్రామాలకు గుల్లా ఏడుకొండలు, మల్లవరం, తంటికొండ హేమలెట్స్ గ్రామాలకు నందూరి గంగారావు. గాదేలపాలెం, ఇటికా యలపల్లి హేమరేట్స్ గ్రామాలకు బదిరెడ్డి నాగ వెంకటేశ్వరరావు. అచ్చుతాపురం, గుమ్మళ్ళ దొడ్డి గ్రామాలకు నన్ను రాంబాబు. వెదురుపాక, హేమలెట్స్ గ్రామాలకు కర్రి సూరారెడ్డి లను నియమిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పార్టీ అధిష్టానం అప్పగించిన బాధ్యతను ప్రతి ఒక్కరు నెరవేర్చాలని తెలిపారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో పార్టీ విజయాలకి కృషి చేయాలి అన్నారు. పరిశీలకులు అందరూ ఆదే గ్రామాల్లోని పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పూర్తి సహకారం అందించాలని తెలిపారు. రాబోయే రోజులో వైఎస్ఆర్సిపి విజయాలకు అహర్నిశలు కష్టపడి పనిచేయాలని తోట నరసింహం కోరారు.

# జాతీయ రైతు దినోత్సవం

ఎరువులు ఎడారిలో ఒయాసిస్‌లు
విత్తనాలలో కల్తీ విత్తనాలు
గిట్టుబాటు ధర లేక
వ్యవసాయమే బారమై
బ్రతుకే కషాయమాయె
పొలాలు మాయమై
బడా బాబుల చేతిలో
వెంచర్లుగా మరిపొయె
పొలంలో పురుగుపుట్ర కాటుకు బలైన
సాగు కోసం చేసిన అప్పులు తీర్చలేక
పశువుల తాడుని ముద్దాడిన
శవరాజకీయల చేతుల్లో నలిగి
మనశ్శాంతి లేకపొయె
మట్టిమనిషి మాయం కాకుండా
కాపాడుకునేందుకు మనం అంతా
ప్రయత్నం చేద్దాం

రచన మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్
**యాదాద్రి భువనగిరి జిల్లా**
**తెలంగాణా రాష్ట్రం**
**చరవాణి 9347042218**



# జిల్లా స్థాయి క్రీడల్లో మెరిసిన శ్రీ చైతన్య విద్యార్థులు




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక విద్య విభాగం ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ క్రీడా పోటీలలో శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ పోటీల్లో వాలీబాల్‌లో ద్వితీయ స్థానం, కబడ్డీలో తృతీయ స్థానం,400 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానం, లాంగ్ జంప్‌లో తృతీయ స్థానం సాధించి కళాశాలకే గర్వ కారణమయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక విజేతల వివరాలను వెల్లడిస్తూ విద్యార్థుల అంకితభావం, క్రమశిక్షణ వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులు త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో జిల్లా తరపున పాల్గొననున్నారని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె లక్ష్మీనారాయణ మాట్లాడుతూ శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపేలా సమగ్ర శిక్షణ సదుపాయాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు నిరంతరం క్రీడా శిక్షణ అందిస్తూ, వారిని మానసికంగా, శారీరకంగా మరింత బలంగా తీర్చిదిద్దుతున్నాం అని ఈ శిక్షణ వారికి విజయాలు సాధించడం లో ఎంతో దోహదపడుతోంది అని తెలిపారు. విజేత విద్యార్థులను అండ్ వ్యాయామ ఉపాధ్యాయులు హరీష్, నవ్య లను ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, డీన్ డాక్టర్ వి సుదర్శన్, టి పి ఓ డాక్టర్ రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, డిప్లమా ఇన్చార్జి కృష్ణ ప్రసాద్, డాక్టర్ జ్యోతి డాక్టర్ చార్యులు సురేష్ అభినందనలు తెలిపారు.





## విజయ వినాయక ఆలయంలో మైనంపల్లి ప్రత్యేక పూజలు

### ఆలయ అభివృద్ధి, వాణి నగర్ మౌలిక వసతులపై హామీ



మల్కాజిగిరి, డిసెంబర్ 23:(**నేటి శుభోదయ**): ప్రజల సమస్యలపై స్పందిస్తూ, ఆధ్యాత్మిక అభివృద్ధితో పాటు మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్పష్టం చేశారు. సోమవారం మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని వాణి నగర్‌లో ఉన్న విజయ వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధల మధ్య జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ స్థలంలో మఠం నిర్మాణానికి సంబంధించిన అంశంపై ఎండోమెంట్ కమిషనర్‌తో చర్చించి, ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని కోరినట్లు తెలిపారు. ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం వాణి నగర్ కాలనీవాసులు రోడ్లు, డ్రైనేజీ పైప్‌లైన్ సమస్యలను మైనంపల్లి దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే జీహెచ్‌ఎంసి జోనల్ కమిషనర్, వాటర్ వర్క్స్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని సూచించారు. ప్రజల మౌలిక అవసరాలకు ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నక్క ప్రభాకర్ గౌడ్, వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివాస్, గుండా నిరంజన్, జీడి సంపత్ గౌడ్, పార్థసారథి, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ సాయి నగర్ కురుమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షుడిగా వగ్గు మల్లేష్ కురుమ ఏకగ్రీవ ఎన్నిక




నేరేడ్ మెట్, డిసెంబర్ 23:(**నేటి శుభోదయ**): శ్రీ సాయి నగర్ కురుమ సంఘం (సైనిక్‌పురి) నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా వగ్గు మల్లేష్ కురుమ, ఉపాధ్యక్షులుగా బండ శ్రీశైలం, వద్దే పాండు, ప్రధాన కార్యదర్శిగా కె. ఉపేందర్, సహాయ కార్యదర్శులుగా కె. ధనుంజయ్, ఎం. అనిల్, కోశాధికారిగా బండి నరసింహులు ఎన్నికయ్యారు. కార్యనిర్వాహక సభ్యులుగా బీరప్ప, రాజశేఖర్, నాగరాజు ఎంపికయ్యారు. సలహాదారులుగా జి. యాదగిరి కురుమ, వి. సత్తయ్య కురుమ, కె. పరంధాములు కురుమ, మురళి కృష్ణ కురుమలను నియమించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వగ్గు మల్లేష్ మాట్లాడుతూ, సంఘ అభివృద్ధికి సభ్యులందరి సహకారంతో చిత్తశుద్ధితో కృషి చేస్తామని తెలిపారు. కురుమ సంఘ ఐక్యతను మరింత బలోపేతం చేసి, సభ్యుల సంక్షేమానికి ఉపయోగపడే కార్యక్రమాలను అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

## ఘనంగా ఉత్తమ రైతు మూల పూరషోత్తం రెడ్డి కీ సన్మానం

### రైతు లేనిదే రాజ్యం లేదు

### చిన్న ఓదాల సర్పంచ్ నాగుల శారద-రాజయ్య



మంథని, డిసెంబర్-23, నేటిశుభోదయ: రైతు లేనిదే రాజ్యం లేదని రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని ప్రముఖ సామాజిక కార్యకర్త బెజ్జంకి డిగంబర్ అన్నారు. మంగళవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మంథని పట్టణంలో విద్యార్థి నాయకుడు బెజ్జంకి డిగంబర్ ఆధ్వర్యంలో మంథని పట్టణానికి చెందిన రైతు నాయకుడు , ఉత్తమ రైతు మూల పురుషోత్తం రెడ్డిని ఘనంగా శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా డిగంబర్ మాట్లాడుతూ రైతులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై అలాగే ప్రభుత్వాలపై ఉందన్నారు. రైతులను గౌరవించడం మన అందరి బాధ్యత అని అన్నం పెట్టే అన్నదాతలను కాపాడుకోవాలని ఆయన పేర్కొన్నారు. రైతులకు సెలవు అనేది ఉండదని, ఒకవేళ రైతులు సెలవు పెట్టినట్లయితే దేశం అభివృద్ధి చెందదన్నారు. అన్నదాతలకు అందరం అండగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న ఓదాల సర్పంచ్ నాగుల రాజయ్య- శారద,నాయకులు ముత్యాల స్వరూప ,రాజేష్, మోత్కు అశోక్, మిట్ట రాజు, ముత్యాల లక్ష్మయ్య, లింగాల మల్లేష్, విజయ్ కుమార్, సిద్ధి శ్రీనివాస్ లతోపాటు రైతులు పాల్గొన్నారు.

## హరిత విప్లవం ద్వారా తమ పంటను తామే పండించుకుంటున్న రైతులు

### ఎన్. టి. ఆర్. జిల్లా కలెక్టర్ లక్ష్మీశా



విజయవాడ, డిసెంబర్ 23 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): హరిత విప్లవం ద్వారా తమ పంటను రైతులే పండించుకుంటున్నారని ఎన్. టి. ఆర్. జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశా అన్నారు. మంగళవారం శ్రీ దుర్గమల్లేశ్వర సిద్దార్థ మహిళా కళాశాల ఆధ్వర్యంలో సిద్దార్థ అక్కడమి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వృక్షశాస్త్ర విభాగం సహకారంతో రైతుదినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ గతంలో ఇతర రాష్ట్రాల నుంచి ఆహారాన్ని దిగుమతి చేసుకునేవాళ్ళ మన్నారు. ప్రస్తుతం ఉన్న టెక్నాలాజిని వ్యవసాయానికి సంబంధించి సువిధ యాప్ ద్వారా పంటను ఏ పురుగునాశనం చేస్తుందో తెలుసుకోవచ్చని అన్నారు.ఏ వాతావరణానికి ఏ పంట వేయవచ్చో రైతు సమాచారం ద్వారా తెలుసుకోవచ్చన్నారు.డ్రోన్ల ద్వారా ఎరువులను చల్లుకోవచ్చని, రానున్న కాలంలో డ్రోన్ల అవసరం ఎంతైనా ఉందన్నారు.గౌరవ అతిధి ఎస్. ఆర్. ఎం. యూనివర్సిటీ ప్రొఫెసర్ వై. శివశంకర్ మాట్లాడుతూ దేశానికి వెన్నెముక రైతని, రైతు అహర్నిశలు కష్టపడితే మనం తినే పల్లెలోకి అన్నం రాదని, మనం గుప్పెడు అన్నం తింటున్నామంటే అది రైతు కష్టమేనన్నారు.జై. జవాన్ జై కిసాన్ నినాదం యావత్ భారతదేశం మొత్తం వినపడుతుందన్నారు.





కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. వి. సుబ్రహ్మణ్య కుమార్ మాట్లాడుతూ రైతుదినోత్సవాన్ని గొప్ప రైతు నాయకుడు మాజీ ప్రధాని చౌదరి రైతు చరణసింగ్ జన్మదినోత్సవాన్ని రైతు దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలోని విజేతలకు ముఖ్యఅతిధులు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో హానిమిరెడ్డి,అధ్యాపకులు సలోమి, శైలజ, కోమలి, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ జీవో కాపీలు దగ్ధం



మధిర :: (**నేటి శుభోదయ**): స్థానిక భగత్ సింగ్ సెంటర్ నందు ఈరోజు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ మహాత్మా గాంధీ పేరును తొలగించి ఉపాధి హామీ చట్టానికి నిధులను భారీగా కోత విధించి గ్రామీణ ప్రాంత ప్రజల ఉపాధిని దెబ్బతీసే కుట్ర చేసిందని దీనివల్ల స్థానికంగా ప్రజలు ఉపాధిని కోల్పోయి వలస బాటలు పట్టే ప్రమాదం ఏర్పడిందని దీనిని వెంటనే రద్దుచేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ జీవో కాపీలను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి పాపినేని రామ నరసయ్య మాట్లాడుతూ చట్టంలోని మార్పులను వ్యతిరేకిస్తూ సంఘం పిలుపుమేరకు జీవో కాపీలు దగ్ధం చేస్తున్నట్లు తెలియజేశారు. చేసిన మార్పులను వెంటనే ఉపసంహరించుకోకపోతే సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు తేలప్రోలు రాధాకృష్ణ సంఘం మండల అధ్యక్షులు షేక్ ఉద్దండు సాహెబ్ నాయకులు సిఐటియు జిల్లా నాయకులు శీలం నరసింహారావు పడకంటి మురళి నాయుడు శ్రీరాములు షేక్ సైదులు రమేష్ శేషగిరి నాగేశ్వరరావు నాగరాజు పెంటి వెంకట్రావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి - అర్జీదారులతో ముఖాముఖి భేటీ





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 23 నేటి శుభోదయ: భూభారతి పెండింగ్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు.మంగళవారం ఆయన జక్రాన్పల్లి మండలం కేశ్ పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ గ్రామంలో పెండింగ్ లో ఉన్న భూభారతి,రెవెన్యూ సదస్సుల లో వచ్చిన అర్జీలపై తహసిల్దార్, ఆర్.ఐ,ఇతర అధికారులతో సమీక్షించారు.దరఖాస్తులను పరిష్కరించే విషయమై నెలకొన్న ఇబ్బందులు,సాంకేతిక కారణాల గురించి రెవెన్యూ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా,వాటిని నివృత్తి చేస్తూ దరఖాస్తులను ఎలా పరిష్కరించాలనే విషయాలపై కలెక్టర్ సూచనలు చేశారు.భూ సంబంధిత సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికి భూ హక్కులు కల్పించి సాంత్వన చేకూర్చాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం లక్ష్యం నెరవేరే విధంగా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు.అర్హులైన ప్రతి అర్జీదారుడి దరఖాస్తును పరిశీలిస్తూ,పరిష్కరించేందుకు అవకాశం ఉన్న వాటిని వెంటనే పరిష్కరిస్తూ తగిన న్యాయం జరిగేలా మానవీయ కోణంలో పని చేయాలన్నారు.అర్హులైన వారిని పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా సకాలంలో వారికి భూములపై హక్కులు కల్పించాలన్నారు.అనంతరం దరఖాస్తుదారులైన రైతులతో కూడా కలెక్టర్ ముఖాముఖిగా భేటీ అయి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అర్హులైన వారందరికీ భూభారతి చట్టంలోని నిబంధనలను అనుసరిస్తూ తప్పనిసరిగా భూములపై హక్కులు కల్పిస్తామని భరోసా కల్పించారు.కలెక్టర్ వెంట గ్రామ సర్పంచ్ రవికుమార్,తహసిల్దార్ కిరణ్మయి,స్థానిక అధికారులు ఉన్నారు.

## రాబోయే ఎన్నికలను కూడా సమర్ధవంతంగా నిర్వహించాలి

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 23 నేటి శుభోదయ: గ్రామ పంచాయతీ ఎన్నికల తరహాలోనే రానున్న రోజుల్లో జరుగనున్న ఎం.పీ.టీ.సీ,జెడ్.పీ.టీ.సీ ఎన్నికలను కూడా సమర్ధవంతంగా నిర్వహించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించినసందర్భాన్ని పురస్కరించుకుని మంగళ వారం సమీకృత జిల్లా కార్యాలయాల




సముదాయంలో ఎం.పీ.డీ.ఓలు,ఎం.పీ.ఓలు సక్సెస్ మీట్ నిర్వహించారు.జిల్లా ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తూ,ఎన్నికల విధుల నిర్వహణ పట్ల ప్రతి దశలోనూ అధికారులు మొదలుకుని క్షేత్రస్థాయి సిబ్బంది వరకు అందరికీ తగిన సలహాలు, సూచనలు అందిస్తూ జిల్లాలో ఎన్నికలను సజావుగా జరిగేలా కృషి చేసిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డినిఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఎన్నికల విధులు ఎప్పుడు కూడా సవాళ్ళతో కూడుకుని ఉంటాయని





అన్నారు.ఇదివరకు ఇవే ఎన్నికల విధులు నిర్వర్తించాము అని తేలికగా తీసుకోకుండా, ఎప్పటికప్పుడు ఎన్నికల విధుల విషయంలో అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని కలెక్టర్ హితవు పలికారు.శిక్షణ తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలని,ప్రతి అంశాన్ని శ్రద్ధగా ఆకళింపు చేసుకుని అప్రమత్తతో ఎన్నికల విధులు నిర్వర్తించాలని సూచించారు .పంచాయతీ ఎన్నికలలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు,సిబ్బంది పరస్పర సమన్వయంతో పని చేయడం వల్లే ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా ఎన్నికలను సజావుగా పూర్తి చేసుకోగాలిగామని అన్నారు.రానున్న ఎన్నికల విషయంలోనూ ఇదే స్ఫూర్తితో పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్,డీపీఓ శ్రీనివాస్ రావు,జెడ్పీడిప్యూటీ సీఈఓసాయన్న, పంచాయతీ కార్యాలయఏ.ఓ రాజబాబు, డీ.ఎల్.పీ.ఓలు, ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌కు బలం

### కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

### కండువా కప్పి ఆహ్వానించిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.రేకులపల్లి భూపతి రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 23 నేటి శుభోదయ: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో విస్తృత ఆదరణ పొందుతున్నాయి.ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.నగరంలోని కంటేశ్వర్ బైపాస్ లో గల నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి సమక్షంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది.పీసీసీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి నేతృత్వంలో సిరికొండ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నాగుల రాజేశ్వర్ గౌడ్,వార్డు మెంబర్ మిద్దుల నరేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.అలాగే డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్ గ్రామ సర్పంచ్ భాస్కర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహమ్మద్ అక్తర్,షకీల్,హాకీమ్,అజార్,గౌస్,రాజా,మహమ్మద్,సల్మాన్,షారుక్,సజీద్,అఫ్రోజ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.భూపతి రెడ్డి మాట్లాడుతూ..“ప్రజలకు నేరుగా మేలు చేసే సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వానివే.అదే ప్రజల విశ్వాసానికి కారణం”అని అన్నారు. రాబోయే జెడ్పిటిసి,ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.మహిళల అభ్యుదయానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని,డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు,ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత రేషన్ కార్డులు,ఉచిత సన్న బియ్యం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,రైతు భరోసా,రుణమాఫీ,పంట బోనస్ వంటి పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి,బర్ధిపూర్ సర్పంచ్ భాస్కర్,కిషోర్,తూంపల్లి మహేందర్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు పై దాడి చేసిన కాకర్లపల్లి సర్పంచ్ ను సస్పెండ్ చేయాలి

### సర్పంచ్ ఎన్నికలో తనకు ఓటు వెయలేదని దాడి

### అనర్హత వేటు వేయాలని గ్రామస్తుల ధర్నా...



మంథని రూరల్, డిసెంబర్-23, నేటిశుభోదయ: మంథని మండలం లోని కాకర్లపల్లి గ్రామ సర్పంచ్ కన్నెబోయిన కొమురయ్య అదే గ్రామానికి చెందిన సామాన్య రైతు పర్శవెన సమ్మయ్య ను సర్పంచ్ ఎన్నికల్లో తనకు సపోర్ట్ చేయలేదని ఉదయం తన పొలం వద్ద ఎవరు లెని సమయంలో అతని పై దాడి చెసి తీవ్రంగా దాడి చేయడం జరిగింది. ఈ విషయములో గ్రామస్తుల అందరూ కలిసి బాధితునితో స్థానిక మంథని పోలీస్ స్టేషన్ లొ పిర్యాదు చెసి అనంతరం మంథని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితుడు, గ్రామస్తులు మాట్లాడుతూ.... సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చెసి 24 గంటలు గడవకముందే తెల్లవారు జామున ఒక సర్పంచ్ గుండా లాగా సామాన్య రైతు పై దాడి చెయ్యడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ గా సమస్యలు పరిష్కరించాల్సిన గ్రామ సర్పంచ్ ప్రత్యక్షంగా దాడులకు దిగడం హేయమైన చర్య అని అన్నారు. నాకు వ్యతిరేకంగా గ్రామములో పనిచేసిన నీతో పాటు అందరి అంతు చూస్తానని బెదిరింపులకు దిగుతున్నాడని అన్నారు. నిన్ను ఎప్పటికైనా చంపేస్తానని హెచ్చరించాడనీ బాధితుడు ఆవేదనను వ్యక్తం చేశాడు. పోలీస్ అధికారులు ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి దాడికి పాల్పడిన సర్పంచి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.కాకర్లపల్లి గ్రామ సర్పంచ్ గా రాజ్యాంగం ప్రకారం తన విధులు శాంతియుతంగా నిర్వహించాల్సింది పోయి రౌడీ ముఖాలగా వ్యవహరించడం గ్రామంలో ఒక సామాన్య రైతుపై తీవ్రంగా గాయపరిచిన ఇట్టి సంఘటనపై జిల్లా కలెక్టర్ స్పందించి గ్రామ సర్పంచ్ పై అనర్హత వేటు వేసి సస్పెండ్ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బూడిద గణేష్, గ్రామస్థులు మెండే రాజయ్య,ఆకుల శ్రీనివాస్, పర్శవెన గట్టయ్య, కన్నెబోయినా ఓదెలు, ఆకుల మల్లయ్య, ఆకుల సాయి, ఎలకుర్తి మహేష్ గ్రామస్థులు ఉన్నారు.




## కేసి తండా సర్పంచ్ జర్పుల రమేష్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

### ఉపసర్పంచి జె మున్న.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి డిసెంబర్ 23: యాచారం మండల పరిధిలోని కేసి తండా గ్రామపంచాయతీ ఎన్నికలలో కేసీ తండా గ్రామ సర్పంచ్ గా సోమవారం 22-12-2025 ప్రమాణ స్వీకార సందర్భంగా రమేష్ మాట్లాడుతూ. సహకరించిన గ్రామ ప్రజలకు మాతోపాటు ఎన్నికల్లో గెలిచిన వార్డు నెంబర్లకు అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మన గ్రామంలో ఉన్న సమస్యల్ని గ్రామపంచాయతీ అధికారులను మండల అధికారులను వాళ్ళ సహకారంతో మన గ్రామాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా నాతో పాటు ఎన్నికైన ఉప సర్పంచ్ వార్డు మెంబర్ల సహకారంతో మన గ్రామాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించడానికి ఎల్లవేళలా కృషి చేస్తామని అన్నారు. ఈ విజయం నా ఒక్కడిదే కాదు వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని అయినందువలన పార్టీకి పార్టీ కార్యకర్తలకు నాయకులకు నేను ఎంతో రుణపడి ఉన్నానని రాజకీయ పార్టీల పరంగా మన గ్రామంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల నాయకులకు కార్యకర్తలకు గ్రామ ప్రజలకు అభినందనలు తెలియజేస్తున్నాను. మన గ్రామానికి నాలుగు తండాలు ఉన్నాయి కనుక ఆ తండాలను మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి నాతో పాటు గ్రామ ప్రజలు సహకరించాలని అధికారులు సహకరించాలని కోరుతూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.






## విప్పలమడక అభివృద్ధిలో భాగస్వామ్యులు అవుతాం

### టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు



వైరానేటి శుభోదయ: వైరా మండలం లోని విప్పలమడక గ్రామ అభివృద్ధిలో తమ సంఘం భాగస్వామవుతుందని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఖదీర్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షుడు దువ్వాసాగర్ ఖమ్మం నగర కార్యదర్శి గరిడేపల్లి వెంకటేశ్వర్లుఅన్నారు మండలం లోని విప్పలమడక గ్రామపంచాయతీ ఎన్నికల్లో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఈసీ మెంబర్ మేడా సంపత్ సతీమణి మేడ హేమీమా చక్రపాణి సర్పంచ్ గా గెలుపొందారు. ఆమె నివాస గృహంలో సర్పంచ్ హేమీమా చక్రపాణి వైస్ సర్పంచి బూర్గుల లూర్దమ్మ లను టీ డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ గ్రామ పాలనలో నూతన వరవడిని సృష్టించాలని ఆకాంక్షించారు. రాజకీయాలకు అతీతంగా ఆమె పనిచేయాలని కోరారు కార్యక్రమంలో విప్పల మడక గ్రామస్తులు పాల్గొన్నారు

## సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ గా అధిక మెజారిటీ

ఉప్పల విజయలక్ష్మి లింగస్వామిని ఘనంగా సన్మానించిన.
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు
వై యస్సార్ వీరాభిమాని మాధగోని జంగయ్య గౌడ్ .
మునుగోడు నియో జకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి డిసెంబర్ 23: మంచాల నారాయణపురం మండలం సర్పంచ్ ఎన్నికల్లో సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ గా తెలంగాణరాష్ట్రంలోనే బారి మెజార్టీ రెండవ స్థానంలో బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పై(3029) మూడు వేల ఇరవై తొమ్మిది బారి మెజార్టీతో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామినిశాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వైయస్సార్ వీరాభిమాని మాధగోని జంగయ్య గౌడ్ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండిరహీం షరీఫ్ వైయస్సార్ యువసేన నాయకుడులొంగరి యాదగిరి ఆంబోతు రాము నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ ఉపసర్పం చ్ వార్డు సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి సంస్థాన్ నారాయణపురం గ్రామంలో ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ గ్రామంలో మంచి నాయకుడిగా పేరు తెచ్చుకున్న గొప్పరాజకీయ నాయకుడు.మునుగో డు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నమ్మినబంటు ఉప్పల లింగస్వామి అని అన్నారు సర్పంచ్ ఎన్నికల్లో ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి 3029 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం ఆషా మాషీ కాదు అన్నారు ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి కి బారి మెజార్టీతో గెలిపించిన సంస్థాన్ నారాయణపురం గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు రాబోయే రోజుల్లో ఉప్పల విజయల క్ష్మి లింగస్వామి రాజకీయంగా ఇంకా ఎదిగిపెద్దహోదాలోప్రజాప్రతినిధిగా.గెలుపొంది ప్రజాసేవ చేయాలని కోరుకున్నారు ఈకార్య క్రమంలో వార్డు సభ్యుడు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ కంటి ఆస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం







వైరా నేటి శుభోదయ: వైరాలోని లయన్ కాపా గోపాలరావు ఆదిలక్ష్మి దంపతుల లయన్స్ కంటి ఆసుపత్రి వైరా వారి ఆధ్వర్యంలో చింతకాని గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరంను సర్పంచ్ కిలారు మనోహర్ ప్రారంభించారుఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో డాక్టర్ జి రవిచంద్. కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కంటి వైద్య శిబిరంలో 100 మందికి పైగా పేషెంట్లకు కంటి పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కంటి హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రూ.20 కోట్ల బంగారం డిపాజిట్ మోసం కేసు

### ఇద్దరు సీనియర్ తెలంగాణ బీజేపీ నేతలపై కేసు నమోదు



**(నేటి శుభోదయ):** హైదరాబాద్ఉప్పల్ కేంద్రంగా పనిచేస్తున్న సిరి గోల్డ్ మర్చంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో పెట్టుబడుల పేరుతో భారీ మోసంజరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. పెట్టుబడిదారుల నుంచి సుమారు రూ.20 కోట్ల వరకు వసూలు చేసి మోసం చేసినట్లు బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు అయింది. ఈ సంస్థలో భాగస్వాములుగా ఉన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోసంపూడి రవీంద్ర, బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావులతో పాటు సంస్థ యాజమాన్యంపై సీసీఎస్ పోలీసులుకేసునమోదుచేశారు.పెట్టుబడి పెడితే రోజువారీ లాభాలు ఇస్తామని నమ్మించి వేలాది మంది నుండి నగదు, బంగారం రూపంలో పెట్టుబడులు సేకరించిన ప్రమోటర్లు, తర్వాత చెప్పిన విధంగా లాభాలు ఇవ్వకపోవడమే కాకుండా మూల పెట్టుబడులను కూడా తిరిగి ఇవ్వకుండా మోసం చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు.ఈ మేరకు బాధితుల ఫిర్యాదుతో పోలీసులు%దీఙీ% సెక్షన్ 316(2), 318(4)లతో పాటు%దీఙీ% సెక్షన్ 3(5) కింద కోసంపూడి రవీంద్ర, నెల్లూరు కోటేశ్వరరావు సహా సిరి గోల్డ్ మర్చంట్స్ సంస్థ యాజమాన్యంపై కేసులు నమోదు చేశారు.ఈ ఘటన రాష్ట్ర రాజకీయ వర్గాల్లో కలకలం రేపగా, మోసానికి సంబంధించిన పూర్తి వివరాలపై సీసీఎస్ పోలీసులు లోతైన విచారణచేపట్టారు.పెట్టుబడిదారుల సంఖ్య, ఆస్తుల లావాదేవీలు, బంగారం నిల్వలు, బ్యాంకు ఖాతాలపై అధికారులు దృష్టి సారించారు.ఈ కేసులో మరిన్ని కీలక వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పోలీసులు వెల్లడించారు.

## గ్రామ అభివృద్ధియే నా లక్ష్యం

### సర్పంచ్ గంగాధర్ గంగయ్య,



గజ్వేల్ నియోజకవర్గం, 23 డిసెంబరు 2025 (నేటి శుభోదయ): సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక పల్లి మండలం బంధారం గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని నూతన సర్పంచ్ గంగయ్య పేర్కొన్నారు. మంగళవారం నాడు దుద్దెడ గ్రామంలోని శ్రీ స్వయంభు లింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బందారం సర్పంచ్ గంగయ్య మాట్లాడుతూ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ఘన విజయం సాధించిన అనంతరం ఆయన గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామస్తులకు ఏ చిన్న సమస్య వచ్చినా నేరుగా తనను సంప్రదించవచ్చుని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవకుడిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు, వీధి దీపాలు మరియు సి.సి రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తానని, పక్షపాతం లేని పారదర్శక పాలనను అందిస్తానని స్పష్టం చేశారు. తన విజయం కోసం సహకరించిన యువతకు, మహిళలకు, పెద్దలకు మరియు గ్రామ ప్రజలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు

### సర్పంచ్ కోడెల కవిత రవి



గజ్వేల్ నియోజకవర్గం, 23 డిసెంబరు 2025 (నేటి శుభోదయ): విశ్వనాథపల్లి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములవుతూ మాపై నమ్మకంతో అండగా నిలుస్తున్న గ్రామ ప్రజలందరికీ మేము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని గ్రామ సర్పంచ్ కోడెల కవిత రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు ప్రజలు అందిస్తున్న సహకారం మరవలేనిదని కొనియాడారు. గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరించి, విశ్వనాథపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని వారు స్పష్టం చేశారు. ప్రజల మద్దతుతో ఎన్నికల సమయం నుండి నేటి అభివృద్ధి పనుల వరకు గ్రామస్తులు చూపుతున్న ప్రేమాభిమానాలు మాకు మరింత బాధ్యతను పెంచాయి. గ్రామంలో సి.సి. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు మరియు తాగునీటి సౌకర్యాల మెరుగుదలకు నిరంతరం కృషి చేస్తున్నాం. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటంలో గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి నిరంతరం శ్రమిస్తామన్నారు. తమపై నమ్మకం ఉంచి సేవ చేసే భాగ్యం కల్పించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. పదవులు ఉన్నా లేకపోయినా, విశ్వనాథపల్లి గ్రామ ప్రజల సంక్షేమమే మా మొదటి ప్రాధాన్యత. మీ అందరి సహకారంతో రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామన్నారు.

## శాస్త్ర సాంకేతిక నూతన పద్ధతుల ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

### పోలీస్ స్టేషన్ రైటర్స్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించిన అదనపు డి.సి.పి(అడ్మిన్)




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 23 నేటి శుభోదయ: ప్రస్తుత కాలానికి అనుగుణంగా వస్తున్న నూతన పద్ధతులను ఉపయోగిస్తూ పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్నటువంటి నేరాల నియంత్రణకు,కేసులలో కొత్తదనం తీసుకువచ్చి కేసుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ అదనపు డి.సి.పి(అడ్మిన్)జి.బస్వా రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. మంగళవారం నిజామాబాదు పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాలులో నిర్వహిస్తున్నటువంటి స్టేషన్ రైటర్స్ శిక్షణలో భాగముగా నేడు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు డి.సి.పి బస్వా రెడ్డి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో



గల కేసుల యొక్క పరిశోధనలో నాణ్యతను పెంచి ఎఫ్ఐఆర్ నుండి అంతిమ రిపోర్టు వరకు ఉండవలసిన మెలకువలు గురించి అనగా ఎఫ్ఐఆర్ పంచనామా నేరస్తుల ఒప్పుకోలు పంచనామ స్టేట్మెంట్ రికార్డు చేయు విధానము,గోప్యత పాటించాలని అటువంటి విషయాలను క్షుణ్ణంగా వివరించడం జరిగింది.నూతన చట్టాలపై అవగాహన కల్పించి జరిగినటువంటి నేరానికి,నేర స్థలానికి జత చేయడం విషయాలను నూతన టెక్నాలజీని వాడుకునే విషయంలో ఏ ఏ పద్ధతులని వాడవలెనో తెలియజేశారు.పాత కేసుల యొక్క విచారణలో ఉన్నటువంటి విషయాలు తెలియపరచి అంతిమ రిపోర్టు కోర్టులలో సమర్పించే వరకు ఫోరెన్సిక్ సైన్స్ ను వాడుకునే విధివిధానాలను,కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేసే విధివిధానాలను కూడా తెలియజేయడం జరిగింది.ఈ శిక్షణను మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తదుపరి స్టేషన్ రైట్స్ సంబంధిత పోలీస్ స్టేషన్లో వెళ్లిన తర్వాత తమ సిబ్బందికి,సంబంధిత అధికారికి ఇట్టి శిక్షణ కాలంలో నేర్చుకుంది సవివరంగా వివరించి తెలియజేయాలి అని చెప్పి తెలియజేశారు.మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కేసులలో పరిపక్వతను సాధించాలని హితవు పలికారు.సైబర్ క్రైమ్ లో భాగంగా నూతన సంత్సరం సందర్భంగా ఎలాంటి లింక్ లను ఓపెన్ చేయకూడదని,వాటిని ఓపెన్ చేస్తే మన బ్యాంకు అకౌంట్ లో ఉన్న డబ్బులు పూర్తిగా పోతాయి అని ముందస్తుగా తెలియజేయడం జరిగింది.ఎవరు కూడా తెలవని లింక్ లు ఓపెన్ చేయరాదు అని అన్నారు.ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ ఎ.సి.పి వెంకటేశ్వర్ రావు,టౌన్ సి ఐ శ్రీనివాస్ రాజ్,ట్రైనింగ్ సి టి సి ఇన్స్పెక్టర్ వి.శివరామ్,ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## వికారాబాద్ మండలం కొటాలగూడ గ్రామ సర్పంచ్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన బచ్చంగారి శ్వేత సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి

### వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు. హాజరైన స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు. ఈసందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ...




నేటి శుభోదయ వికారాబాద్ డిసెంబర్ 23, 2025: ,గ్రామ పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించి, పదవీ బాధ్యతలు స్వీకరించిన నూతన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్లకు నా శుభాకాంక్షలు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ



పథకాలను ప్రజలకు అందించే బాధ్యత సర్పంచ్ లపై ఉంటుంది. ఇప్పుడు గెలిచిన సర్పంచ్ లు అదృష్టవంతులు, రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన నడుస్తూ ప్రజారంజక పరిపాలన జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు ఇప్పుడు పదవిలో ఉన్న సర్పంచ్ ల ద్వారా అమలవుతాయి కాబట్టి మీకు మంచి పేరు వస్తుంది. వికారాబాద్ నియోజకవర్గంలో 137 గ్రామ పంచాయితీలలో ఎన్నికలు జరిగితే, 105 స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. మరో తొమ్మిది మంది కాంగ్రెస్ పార్టీ రెబల్స్ కూడా సర్పంచ్ లుగా గెలిచారు. ఇంత పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ లుగా విజయం సాదించారంటే దానికి కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ




రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటుగా ప్రజలకు మాపై ఉన్న నమ్మకం, విశ్వాసం. గత ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసిన అప్పులకు నెలకు 6500 కోట్ల రూపాయలు మిత్తి కడుతూ కూడా అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత బస్సు ప్రయాణం, ఫ్రీ కరంటు, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు, నూతన ఉద్యోగాలు భర్తీ చేయడం, ఇందిరమ్మ ఇళ్ళు వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు ఇంకా కొన్ని హామీలు పెండింగ్ లో ఉన్నాయి.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు చక్కబడగానే ఇచ్చిన మాట ప్రకారం తులం బంగారం సహాయం, మహిళలకు ఆర్థిక భరోసా, కొత్త పెన్షన్ల మంజూరుతో పాటు ఇచ్చిన ఇతర హామీలను కూడా అమలు చేస్తాం.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మార్పులు చేయవద్దు

## ఖబర్దార్ నరేంద్ర మోడీ వామపక్షాలు డిమాండ్




నేటి శుభోదయ వికారాబాద్ 23 డిసెంబర్ : నేడు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో వామపక్షాల ఆధ్వర్యంలో బిజెపి ఖబర్దార్ నరేంద్ర మోడీ గుర్దాబాద్ అంటూ నిరసన ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, సిపిఐ జిల్లా కార్యదర్శి గోపాల్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మహేందర్ లు మాట్లాడుతూ దేశంలో అనేక పోరాటాల ఫలితంగా సాధించి తెచ్చుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాం నేటికీ 21 సంవత్సరాలు గడుస్తుంది. బీజేపీ ప్రభుత్వం 11 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తూ నిధులు తగ్గిస్తూ, పేదల, కూలీల కడుపు కొడుతోంది నేడు పెండింగ్ డబ్బులు ఇవ్వకుండా, అధిక బడ్జెట్ కేటాయించకుండా పేదల కడుపు కొట్టిందుకు చట్టానికి ఉన్న పేర్లు మారుస్తూ, వికసిత్ గ్రామీణ భారత్ రాంజీ పేరుతో ఏదో ఉద్ధరిస్తామంటూ ప్రజలను రైతులను కూలీలను కష్టాల్లోకి నెట్టేందుకు పూనుకుంటుంది. పోరాడి తెచ్చుకున్న చట్టానికి తూట్లు పొడిచేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నరూ. దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారు ఖబర్దార్ అంటూ హెచ్చరిస్తున్నం, ఈ చట్టాన్ని నీరుఖర్చే ప్రయత్నం చేస్తే దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు గ్రామగ్రామాన కార్యక్రమం చేపడతామని పాలకులకు హెచ్చరిస్తూ ఉన్నాము. వి బి జి రామ్ జీ బిల్లు బిల్లు 2025 ను రద్దు చేయండి.మహాత్మా గాంధీని జి రామ్ జీ తో భర్తీ చేయాలనే ఆర్ ఎస్ ఎస్ ఎజెండాను వ్యతిరేకించండి. ఏం ఎన్ ఆర్ ఇ జి ఎ ను బలోపేతం చేయండి. ఏటా 200 రోజుల పనిని నిర్ధారించండి. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను వికాసిత్ భారత్ - ఉపాధి, జీవనోపాధి హామీ మిషన్ (గ్రామీణ) బిల్లు- 2025 ( విబి జి రామ్ బిల్లు) తో భర్తీ చేయడానికి బిజెపి నేతృత్వంలోని ఎన్ డి ఎ ప్రభుత్వం తీసుకున్న ప్రమాదకరమైన చర్యను తీవ్రంగా ఖండిస్తుంది. ఆర్ ఎస్ ఎస్ ఆదేశం మేరకు మహాత్మా గాంధీ పేరును జి రామ్ జీ అని చదివే సంక్షిప్త రూపంతో భర్తీ చేయడానికి మేము ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తున్నాము. అంతర్లీన లక్ష్యం స్పష్టంగా ఉంది - ప్రతిపాదిత బిల్లు అసలు చట్టంలోని నిబంధనలను బలహీనపరుస్తుంది. అందులో పొందుపరచబడిన పని చేసే హక్కును పరిమితం చేస్తుంది. ఈ మోసపూరిత బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలనిడిమాండ్ చేస్తుంది. ఈ కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే ప్రజా పోరాటాలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం,నవీన్ సిపిఐ, బీరయ్య ఎంఎల్ న్యూడెమోక్రసీ వామపక్ష జిల్లా నాయకులు నవీన్ మల్లేము యాదయ్య దశరథ్ బీరయ్య శ్రీనివాస్ రాములు పెంటయ్య శ్రీశైలం రాజు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా హెలెన్ కెల్లర్స్ విద్యాసంస్థల్లో క్రిస్మస్ వేడుకలు.......ఉమర్ ఖాన్






నేరెడ్ మెట్, డిసెంబర్ 23:**(నేటిశుభోదయ):** హెలెన్ కెల్లర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యం లో క్రిస్మస్ వేడుకలు మంగళ వారం కటికనేని సరస్వతి ఫంక్షన్ హాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శైలజ అసిస్టెంట్ ప్రొఫెసర్ సమన్వయకర్తగా వ్యవహరించారు. విద్యార్థులు క్రిస్మస్ ఆటపాటలు, యేసుక్రీస్తు జననంపై నాటికలు ప్రదర్శించి



ఆకట్టుకున్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన హెలెన్ కెల్లర్స్ విద్యాసంస్థలు అధినేత ఉమర్ ఖాన్, ఆయన సతీమణి ప్రమీల వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమర్ ఖాన్ మాట్లాడుతూ ప్రేమ, కరుణలే ప్రపంచ శాంతికి మూలమని అన్నారు. పాస్టర్ విజయ రాజు సృష్టి జననం, దేవుని ఆశీర్వాదాలపై సందేశం ఇచ్చారు. అనంతరం ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు, సిబ్బంది, విద్యార్థులకు భోజన ఏర్పాటు చేశారు.%ఱ% ఈ కార్యక్రమం సమన్వయకర్త శైలజ నాయకత్వంలో విజయవంతంగా ముగిసింది. ఈ వేడుకలో డాక్టర్ ఆర్ముగం, డాక్టర్ శశిధర్ రెడ్డి, జాజుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధియే నా ధ్యేయం

### సర్పంచ్ గాలి బాలయ్య



గజ్వేల్ నియోజకవర్గం 23 డిసెంబర్ 2025 (నేటి శుభోదయ): సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక పల్లి మండలం అంకిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని నూతన సర్పంచ్ గాలి బాలయ్య పేర్కొన్నారు. మంగళవారం నాడు అంకిరెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ ఏటిగడ్డ రేణుక ఎల్లమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామస్తులకు ఏ చిన్న సమస్య వచ్చినా నేరుగా తనను సంప్రదించవచ్చని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవకుడిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు, వీధి దీపాలు మరియు సి.సి రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తానని, పక్షపాతం లేని పారదర్శక పాలనను అందిస్తానని స్పష్టం చేశారు. తన విజయం కోసం సహకరించిన యువతకు, మహిళలకు, పెద్దలకు మరియు గ్రామ ప్రజలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## అసంక్రమిక వ్యాధుల నిర్ధారణ పరీక్షలు పెంచండి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 23 నేటి శుభోదయ: జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో,పల్లె దావకానాల పరిధిలో పనిచేస్తున్నటువంటి ఏఎన్ఎం,ఎం ఎల్ హెచ్ పి లు అసంక్రమిక వ్యాధుల నిర్ధారణ పరీక్షలను తక్కువగా చేసినటువంటి 35 ఆరోగ్య ఉప



కేంద్రాలు,పల్లె దావకానాల సిబ్బందిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ సమీక్ష నిర్వహించారు.ఆభా రిజిస్ట్రేషన్10% కంటే తక్కువగా ఉండి అసంక్రమిక వ్యాధుల నిర్ధారణ పరీక్షలను చేయడంలో అలసత్వం వహిస్తున్న సిబ్బందిని మందలించారు.అసంక్రమిక వ్యాధులైన హైపర్ టెన్షన్ మధుమేహం క్యాన్సర్ లాంటి పరీక్షలను ప్రణాళిక బద్దంగా ఈ గ్రామాల వారీగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి ఏఎన్ఎంలు,ఎం ఎల్ హెచ్ పి లు వారి వారి లాగిన్లలో నమోదు చేయాలని రాబోయే పది రోజుల్లో వారికి ఇవ్వబడిన టార్గెట్ ను పూర్తి చేయాలన్నారు.ప్రతి సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు హాజరు కావాలని,ఈరోజు ఈ సమావేశానికి రానివారిపై చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలోఎన్సిడీ కోఆర్డినేటర్ వెంకటేశం,డి డి ఎం నారాయణ,పృథ్వీ,హెచ్ ఈ ఓ శ్రీనివాస్,డి హెచ్ ఈ గన్ పూర్ వెంకటేశ్వర్లు వివిధ ఆరోగ్య కేంద్రాల ఏఎన్ఎంలు,పల్లె దావకానాల నుండి ఎం ఎల్ హెచ్ పీ లు పాల్గొన్నారు.

## అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

### గ్రామ అభివృద్ధియే నా ధ్యేయం - సర్పంచ్ తేలు సుజాత అశోక్




గజ్వేల్ నియోజకవర్గం, 23 డిసెంబరు 2025 (నేటి శుభోదయ): సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలం దర్గా గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని నూతన సర్పంచ్ సుజాత అశోక్ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ఘన విజయం సాధించిన అనంతరం ఆయన గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామస్తులకు ఏ చిన్న సమస్య వచ్చినా నేరుగా తనను సంప్రదించవచ్చని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవకుడిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు, వీధి దీపాలు మరియు సి.సి రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తానని, పక్షపాతం లేని పారదర్శక పాలనను అందిస్తానని స్పష్టం చేశారు. తన విజయం కోసం సహకరించిన యువతకు, మహిళలకు, పెద్దలకు మరియు గ్రామ ప్రజలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా గాంధీ జ్ఞాన ప్రతిష్ఠాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థల సమన్వయంతో తెలంగాణ రాష్ట్రంలోని నకిరేకల్‌లో మహాత్మా గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు - స్వదేశీ మేళా




నేటి శుభోదయ వికారాబాద్ 23 డిసెంబర్ : ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ వ్యవసాయ రంగంలో మహాత్మా గాంధీ ఆవలంబించిన స్వదేశీ, సుస్థిర అభివృద్ధి విలువలను విస్తృతంగా ప్రాచుర్యం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సదస్సు ప్రధాన ఉద్దేశం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన సేంద్రియ వ్యవసాయ రైతులు మరియు ప్రకృతి వ్యవసాయ పథంలో ముందంజలో నడుస్తున్న రైతుల సేవలను సత్కరించడం, వారి ఉద్యమానికి సామాజిక గుర్తింపు కల్పించడం. ఈ నేపథ్యంలో, వికారాబాద్ జిల్లాలోని వికారాబాద్ మండలానికి చెందిన మదనపల్లి గ్రామ రైతు తొడిగల సదానంద రెడ్డి గారిని విశిష్ట సేంద్రియ రైతుగా సన్మానించడం జరిగింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే సహజ విధానాల్లో ఆయన సాధించిన ఫలితాలను సదస్సు వేదికపై ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సన్మాన కార్యక్రమానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం గారు ప్రధాన అతిథిగా విచ్చేసి రైతు దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ అధ్యక్షులు కోదండ రెడ్డి గారు రైతు సంక్షేమ చర్యలు, సహజ వ్యవసాయం ప్రోత్సాహానికి కమిషన్ తరపున చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఆయా సంస్థల అధ్యక్షులు, ప్రతినిధులు పాల్గొని గాంధీ ఆలోచనల ఆధారంగా గ్రామీణాభివృద్ధి, సహజ వ్యవసాయం మార్గదర్శక సూత్రాలను వివరించారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థ కోఆర్డినేటర్ పడమటి పావని గారు, గ్లోబల్ సంస్థ చైర్మన్ గోన రాజేందర్ రెడ్డి గారు స్వదేశీ ఉత్పత్తుల ప్రదర్శనలు, శాస్త్రీయ చర్చల ద్వారా సుస్థిర వ్యవసాయం అవసరాన్ని నొక్కిచెప్పారు. వివిధ తెలుగు రాష్ట్రాల నుండి విచ్చేసిన సేంద్రియ రైతులు తమ అనుభవాలను పంచుకోవడంతో పాటు, స్థానిక పాఠశాలల నుండి హాజరైన విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. మొత్తం కార్యక్రమం గాంధీ తత్వసారం అయిన స్వదేశీ ప్రయోజనం, గ్రామ స్వావలంబన, రైతు గౌరవం అనే లక్ష్యాలకు అంకితమై, అతి ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## షామీర్‌పేట్‌కు ప్రత్యేక డివిజన్ ప్రకటించాలి

### తూముకుంటతో విలీనాన్ని వ్యతిరేకిస్తూ బీజేపీ నాయకుల ధర్నా




శామీర్ పేట, డిసెంబర్ 23:(నేటి శుభోదయ): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విలీన ప్రక్రియలో షామీర్‌పేట్‌ను తూముకుంటతో కలిపి ఒకే డివిజన్‌గా ప్రకటించాలన్న ప్రతిపాదనను షామీర్‌పేట్ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. 50 వేల నుంచి 60 వేల ఓటర్లతో ఒకే డివిజన్ ఏర్పాటు చేస్తే ప్రజలకు సరైన పాలన, మౌలిక వసతులు అందవని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. అన్ని మౌలిక




సదుపాయాలు కలిగి, సుమారు 30 వేల ఓటర్లు ఉన్న షామీర్‌పేట్‌ను ప్రత్యేక డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం షామీర్‌పేట్ హైవేపై ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా ద్వారా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వానికి షామీర్‌పేట్ ప్రజల తరఫున నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విస్తీర్ణం ఎక్కువగా ఉన్న ప్రాంతాలను ఒకే డివిజన్‌లో కలపడం వల్ల అభివృద్ధి పనులు కుంటుపడతాయని, ప్రజల సమస్యలు పరిష్కారం కాకుండా పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు



సమర్థవంతమైన పాలన అందాలంటే షామీర్‌పేట్‌ను మరో డివిజన్‌గా ప్రకటించడమే సరైన మార్గమని పేర్కొన్నారు. ఈ ధర్నాలో భారతీయ జనతా పార్టీకు చెందిన బోయిని శివ, బీజేవైఎం మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు దేశం పవన్ గౌడ్, శ్రీకాంత్ వంగ, రవికిరణ్ రెడ్డి, వంగా కార్తీక్ రెడ్డి, విష్ణు, దుర్గ ప్రసాద్, హరి, కార్తీక్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రెడిటేషన్స్ కొత్త జీ.ఓను సవరించాలి: టీ యూ డబ్ల్యూ జే డిమాండ్

### రెండు కార్డుల విధానానికి స్వస్తి పలకాలి.

### 27న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ ల ముందు ఆందోళనకు పిలుపు




మేడ్చల్ మల్కాజిగిరి, డిసెంబర్ 23:(నేటి శుభోదయ): రెండు సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్స్ జారీ చేయడం కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన జీ.ఓ నెంబర్ 252 పూర్తిగా లోపభూయిష్టంగా ఉందని టీ యూ డబ్ల్యూ జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ అన్నారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో యూనియన్ కోశాధికారి పి.యోగనంద్, టెంజు ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్ లతో కలిసి ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల కనీస హక్కు, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా, జర్నలిస్టుల మధ్య విభేదాలు తెచ్చే విధంగా కొత్త జీ.ఓ ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో పనిచేసిన జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 2014 మార్చి నెలలో జరిగిన జర్నలిస్టు జాతరకు వచ్చిన అప్పటి కాబోయే ముఖ్యమంత్రి కేసీఆర్ అందరి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చుకుందామని ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆయన సూచన మేరకు పూర్వ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 23 వేల మంది జర్నలిస్టులకు అక్రిడిటే షన్స్ కార్డ్స్ జారీ చేయడం జరిగిందని వారు అన్నారు. ప్రధానంగా డెస్క్ జర్నలిస్టులను కూడా గుర్తించి ఒకే గొడుగు కిందికి తెచ్చి అందరికీ కార్డులివ్వగా 40 ఏళ్ల నుంచి జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతూ రెండు రాష్ట్రాల్లో ఉండే ఒక సంఘం అప్పట్లో దీనిని వ్యతిరేకించిందని, నేడు వాళ్ళ యూనియన్ కు చెందిన జాతీయ నాయకుడే మీడియా అకాడమీ చైర్మన్ ఉండటంతో ఇప్పుడు డెస్క్ జర్నలిస్టులను వేరు చేసి వాళ్ళ పంతాన్ని నెగ్గించుకున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని డెస్క్ జర్నలిస్టులు నిశితంగా గమనించాలని కోరారు. మీడియా అక్రిడిటేషన్ కార్డు, మీడియా కార్డు పేరిట రెండు కార్డులు తెచ్చి గందరగోళం సృష్టించారని, ఏ కార్డు వల్ల ఏ ప్రయోజనం జరుగుతుందో జీవోలో విశదీకరించలేదని, జర్నలిస్టులనే వాళ్లకు అందరికీ ఒకే రకమైన ప్రయోజనాలు ఉండాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు ఏళ్ళు పూర్తవుతున్న నేపథ్యంలో కొత్తగా ఇవ్వబోయే కార్డుల కోసం కొత్త నిబంధనలు పెట్టి కార్డులలో 10 వేలకు పైగా కోత పెట్టె విధంగా ప్రస్తుత నిబంధనలు తెచ్చారన్నారు. ఈ నిబంధనలతో జర్నలిస్టులు తమ హక్కుగా పొందే అక్రెడిటేషన్స్ కార్డులను కోల్పోవడం అనివార్యం అన్నారు. రిపోర్టర్స్, డెస్క్ జర్నలిస్టులకు మధ్య విబేధాలు సృష్టించే విధంగా "మీడియా కార్డును" తేవాలని యోచించడం శోచనీయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్న సమయంలో తీసుకు వచ్చిన జి.ఓ 239 ప్రకారం అప్పటి చైర్మన్ అల్లం నారాయణ కేబుల్ ఛానెల్ లకు రాష్ట్ర స్థాయిలో 12, జిల్లా స్థాయిలో నాలుగు అక్రిడిటేషన్స్ ఇవ్వగా ప్రస్తుత చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కేబుల్ ఛానల్ పై కక్ష కట్టినట్లు రాష్ట్ర స్థాయిలో ఒక్క కార్డు కూడా ఇవ్వకుండా జీవో తేవడం వెనుక మర్మం ఏమిటో అర్థం కావటం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రికి ప్రస్తుతం మీడియా అకాడమీ తో పాటు, ఆయన కొనసాగుతున్న సంఘం వారు తప్పుడు సమాచారం ఇవ్వడం వల్లే ఇలాంటి జీవో వచ్చి ఉంటుందని తాము భావిస్తున్నామని, రాష్ట్రంలోని మెజార్టీ జర్నలిస్టులు వ్యతిరేకించే ఈ జీవో ను వెంటనే పునః పరిశీలించి అర్హులైన అందరి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు అందేలా నూతన జీఓను సవరించాలని డిమాండ్ చేశారు. తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ కుమార్, కోశాధికారి యోగానంద్ లు మాట్లాడుతూ ఇండిపెండెంట్ జర్నలిస్టుల కనీస అనుభవం 10 సంవత్సరాలనుండి 15 సంవత్సరాల పెంచడం అన్యాయం అన్నారు. 23 వేల అక్రిడేషన్ కార్డులు ఇస్తే ఇక్కడ అర్హులకు కార్డులు ఇవ్వడం లేదని ఢిల్లీకి పోయి ధర్నా చేసిన ఆ ఆంధ్రా సంఘం నాయకులు ఇప్పుడు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. పెద్ద పేపర్లకు, శాటిలైట్ ఛానల్ లకు సైతం భారీ స్థాయిలో కోత విధించారని, అనుభవంలోకి వస్తే కానీ అందరికీ అర్థం కాని విధంగా ఈ జీవో ను తీసుకువచ్చారని అన్నారు. ఐ జేయు నాయకులు భాస్కర్ మాట్లాడుతూ మీడియా అక్రిడిటేషన్ కమిటీలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులను ఎందుకు చేర్చారని ప్రశ్నించారు. ఢిల్లీలో ఒకపక్క పిసిఐ కమిటీయే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని, అసలు ప్రస్తుతం సభ్యులే లేరని అలాంటప్పుడు ఎవరిని ఈ కమిటీలో సభ్యులుగా చేరుస్తారో అర్థం కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ నవీన్ కుమార్ యారా, జిల్లా అధ్యక్షులు రాకేష్ రెడ్డి, జిల్లా కోశాధికారి బాపూరావు తదితరులు పాల్గొన్నారు.

### 27 న కలెక్టర్ కార్యాలయాల ముందు ఆందోళనలు...

ప్రభుత్వం కొత్తగా తెచ్చిన జీ.ఓ 252 ను సవరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 27 అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ కార్యాలయాల ముందు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. అప్పటిలోపు ప్రభుత్వం జీఓ ను సవరించాలని తాము కోరుకుంటున్నామని, ఒకవేళ తాత్సారం చేస్తే రాజ్యాంగం కల్పించిన హక్కుగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ ప్రకటించారు.

## గణితాన్ని కష్టపడి కాకుండా ఇష్టపడి నేర్చుకోవాలి

### హైదరాబాద్ యూనివర్సిటీ ప్రొఫెసర్ దుర్గాభవాని




విజయవాడ, డిసెంబర్ 23 ( అజయ్ నారగాని -నేటి శుభోదయ ): గణితాన్ని కష్టపడి కాకుండా ఇష్టపడి నేర్చుకోవాలని హైదరాబాద్ యూనివర్సిటీ ప్రొఫెసర్ దుర్గాభవాని అన్నారు. మంగళవారం శ్రీ దుర్గామల్లేశ్వర సిద్దార్థ మహిళా కళాశాలలో శ్రీనివాస రామానుజన్ 139వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ సందర్భంగా గణితశాస్త్ర



విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆన్లైన్ ద్వారా మాట్లాడారు. ఘాత ప్రమేయాలను, సంవర్గ ప్రమేయాల మధ్య గల సులభ విధానాలను తెలుసుకోవచ్చన్నారు. గణితాన్ని కష్టంగా కాకుండా ఇష్టంగా నేర్చుకుంటే సులువుగా వస్తుందని విద్యార్థినులకు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. వి. సుబ్రహ్మణ్య కుమార్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో గణితశాస్త్ర విభాగాధిపతి దుర్గావతి మాట్లాడుతూ అంతర్జాల మాధ్యమాలద్వారా వినిపించిన మాటలు విద్యార్థినులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. కళాశాల విద్యార్థినులు నిర్మల శిశు భవన్ సేవాకేంద్రానికి నిత్యావసర సరుకులు అందచేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎస్సీ-ఎస్టీ ఎంప్లాయిస్ సంఘ నేత ఏఈ సత్యం ఘనంగా పుట్టినరోజు వేడుకలు



గజ్వేల్ నియోజకవర్గం, 23 డిసెంబరు 2025 (నేటి శుభోదయ): ఎస్సీ-ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు కే. సత్యం జన్మదినాన్ని పురస్కరించుకుని ఘనంగా సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, జిల్లా అధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తి, జిల్లా కోశాధికారి శ్రీను పాల్గొని కే. సత్యం ను శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్సీ%-%ఎస్టీ ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు కే. సత్యం నిరంతరం చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. గజ్వేల్ డివిజన్‌లో సంఘాన్ని బలోపేతం చేయడంలో ఆయన పాత్ర కీలకమని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం కోసం మరింత కాలం సేవలందిస్తూ నాయకత్వం వహించాలని ఆకాంక్షిస్తూ, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు కోరారు.

## డిసెంబర్ 25 న అమరావతిలో అటల్ బిహారీ వాజపేయి విగ్రహావిష్కరణ

### కార్యక్రమానికి భారీగా తరలిరావాలి

### - ప్రోగ్రాం మాచర్ల టౌన్ ఇంచార్జ్ నారు శ్రీనివాస్ రెడ్డి



మాచర్ల:ఆర్ సి ఇంచార్జ్ డిసెంబర్ 23బీనేటి శుభోదయ: భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి విగ్రహావిష్కరణ ఈ నెల 25న ఆంధ్రుల రాజధాని అమరావతిలో ఘనంగా, కనుల పండుగగా జరగనున్నదని ఈ కార్యక్రమ మాచర్ల టౌన్ ఇంచార్జ్ నారు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ చారిత్రక కార్యక్రమానికి కూటమి నేతలు, కార్యకర్తలు, ప్రజలు వేలాదిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యాలయంలో టౌన్ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్ అధ్యక్షతన నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ హోంశాఖ మంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అటల్ బిహారీ వాజపేయి విగ్రహావిష్కరణ జరగనుందని వెల్లడించారు. భారతదేశ అభివృద్ధికి అటల్ బిహారీ వాజపేయి వేసిన బలమైన పునాదులపై, నేడు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ఆర్థికంగా ప్రపంచంలో నాలుగో స్థానానికి ఎదిగిందని ఆయన పేర్కొన్నారు. అటల్%-%మోడీ ఇద్దరూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసి, దేశంలో పేదరికాన్ని గణనీయంగా తగ్గించారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నేత పోకూరి కాశీపతి మాట్లాడుతూ, ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన అటల్-మోడీ సుపరిపాలన బస్సు యాత్ర అద్భుత విజయాన్ని సాధించిందన్నారు. ఈ యాత్ర ముగింపు కూడా ఈ నెల 25న జరగనుండగా, అనంతరం అటల్ బిహారీ వాజపేయి విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మరో సీనియర్ నేత బొగ్గవరపు మస్తాన్‌రావు మాట్లాడుతూ, ఈ చారిత్రక ఘట్టానికి వేలాదిమంది హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఏచూరి సురేష్, ఉపాధ్యక్షులు మారం వంశి, కోట శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీలపై నిర్లక్ష్య దోరనిని సహించబోం....

### అట్రాసిటీ కేసులపై పోలీసుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి మండిపాటు...




నేరెడ్ మెట్, డిసెంబర్ 23:(నేటి శుభోదయ): ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అట్రాసిటీ కేసుల నమోదు, దర్యాప్తులో పోలీస్ అధికారుల అలసత్వం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మల్కాజ్‌గిరి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్యాం ప్రకాశ్ అధ్యక్షతన జరిగిన సబ్ డివిజనల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అగ్రవర్ణాల ఒత్తిళ్లకు లోబడి ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయకుండా కేసులను తప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తీవ్రంగా విమర్శించారు. అట్రాసిటీ కేసుల దర్యాప్తు బాధ్యత వహించాల్సిన ఉన్నతాధికారులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసినందుకు బీఆర్ఎస్ నాయకులపై పెట్టిన కేసులు అన్యాయమని, వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే వెంకటాపురం డివిజన్ యాదమ్మ నగర్‌లోని ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఇప్పటికీ విద్యుత్ సదుపాయం లేకపోవడం దారుణమని అన్నారు. అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో కరెంటు లేక పేదలు పాముకాట్లకు గురవుతున్న పరిస్థితి సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. వెంటనే బల్క్ విద్యుత్ మీటర్లు మంజూరు చేసి విద్యుత్ సదుపాయం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీలకు సంబంధించిన కుల ధ్రువీకరణ పత్రాల జారీలో తహసిల్దార్లు బాధ్యతగా వ్యవహరించాలని కూడా ఎమ్మెల్యే సూచించారు. సమావేశంలో ఆర్డీవో, పోలీస్ ఉన్నతాధికారులు, రెవెన్యూ, సామాజిక సంక్షేమ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతులుగా మారిన శ్రీ షిరిడి సాయి స్కూల్ విద్యార్థులు..!

### కోరుకొండ లో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ శ్రీ షిరిడి సాయి స్కూల్ విద్యార్థులు రైతు



వేషధారణలతో ఆకట్టుకున్నారు. రైతు దినోత్సవం




సందర్భంగా డైరెక్టర్స్ లక్ష్మీ పద్మావతి, శ్యామలా శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాలురు పంచె కట్టుకుని నాగలి, వరి కంకులు, కొడవలి వంటి వ్యవసాయ పనిముట్లు వారే తయారు చేసుకుని వచ్చి ఆకట్టుకున్నారు. బాలికలు పల్లె వాతావరణం మురిపించేలా చేట, వరి కంకులు వంటి వ్యవసాయాధారిత వస్తువులతో వ్యవసాయ కూలీలు మాదిరిగా చిన్నారులు చీరలతో అలరించారు. స్కూల్ నుండి రహదారులు మీదుగా నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది. బస్టాండ్ వద్ద రైతులకు జై కొడుతూ నినాదాలతో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో టీచర్స్, రాజా, ప్రదీప్, సుశీల, జ్యోతిక, అనురాధ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## టొయోటా కార్ల మినీ క్యాంపు ను ప్రారంభించిన

### తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



గజ్వేల్ నియోజకవర్గం, 23 డిసెంబరు 2025 (నేటి శుభోదయ): సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఐ ఓ సి కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన టోయోటా కార్ల మినీ క్యాంప్ ను మంగళవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ శరవేగంగా అభివృద్ధి



చెందుతుందని,హైదరాబాద్ కు దీటుగా అన్ని వ్యాపార కేంద్రాలు ఇక్కడ నెలకొల్పుతూ ఉన్నారని, కార్ల కంపెనీ యాజమాన్యానికి సిబ్బందికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్,వెంకటేష్, హరిచంద్ర ప్రసాద్, రవి ,సింగం, నరేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# అదనపు రోడ్లు, ఫ్లైఓవర్‌పై సమగ్ర పరిశీలన

## ఇళ్ల కోల్పోయేవారికి న్యాయం చేస్తాం: ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి



నేరెడ్ మెట్, డిసెంబర్ 23:**(నేటి శుభోదయ):** మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి మున్సిపల్ అధికారులతో కలిసి అదనపు రోడ్లు, ఆర్.కే.పురం ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గౌతమ్‌నగర్ డివిజన్ నుంచి ప్రారంభమయ్యే రహదారులు, ఉత్తంనగర్ అండర్‌బ్రిడ్జి ముందు వెళ్లే మార్గం, ఐ.ఎన్. నగర్ బీహార్ బస్తీ రైల్వే పట్టాల పక్కన సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆర్.కే.పురం ఆర్మీ పాఠశాల నుంచి సైనిక ఆస్పత్రి సమీపం వరకు ఫ్లైఓవర్‌ను వెడల్పు చేసి పొడిగించే అంశాన్ని సవివరంగా పరిశీలించాలని సూచించారు. ఫ్లైఓవర్ నిర్మాణంలో ఇళ్లు కోల్పోయే వారికి న్యాయమైన పరిహారం అందేలా పూర్తిస్థాయిలో కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఇళ్లు కోల్పోకుండా మార్పులతో రూపకల్పన చేయాలని స్థానికులు కోరగా, సర్వే నిర్వహించి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రాజెక్టు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక కాలనీలు, బస్తుల వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నిజామాబాద్ జిల్లా సర్వసభ్య సమావేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 23 నేటి శుభోదయ: ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నిజామాబాద్ జిల్లా సర్వసభ్య సమావేశం ప్రభుత్వ ఉన్నత పాఠశాల దుబ్బ నిజామాబాదులో మంగళవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు యానం విజయకుమార్ హాజరై క్రింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

జిల్లా అధ్యక్షులు:-

ఏ.పోషన్న ఎస్ ఏ(మ్యాథ్స్) జడ్పిహెచ్ఎస్ ముదక్ పల్లి నిజామాబాద్ రూరల్.

జిల్లా ప్రధాన కార్యదర్శి:- బంటు భోజన్న ఎస్ ఏ ఇంగ్లీష్.

కోశాధికారి:-బి.నాగ రావు ఎస్ ఏ మ్యాథ్స్,జిహెచ్ఎస్ దుబ్బ నిజామాబాద్ అర్బన్ కార్యవర్గ ఎన్నిక అనంతరము ఈ సమావేశంలో ఈ తీర్మానంలో ప్రభుత్వానికి నివేదించడం అయినది. పెండింగ్ డి ఏ లను విడుదల చేయాలి. పిఆర్సి నివేదికను బహిర్గతపరిచి అమలు చేయాలి. 317 బాధితులందరికీ అన్ని కేటగిరీల వారికి న్యాయం చేయాలి. పదవి విరమణ పొందిన వారికి బెనిఫిట్స్ విడుదల చేయాలి. నెలవారి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి. వివిధ కేటగిరి పదోన్నతులు లెఫ్ట్ ఓవర్ వేకెన్సీలలో పదోన్నతులతో భర్తీ చేయాలి. విద్యార్థుల స్కాలర్షిప్లు అన్ని రకాలైన పెండింగ్ బిల్లులను చెల్లించాలి. టెట్ వాయిదా వేయాలి అని తీర్మానాన్ని ప్రభుత్వానికి పంపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గోలి లింగయ్య, ఎస్.గంగాధర్, ఎన్.ప్రభాకర్, సుధాగడపాలి,కామారెడ్డి జిల్లా అధ్యక్షులు తాటి సుధాకర్,జిల్లా బాధ్యులు వై.రాజేశ్వర్,పి.రాజేశ్వర్,పి.పెద్దన్న,తాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అయ్యప్పా మహా పడి పూజల్లో పాల్గొన్న

## ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి



నేరెడ్ మెట్, డిసెంబర్ 23:**(నేటి శుభోదయ):** గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని యాదవ్‌నగర్‌లో బీఆర్ఎస్ నాయకులు శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొని, అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సమృద్ధి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, స్థానిక ప్రజాప్రతినిధులు, శ్రీరాములు కుటుంబ సభ్యులు, అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ కు సన్మానం

## తలకొండపల్లి మండల యాదవ సంఘం కార్యవర్గ సభ్యుడు బూరమోని శ్రీనివాస్ యాదవ్



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండల కేంద్రంలో స్థానిక సంస్థలు ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ అభ్యర్థి కటికల శేఖర్ యాదవ్,ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్, వార్డు సభ్యుల ను తలకొండపల్లి యాదవ సంఘం కార్యవర్గ సభ్యుడు బూరమోని శ్రీనివాస్ యాదవ్ శాలువాలు పులదండలతో ఘనంగా సన్మానించడం జరిగింది. కటికల శేఖర్ మాట్లాడుతూ తలకొండపల్లి మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నా మీద నమ్మకంతో భారీ మెజారిటీతో గెలిపించిన తలకొండపల్లి గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తలకొండపల్లి మండలానికి, నా యాదవ సంఘం అభివృద్ధికి, నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.

# అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా తుంకి రమేష్ నియామకం....



శామీర్ పేట, డిసెంబర్ 23:**(నేటి శుభోదయ):** మెడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకుర వజ్రేష్ యాదవ్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీతో పాటు పార్టీ అనుబంధ విభాగాల పదవులకు అభ్యర్థులను ఆమోదించినట్లు ఆయన ప్రకటించారు. ఈ మేరకు తుంకి రమేష్‌ను మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమించారు. మున్సిపల్ ఉపాధ్యక్షులుగా భూమి రెడ్డి నవీన్ రెడ్డి, ముద్దం సుధాకర్ రెడ్డి, సిరిసదుల శంకర్, చట్లపల్లి నర్సింగరావు పటేల్, కొమ్ము వినోద్‌లను నియమించారు. మున్సిపల్ ప్రధాన కార్యదర్శులుగా కంఠం క్రిష్ణా రెడ్డి, యంజల శశిధర్ రెడ్డి, చిలుగురి మల్లేష్‌లను ఎంపిక చేశారు. మున్సిపల్ సెక్రటరీలుగా నేమురి అర్జున్ గౌడ్, ముధాపురం క్రిష్ణ గౌడ్, తుమ్మ యాదగిరి, ముద్దం కిట్టు కుమార్ రెడ్డి, ఉప్పల చంద్రారెడ్డి, కుడుముల వెంకటేష్, మునిగొండ నవీన్, అబ్బగౌని వినోద్‌లను నియమించారు. కోశాధికారిగా దొంద మనోహర్ ముదిరాజ్‌ను, అధికార ప్రతినిధులుగా మేడి మల్లేష్, ముద్దం ధర్మా రెడ్డిలను నియమించినట్లు తెలిపారు. అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ, కిసాన్, మైనారిటీ, సేవాదళ్, లీగల్ సెల్, ఐఎన్‌టీయూసీ వంటి అనుబంధ సంఘాల అధ్యక్షులను కూడా ఖరారు చేశారు. పార్టీ బలోపేతం, స్థానిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ కమిటీ పనిచేస్తుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ తెలిపారు.

# అభివృద్ధి,సంక్షేమం,ఉపాధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి






నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 23 నేటి శుభోదయ: ధర్పల్లి మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్ మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి,సంక్షేమం,ఉపాధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరుతున్నాయని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి,వృత్తిపరమైన నైపుణ్యాభివృద్ధి కోర్సులు ప్రవేశపెట్టామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బడుగు,బలహీన వర్గాల పార్టీ అని,దేశంలోని అన్ని కులాలు, మతాలను సమానంగా చూసే పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసి రూ.20 వేల కోట్ల నిధులు కేటాయించిందని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని విమర్శించారు.



స్వాతంత్ర్యం తీసుకువచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,అన్ని మతాలను సామరస్యంగా చూస్తూ సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధికి కృషి చేస్తున్న పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన క్రిస్టియన్‌ల కోసం కమ్యూనిటీ హాళ్లను కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే సమాధుల కోసం స్థలం కావాలన్న అభ్యర్థనపై స్పందించిన ఎమ్మెల్యే త్వరలో ప్రభుత్వ భూమిని సేకరించి సమాధి స్థలాన్ని కేటాయిస్తామని భరోసా ఇచ్చారు. మహిళల కోసం వడ్డీ లేని రుణాలు,ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత రేషన్ బియ్యం,కొత్త రేషన్ కార్డులు,ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. అనంతరం భారీ కేకును కట్ చేసి,ఎమ్మెల్యే భూపతి రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేందర్,వివిధ మండలాల తహసిల్దార్లు,ఎంపీడీవోలు, ధర్పల్లి సర్పంచ్ చెలిమెలి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలరాజ్,సీనియర్ నాయకులు, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు,ఫాదర్లు,క్రిస్టియన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆచారి పిలుపు మేరకు బీజేపీ తిరుమణి రవి గౌడ్ ఆర్థిక సహాయం



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన గుండె లింగం అకస్మాత్తుగా చనిపోవడం జరిగింది. ఆ కుటుంబంలో తీరనిలోటు భాదాకరం భగవంతుడు వారి కుటుంబానికి ధైర్యం ప్రసాధించాలని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కురుతూ వారి కుటుంబానికి తలకొండపల్లి 9 వ వార్డ్ సభ్యులు తిరుమణి అనుష రవి గౌడ్ 50 కిలోల బియ్యం,, ఆర్థిక సహాయంగా అందించారు. బీజేపీ నాయకులు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి గటించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లానాయకులు శానమోని పాండు ప్రసాద్, బిజెపి మాజీ ఎంపిటిసి హేమ రాజు,సురేందర్ రెడ్డి, పుట్ట లక్ష్మయ్య, చంటి దుగ్గపురం బాలకృష్ణ,నాయిని కుమార్,బి యాదయ్య,శాంత కుమారి బోళ్ల శీను, సిద్దయ్య,నూకం మహేష్, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి ..

## షిర్డీ సాయి సేవా సమితి అధ్యక్షుడు అనిల్ కుమార్..



శేరిలింగంపల్లి **(నేటి శుభోదయ):** ప్రతినిధి: మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి తమ కాళ్ళ పై తాము నిలబడాలని షిర్డీ సాయి సేవా సమితి ప్రెసిడెంట్ అనిల్ కుమార్ అన్నారు. అక్షయ శక్తి వెల్ ఫేర్ అసోసియేషన్, అక్షయ దాగా ఆధ్వర్యంలో బి హెచ్ ఇ ఎల్ టౌన్ షిప్ లోని షిర్డీ సాయి బాబా దేవాలయ ప్రాంగణంలో ఉచితంగా మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పట్టుదలతో శిక్షణ పూర్తి చేసుకున్న వారు అదే పట్టుదలతో ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలని సూచించారు. అక్షయ శక్తి సి ఈ ఓ. నారాయణ్ ఏబి అయ్యర్ మాట్లాడుతూ మహిళల సాధికారికత కోసం దేశ వ్యాప్తంగా 94 సెంటర్లలో 12 వేల మంది కి శిక్షణ నిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి తమ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండాలని, అందుకే ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. నేర్చుకున్న విద్యను వృధా చేయకుండా తమ పక్కవారికి కూడా సహాయ పడాలని శిక్షకురాలు నాగమణి తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో కలిపి 2030 వరకు ఒక మిలియన్ మంది కి శిక్షణనివ్వడానికి ప్రణాళికలు వేసుకున్నామన్నారు. ఇప్పటికీ రెండు బ్యాచ్ లు పూర్తయ్యాయని త్వరలోనే మూడో బ్యాచ్ మొదలు పెడతామన్నారు. ఒక్కో బ్యాచ్ కు 60 మంది ఉంటారని, ఎవరైనా నేర్చుకోవాలనుకుంటే రావొచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో శివరాం రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, యువరాణి, రాజేష్ ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి జిల్లా అధ్యక్షులు 'బివిఆర్' ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి నేత నీరుకొండ వీరన్న చౌదరి..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమించబడిన రాజమహేంద్రవరం 'రుడా' చైర్మన్, నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరిని భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత, సెయిల్ కమిటీ మాజీ డైరెక్టర్ నీరుకొండ వీరన్న చౌదరి ఆత్మీయంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాలువా కప్పి పుష్పగుచ్చంతో అభినందించారు. విద్యావంతుడు, యువకుడు, సౌమ్యుడు బొడ్డు వెంకటరమణ చౌదరికి టిడిపి జిల్లా అధ్యక్ష పదవి వరించడం హర్షనీయమని వీరన్న చౌదరి పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనాలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ఈ సందర్భంగా వీరన్న చౌదరి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహా రావుకు ఘన నివాళ్లు

## ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



మంథని, డిసెంబర్-23, నేటిశుభోదయ: మంథని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ పీవీ నరసింహా రావు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొని పీవీ నరసింహా రావు చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.....దేశాన్ని ఆర్థిక సంస్కరణల దిశగా నడిపించిన దూరదృష్టి కలిగిన నేతగా పీవీ నరసింహా రావు చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. క్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని స్థిరత్వం వైపు నడిపించి, స్వేచ్ఛాయుత ఆర్థిక విధానాలకు బలమైన పునాది వేశారని పేర్కొన్నారు. బహుభాషావేత్తగా, పండితుడిగా, రచయితగా పీవీ నరసింహా రావు భారత మేధస్సుకు ప్రతీకగా నిలిచారని తెలిపారు. వారి దూరదృష్టి, సేవాభావం తరతరాలకు మార్గదర్శకమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, కాచే శశిభూషన్, ఒడ్నాల శ్రీనివాస్, అయిలి ప్రసాద్,మంథని సత్యం, ఆకుల కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరంలో ప్రభుత్వ బాలికల సదనాన్ని సందర్శించి, అక్కడి వసతులను పరిశీలించిన సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎస్. శ్రీ లక్ష్మి..





రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె): రాజమహేంద్రవరం లోని ప్రభుత్వ బాలికల సదనాన్ని సందర్శించి అక్కడి వసతులను తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎస్. శ్రీ లక్ష్మి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బాలికల వసతి గృహంలో నివసిస్తున్న విద్యార్థినులతో ఆమె మాట్లాడి వారి బాగోగులు, విద్యా పరిస్థితులు, ఆరోగ్యం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. బాలికలు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకొని మంచి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని శ్రీలక్ష్మి సూచించారు. వసతి గృహంలో ఆహారం నిర్దేశిత మెనూ ప్రకారం అందిస్తున్నారా.? సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా..? అనే విషయాలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థిని లకు మంచి-చెడుల స్పర్శలపై అవగాహన కల్పిస్తూ, క్రమశిక్షణ, సహనశీలత వంటి గుణాలు జీవితంలో అత్యంత ముఖ్యమైనవని, వాటిని అలవరుచుకుంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. వసతి గృహంలో ఏవైనా సమస్యలు ఉన్నా, లేదా న్యాయ సహాయం అవసరమైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని, ఇందుకోసం హెల్ప్‌లైన్ నెంబర్ 15100 ను ఉపయోగించుకోవచ్చని ఆమె తెలియజేశారు.



# రంగాపూర్ గ్రామ పంచాయతీ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన ఉపాధ్యాయ బృందం..

## విద్యకు మొదటి ప్రాధాన్యత.. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా.. -సర్పంచ్ గోవు అంజమ్మ



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 23 : షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండలం, రంగాపూర్ గ్రామ పంచాయతీ నూతన కార్యావర్గాన్ని మంగళవారం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ గోవు అంజమ్మ మరియు రంగాపూర్ మాజీ సర్పంచ్ గోవు రవి ఉపసర్పంచ్ బస్వరాజ్, వార్డు సభ్యులను ఉపాధ్యాయులు శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను ఉపాధ్యాయులు సర్పంచ్ దృష్టికి తెచ్చారు. సర్పంచ్ అంజమ్మ మాట్లాడుతూ విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసే విధంగా విద్యకు మొదటి ప్రాధాన్యత నివ్వనునట్లు ఆమె పేర్కొన్నారు. త్వరలోనే పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా సర్పంచ్ అంజమ్మ విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, వాటర్ బాటిల్స్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్వరాజ్, వార్డు సభ్యులు అవినాష్, సత్యనారాయణ, జింకల రామచంద్రి, రాధమ్మ, శ్రీరాములు, నవాబ్ పేట శ్రీను, నాయకులు గోవు రవీ కుమార్ యాదవ్, చందు, గ్రామస్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ

## చౌడమ్మ గుట్ట ఆంజనేయస్వామి ఆలయంలో అన్న ప్రసాద వితరణ

## ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 23 : అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయడం వల్ల పుణ్యఫలం లభిస్తుందని దాని ద్వారా సమాజంలో ఐక్యత,భక్తిభావం పెరుగుతుందని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సి నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి వారి ఆలయంలో అయ్యప్ప స్వాముల కొరకు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి దంపతులు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు వన్నాడా ప్రకాష్ గౌడ్ స్వామి,గున్నేలి రమేష్ స్వామి,అయ్యప్ప స్వాములు మరియు మాజీ కౌన్సిలర్స్ కానుగు అనంతయ్య, ఈశ్వర్ రాజు,పాలమాకుల చెన్నయ్య,బీఆర్ఎస్ నాయకులు రఘునాథ్ యాదవ్,పల్లె రఘుపతి రెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## షాద్ నగర్ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థుల ప్రతిభ

### ఛాంపియన్ షీప్ కైవసం చేసుకున్న కుంగ్ ఫు విద్యార్థి ప్రేమ్ కుమార్







షాద్ నగర్ ప్రతినిధి నేటి శుభోదయ: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు ఎంఎస్ గార్డెన్ షాబాద్ లో లయన్ షాటోకన్ కరాటే అకాడమీ మాస్టర్ సెన్సెలే నర్సిములు అధ్యర్యంలో జరిగిన 1%ర్% ఓపెన్ ఇన్విటేషనల్ కరాటే కుంగ్ ఫు ఛాంపియన్ షీప్-2025 లో జరిగిన పోటీలలో న్యూ పవర్ అకాడమీ మాస్టర్ బాలరాజ్ నంది అవార్డు గ్రహీత అహ్మద్ ఖాన్ (బ్రూస్లీ )మాస్టర్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి ఛాంపియన్షిప్ మరియు మెడల్స్ సాధించారు. ప్రేమ్ కుమార్ అనే కుంగ్ ఫు విద్యార్థి అత్యంత ప్రతిభ కనబర్చి ఛాంపియన్ షీప్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాస్టర్లకు విద్యార్థిని, విద్యార్థులకు ఆర్గనైజర్స్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్ మాస్టర్, నంది అవార్డు గ్రహీత అహ్మద్ ఖాన్ మాస్టర్( బ్రూస్ లీ) మరియు న్యూ పవర్ కుంగ్ ఫు విద్యార్థులు పాల్గొన్నారు.

## చెక్‌డ్యామ్ లపై నిష్పక్షపాతంగా విచారణ చేపడతాం

### ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



మంథని, డిసెంబర్ - 23, నేటిశుభోదయ : గత ప్రభుత్వం నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల కక్కుర్తి వల్ల మానేరు వాగుల్లోని చెక్ డ్యాం లు కొట్టుక పోవడం, కూలి పోయాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మంథని మండలం అడవి సోమన్ పల్లి గ్రామంలో మానేరు వాగులో కొట్టుక పోయిన చెక్ డ్యాం ను మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన చెక్ డ్యాములు నాణ్యత లోపం వల్ల కృంగిపోయాయని మంత్రి ఆరోపించారు. అడవి సోమన్ పల్లి గ్రామంలోని చెక్ డ్యాముకు నిర్మించిన నాటి నుండే కింది భాగంలో నీరు లీకేజీ ఉండేదని గ్రామ పెద్దలు చాలా సార్లు చెప్పారని తెలిపారు. నిర్మాణంలో నాణ్యతా లోపం వల్లే చెక్ డ్యాం కూలిపోయిందని అన్నారు. ఎవరి లబ్ధి కోసం, ఎవరి కమిషన్ల కోసం చెక్ డ్యాం ల నిర్మాణం జరిగిందో, నాణ్యతా లోపాలతో చెక్ డ్యాంలు కూలిపోవడం వెనుక ఎం జరిగిందో ప్రజా ప్రభుత్వంలో నిష్పక్షపాతంగా విచారణ చేపడతామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి వెంట మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, అడవి సోమన్ పల్లి సర్పంచ్ గట్టు దామోదర్, మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్, విద్యుత్ సలహా మండలి సభ్యులు శశిబూషణ్ కాచే, మంథని ఆర్డీఓ సురేష్, నీటి పారుదల శాఖా అధికారులు, ఏసిపి మడత రమేష్ గౌడ్, మంథని సీఐ బొల్లం రాజు గౌడ్, కాంగ్రెస్ నాయకులు సెగ్గెం రాజేశం, మంథని సత్యం, కొత్త శ్రీనివాస్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





## ప్రేమ-సౌభ్రాతృత్వ సందేశంతో క్రిస్మస్ వేడుకలు

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




నేరెడ్ మెట్, డిసెంబర్ 23:నేటి శుభోదయ: నేరేడ్మెట్ డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీలో ఉన్న హార్వెస్ట్ లైఫ్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్‌తో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. "ప్రేమించు - ప్రేమను పంచు" అనే సందేశంతో క్రైస్తవ ధర్మ సూక్తులను ఉటంకిస్తూ, సమాజంలో పరస్పర ప్రేమ, సౌభ్రాతృత్వం,ఐక్యత పెంపొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రెవరెండ్ మనోజ్ విలియం, శ్రీకాంత్, గణేష్, మోహన్, కరుణాకర్‌లతో పాటు బీఆర్ఎస్ నాయకులు జి.కె. హనుమంత్ రావు, రావుల అంజయ్య, జె.ఎ.సి వెంకన్న, శివ గౌడ్, సాయి గౌడ్, నవీన్ రాజ్, అరవింద్, రాజేష్ గౌడ్, సుమన్ సింగ్, కుమార్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు. క్రైస్తవ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.



# షాద్ నగర్ సాక్షి మాజీ రిపోర్టర్ రవి మృతి

### రవి మృతి పట్ల షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ సంతాపం
### రవి మృతి పట్ల టిడబ్ల్యూజేఎఫ్ సంతాపం

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 23 : షాద్ నగర్ పట్టణ సాక్షి తెలుగు దినపత్రిక మాజీ రిపోర్టర్ అందరికీ సుపరిచితుడైన గౌరవ రాజుల రవికుమార్ కాసేపటి క్రితం మృతి చెందారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రవికుమార్ హైదరాబాద్ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు సన్నిహితులు తెలిపారు. పట్టణంలోని రతన్ కాలనీకి చెందిన రవికుమార్ ఒక భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. మండలంలోని సోలిపూర్ గ్రామానికి చెందిన రవికుమార్ చాలా కాలం క్రితం పట్టణంలో స్థిరపడ్డారు. సాక్షి దినపత్రిక రిపోర్టర్ గా చాలా కాలం కిందట ఆయన పనిచేశారు. ఆయన విలేఖరి వృత్తిని మానుకున్నారు. అందరికీ సుపరిచితమైన రవి ఇక లేరన్న వార్త అందరిని



కలవరపెడుతోంది.

**రవి మృతి పట్ల ఎమ్మెల్యే శంకర్ సంతాపం**

మాజీ పాత్రికేయుడు రవి మృతి పట్ల స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంతాపం వ్యక్తం చేశారు. రవి మృతి వార్త మీడియా ద్వారా తెలుసుకొని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రవి మృతి పట్ల పట్ల వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. రవి ఆత్మ శాంతించాలని ఆయన భగవంతుని ప్రార్థించారు.

**రవి మృతి పట్ల టిడబ్ల్యూజేఎఫ్ సంతాపం**

మాజీ పాత్రికేయులు రవి మృతి పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా కేపీ, టిడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేష్ తదితరులు సంతాపం ప్రకటించారు. రవి మృతి వార్త తెలుసుకొని ఆవేదన వ్యక్తం చేశారు. రవి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి మీడియా ప్రకటనలో తెలియజేశారు. రవి ఆత్మ శాంతించాలని వారు కోరారు

## మూడు దశాబ్దాల గుడివాడ ఆర్టీసీ బస్టాండ్... సమస్య పరిష్కారం

- రూ.6 కోట్ల అంచనాలతో బస్టాండ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ, ఎమ్మెల్యే రాము
- ఎమ్మెల్యే రాము కార్య దక్షతతోనే గుడివాడ బస్టాండ్ అభివృద్ధి:ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ
- గత ప్రభుత్వం సర్వం అవినీతిమయం చేస్తే.... ప్రజల సంక్షేమానికి కుటుంబ ప్రభుత్వం కష్టపడుతుంది: కొనకళ్ళ
- కూటమిపాలనలో రాష్ట్రంలో తొలి బస్టాండ్ నిర్మాణం గుడివాడలోనే.
- నా విద్యార్థి దశ నుండి చూస్తున్న సమస్య... నేడు పరిష్కారం కావడం సంతోషకరం: ఎమ్మెల్యే రాము
- అదనపు నిధులు వెచ్చించి అయినా సరే.... మోడల్ బస్టాండ్ గా అభివృద్ధి చేయాలి:ఎమ్మెల్యే రాము
- గత పాలకులు కమిషన్ల కోసం పాకులాడితే.... ప్రజల మంచి కోసం ఎమ్మెల్యే రాము కష్టపడుతున్నారు: కూటమి నాయకులు






గుడివాడ, డిసెంబర్ 23 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ప్రయాణికులు, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తూ... ఏపీఎస్ఆర్టీసీను తిరుగులేని స్థాయిలో నిలుపుతామని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు అన్నారు. కాలుష్య నియంత్రణలో భాగంగా రానున్న రోజుల్లో ఆర్టీసీలో పూర్తిగా విద్యుత్ బస్సులను ప్రయాణికులకు అందుబాటులోకి తెస్తామని ఆయన పేర్కొన్నారు. గుడివాడ పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ నూతన భవన శంకుస్థాపన కార్యక్రమాలు మంగళవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. రూ.6 కోట్ల నిధుల అంచనాలతో నిర్మించనున్న బస్టాండ్ నూతన భవన నిర్మాణ పనుల శిలాఫలకాన్ని కూటమి నాయకులతో కలిసి ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆవిష్కరించారు. ముందుగా ప్రారంభోత్సవంలో పాల్గొన్నందుకు వచ్చిన చైర్మన్ కొనకళ్ళ, ఎమ్మెల్యే రాము మరియు కూటమి నాయకులకు మేళా తాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మితమవుతున్న బస్టాండ్ నమూనాను నాయకులు పరిశీలించారు. ప్రజలకు మరింత ప్రయోజనకరంగా ఉండేలా నిర్మాణాలు చేపట్టాలంటే ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళకు.... ఎమ్మెల్యే రాము పలు సూచనలు చేశారు. అనంతరం జరిగిన సభలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ గుడివాడ ప్రజల చిరకాల వాంఛ కూటమి ప్రభుత్వం తిరుస్తుందన్నారు. కొద్దిపాటి వర్షం వస్తేనే మోకాళ్ళ లోతు నీటిలో ప్రయాణికులు రాకపోకలు సాధించే దుస్థితి, బస్టాండులో ఉండేదన్నారు. కూటమి ప్రభుత్వం రాకతోనే సీఎం చంద్రబాబు, ఆర్టీసీ ఎండిను,నన్ను ఎమ్మెల్యే రాము పదేపదే కలుస్తూ బస్టాండ్ అభివృద్ధికి నిధులు సాధించుకున్నారని కొనకళ్ళ తెలిపారు. టెర్మినల్ తో పాటుగా,ఫ్లాట్ ఫామ్స్ నిర్మిస్తామని ఇప్పుడున్న రోడ్డుకు రెండు అడుగుల ఎత్తు వరకు బస్టాండ్ నిర్మాణ పనులు జరుగుతాయన్నారు. మోడల్ బస్టాండ్ గా గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ ను అభివృద్ధి చేస్తామన్నారు. గత ప్రభుత్వం అంత అవినీతి చేస్తూ, అన్ని రకాలుగా రాష్ట్రాన్ని దోచుకుని సర్వనాశనం చేసిందన్నారు. మాపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొనకళ్ళ నారాయణరావు ఉద్ఘాటించారు. మహిళమ్మ తల్లుల ఆశీస్సులతో ఉచిత బస్సు పథకం మా అంచనాలకు మించి సూపర్ డూపర్ హిట్ అయిందని హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతున్నారనీ పేర్కొన్న కొనకళ్ళ రాష్ట్రంలో అన్ని బస్ స్టాండ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ నేడు గుడివాడ పట్టణ ప్రజలకు సంతోష కరమైన రోజు అన్నారు. గుడివాడ ప్రజల భావోద్వేగంతో కూడుకున్న బస్టాండ్ నిర్మాణానికి నేడు శంకుస్థాపన జరగడం ఆనందదాయకం అన్నారు. సోదరుడు కొనకళ్ళ నారాయణరావు ఆర్టీసీ చైర్మన్ అయిన తర్వాత గుడివాడ బస్టాండ్ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్ళామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి అవుతున్న మొట్టమొదటి బస్టాండ్ గుడివాడదే కావడం కావడం గొప్ప విషయం అన్నారూ. సమస్య చిన్నది అయినప్పటికీ... తీరడానికి 30 ఏళ్లు పట్టిందన్నారు. తాను విద్యార్థి దశలో ఉన్నప్పటినుండి బస్టాండ్ సమస్యను కల్లారా చూసే వాడినని, కానీ యాదృచ్ఛికంగా తాను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడే సమస్య పరిష్కారం కావడం తనకు ఎంతో ప్రత్యేక మన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి గుడివాడలో ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలను పరిష్కరిస్తూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేసామన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ దృష్టికి గుడివాడ ప్రజల సమస్యలను తీసుకెళ్లిన వెంటనే... పరిష్కారానికి సహకరిస్తున్నారని వారందరికీ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఎమ్మెల్యే రాము అన్నారు. సుదీర్ఘకాల బస్టాండ్ సమస్యను పరిష్కరించిన సోదరుడు కొనకళ్ళ నారాయణరావు సహకారాన్ని ఎన్నటికీ మర్చిపోలేమని ఆయనను గుడివాడ ప్రజలు తమ గుండెల్లో పెట్టుకుంటారని, గుడివాడ ఎమ్మెల్యే రాము అన్నారు. నిధుల మంజూరుకు సహకరించిన ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమలరావుకు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలిపారు. ప్రయాణికులకు సరిపోయే విధంగా ఫ్లాట్ ఫామ్స్ ను నిర్మించడంతో పాటుగా మరో 50ఏళ్ల వరకు తిరిగి చూసుకోకుండా గుడివాడ బస్టాండ్ ను మోడల్ బస్టాండ్ గా అభివృద్ధి చేయాలని, అందుకు అవసరమైతే అదనపు నిధులు కూడా మంజూరు చేయాలని కొనకళ్ళ నారాయణరావుకు ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. గుడివాడ బస్టాండ్



నిర్మాణ పనులను తాము ప్రత్యక్ష పర్యవేక్షణ చేస్తామని గుడివాడ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అందరికీ సౌకర్యవంతంగా బస్టాండ్ అభివృద్ధి చేస్తామన్నారు. కంకిపాడు రోడ్డు సమస్య కూడా పరిష్కారం అయితే గుడివాడలో మేజర్ సమస్యలు పరిష్కరించినట్లు అవుతుందని సభా వేదికగా ఎమ్మెల్యే రాము అన్నారు. కూటమి నాయకులు మాట్లాడుతూ గత పాలకులు బస్టాండ్ అభివృద్ధి పేరుతో 7కోట్లు బిల్లు చేసుకొని ఎవరికి ఉపయోగం లేని పనులు చేసి వాటాలు పంచుకున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే ఎమ్మెల్యే రాము కృషితో ప్రజలందరికీ ఉపయోగపడేలా బస్టాండ్ నిర్మాణ పనులు నేడు ప్రారంభం కావడం సంతోషకరమని నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ ఎమ్మెల్యే రాము కూటమి నాయకులను ట్రేడ్ యూనియన్ల నాయకులు గౌరవ సత్కారం చేశారు. శంకుస్థాపన కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు,ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్,ఆర్టీసీ ఈ.డి విజయరత్నం,ఈ.ఈ రాజశేఖర్,డి.ఈ కేశవరావు,గుడివాడ డిపో మేనేజర్ సునీల్ కుమార్, కే.వెంకటేశ్వర్లు, గుడివాడ బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు,మార్కెట్ యార్డ్ చైర్మన్లు చాట్రగడ్డ రవికుమార్, పొట్లూరి రవి,గుడివాడ, రూరల్,నందివాడ మండలాల టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళి,దానేటి సన్యాసిరావు, జనసేన పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్,టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి బాబ్జి,డాక్టర్ గోర్జీ సత్యనారాయణ, సాయన పుష్పవతి,కొడాలి రామరాజు,అల్లాడ శ్రీనివాసరావు, రామిదేని వేణుబాబు,మజ్జాడ నాగరాజు,గోకవరపు సునీల్,యార్లగడ్డ సుధారాణి, కొండాలమ్మ అమ్మవారి దేవస్థానం కమిటీ చైర్మన్ ఈడే మోహన్,చేకూరి జగన్మోహన్రావు, జనసేన నాయకులు సాయన రాజేష్,వేమూరి త్రినాథ్,సుంకర వెంకట్,కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఆర్టీసీ ట్రేడ్ యూనియన్ల నాయకులు, ఆర్టీసీ ఉద్యోగులు,తెలుగు మహిళలు,తెలుగు యువత అనుబంధ సంఘాల నాయకులు,పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు ౹- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

### 13 వేల 500 కోట్లతో 96 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ

ఖమ్మం,తల్లాడ,నేటి శుభోదయ ::: రైతులకు, ప్రజలకు పారిశ్రామికవేత్తలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు మంగళవారం తల్లాడ మండలం పినపాక, అన్నారుగూడెం, కల్లూరు మండలం లింగాల గ్రామాల్లో 10 కోట్ల 53 లక్షల రూపాయల అంచనాతో చేపట్టిన మూడు 33/11 కె.వి. సబ్ స్టేషన్ ల నిర్మాణ పనులకు ఎన్.పి.డి.సి.ఎల్. సీఎండీ



వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్ లతో కలిసి పినపాక గ్రామంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా సబ్ స్టేషన్ లను నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే అందించిన ప్రతిపాదన మేరకు తల్లాడ మండలం పినపాక, అన్నారు గూడెం, కల్లూరు మండలం లింగాల మూడు గ్రామాల్లో సబ్ స్టేషన్ లు మంజూరు చేసుకుని వాటి నిర్మాణ పనులకు భూమి పూజ చేసుకున్నామని తెలిపారు. తల్లాడ, కల్లూరు మండలంలో ఉన్న రైతులకు, రైతు కూలీలకు, సామాన్యులకు ఎవరికైనా విద్యుత్ చాలా కీలకమని అన్నారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా ఉంటే మంచి పంటలు పండుతాయని, సబ్ స్టేషన్ నిర్మాణం ద్వారా మెరుగైన విద్యుత్ సరఫరా అందుతుందని అన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుందని , సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో 55 వేల 588 కుటుంబాలకు గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ప్రభుత్వం ఇప్పటివరకు పేదలు, రైతుల తరపున 123 కోట్ల రూపాయలను విద్యుత్ సంస్థకు చెల్లించడం జరిగిందని అన్నారు. ప్రజా





ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరుతున్నాయని, దీని ఫలితంగా ఇటీవల నిర్వహించిన పంచాయతీ ఎన్నికలలో అత్యధిక స్థానాల్లో తాము గెలుపొందామని డిప్యూటీ సీఎం తెలిపారు. గతంలో ప్రతిపక్షం తరపున తాను ప్రజా సమస్యలపై అసెంబ్లీ వేదికగా అప్పటి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగిందని, ఒక రోజు కూడా సభకు గైర్హాజరు కాలేదని, ప్రస్తుత ప్రధాన ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రాకుండా తన కర్తవ్యాన్ని నెరవేర్చడంలో నిర్లక్ష్యంగా ఉన్నారని డిప్యూటీ సీఎం విమర్శించారు. గత ప్రభుత్వం పాటించిన విధానాల వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిస్థాయిలో ధ్వంసమైనప్పటికీ ప్రజా ప్రభుత్వం మహిళా సంఘాలకు 26 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశామని అన్నారు. 96 లక్షల కుటుంబాలకు 13 వేల 500 కోట్లు ఖర్చు చేస్తూ నాణ్యమైన సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్నామని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను గత పాలకులు మోసం చేస్తే, మన ప్రజా ప్రభుత్వం 22 వేల 500 కోట్లు ఖర్చు చేస్తూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 ఇండ్ల చొప్పున మొత్తం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. పేద ప్రజలు ఆత్మ గౌరవంతో ఉండేలా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం రైతుల పక్షాన 12 వేల 500 కోట్ల రూపాయలు రైతుల తరపున విద్యుత్ శాఖకు చెల్లిస్తూ 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నా మని, నిరుపేదలకు రేషన్ కార్డులు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నదని, దీనిని గమనించిన ప్రతిపక్ష నాయకులు అసత్య ప్రచారాలు చేస్తూ విషం కక్కుతున్నారని, దీని పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజలకు గృహ అవసరాల కోసం 200 యూనిట్లు, రైతులకు వ్యవసాయ పనుల నిమిత్తం 24 గంటలు, ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నామని అన్నారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ దృష్ట్యా సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు రావద్దని 33/11 కేవీ సబ్ స్టేషన్ లను నిర్మిస్తున్నామనిఅన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, విద్యుత్ శాఖ ఎస్ఇ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకొబ్, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ సిఐగా పదవి బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణను భవాని కాలనీకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సుదర్శన్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందజేత



రాజేంద్రనగర్. (నేటి శుభోదయ): మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ సిఐగా పదవి బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణను మంగళవారం భవాని కాలనీకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సుదర్శన్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి



(నేటి శుభోదయ): కొత్తూరు మండలంలోని గూడూరు మల్లాపూర్ మక్తగూడ మల్లాపూర్ తండా తీగాపూర్ గ్రామాల్లో పర్యటించి మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి గ్రామ సర్పంచులకు వార్డు మెంబర్లకు శాలువాలతో మరియు పూలమాలలతో సత్కరించి గ్రామాలను ప్రగతి పథకములో నడిపించాలని అన్నారు సలహాలు సూచనలు ఇచ్చారు గ్రామ అభివృద్ధి పథకములో తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు మండలంలో నాలుగు గ్రామపంచాయతీలూ మొదటి స్థానంలో ఉండాలని సూచించారు మాజీ సర్పంచులూ మాజీ వార్డ్ మెంబర్లు మాజీ ఎంపిటిసిలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## మాజీ ప్రధానమంత్రి పి. వి. నరసింహారావుకు ఘన నివాళి



గుడివాడ, డిసెంబర్ 23 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) తెలుగువాడు దేశ ప్రధానిగా చేసిన ఘనత పి. వి. నరసింహారావుకే దక్కిందని ప్రముఖులు పేర్కొన్నారు. మంగళవారం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా స్థానిక మెయిన్ రోడ్ లో ఉన్న ఆయన విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానిగా చేసిన కాలంలో ఎటువంటి సంఘటనలు జరగలేదని, ఎటువంటి మారణ కాండ జరగలేదని అన్నారు. పి. వి. పదవి కాలం ముగిసే వరకు భారతదేశం ప్రశాంతమైన వాతావరణంలో ముందుకు సాగిందని, ప్రపంచాంలోనే అధికబాషలను మాట్లాడకలిగిన సత్తా ఉన్న ఏకైక భారతప్రధాని పి. వి. నరసింహారావేనని అన్నారు.కార్యక్రమంలో ప్రముఖ ఆడిటర్ ఎం. ఆర్. ప్రసాద్, కవి, డాక్టర్ ఎమ్మెస్వి సత్యనారాయణ బాబు, డాక్టర్ నాగభూషణశర్మ, ప్రముఖ వైద్యులు సాగిరాజు ఉదయభాస్కరరాజు, నరహరశెట్టి ప్రసాద్, కొమ్ము వెంకటేశ్వర్లు, చందరాల రాంబాబు, ఉపాధ్యాయులు, నటులు ఆర్. వి. ఎల్. నరసింహారావు తదితరులు నివాళులర్పించారు.

## అక్రమ నిర్మాణాలకి ఆజ్యం పోస్తున్న జి హెచ్ ఎం సి అధికారులు పిర్యాదులు బుట్ట దాఖలు..




శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : మియాపూర్ మక్త మహబూబ్పేట్ 44 సర్వేనెంబర్ లో అక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి అధికారులు సీజ్ చేసిన బిల్డింగులను సీజింగ్ తొలగించి నిర్మాణాలు చేపడుతుంటే జి హెచ్ ఎం సి అధికారులు వారి దగ్గర లంచాలు తీసుకొని వదిలేస్తుండడంతో ఏలాంటి భయం లేకుండా సీజింగ్ బోర్డు తొలగించి యెదేచ్ఛగా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ పూర్తి చేస్తున్నారు జిహెచ్ఎంసి అధికారులు ఎక్కడ గవర్నమెంట్ భూమిలో పేదలు గుడిసె వేసుకుంటే ఆగమేఘాల మీద వచ్చే జిహెచ్ఎంసి అధికారులు వీళ్ళ దగ్గర మామూలు తీసుకొని వాళ్లకు సలాం కొడుతున్నారా ఇలానే కొనసాగితే మేము కూడా గవర్నమెంట్ స్థలాలలో పేదలతో గుడిసెలు వేయించి నిర్మాణాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం తక్షణమే సీజ్ చేసిన బిల్డింగ్లను ఆపి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే మేము కూడా గవర్నమెంట్ భూమిలో ఇల్లు నిర్మిస్తామని రేవంత్ రెడ్డి గవర్నమెంట్ హైడ్రా పేరుతో ఎంతో మంది ఇళ్లను కూల్చి ఇలాంటి బడా బాబుల కొమ్ము కాస్తున్నారని భావిస్తున్నాను 44 సర్వే నెంబర్ అంతా గవర్నమెంట్ భూమిని గతంలోనే జిహెచ్ఎంసి అధికారులు మరియు రెవిన్యూ డిపార్ట్మెంట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ కింద ఇవ్వడం అయింది ఇందులో ఏడు ఫ్లోర్లు బిల్డింగులు 200 గజాలు 150, 100 గజాల్లో నిర్మిస్తుంటే లంచాల మత్తులో నిద్రపోతున్న జిహెచ్ఎంసి అధికారులు చూస్తూ చూడనట్టు వ్యవహరిస్తున్న వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాను అని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు టి. సంతోష్ రెడ్డి తెలిపారు.



# పోలవరం అర్హత పొందిన పిడిఎఫ్ జాబితాను విడుదల చేస్తాం

### లిస్టులో పేరు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరంలేదు. చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్.



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): పోలవరం నిర్వాసితుల్లో అర్హత పొందిన వారి పేర్లను పిడిఎఫ్ జాబితాలో చేర్చి రెండు రోజుల్లో వివరాలను విడుదల చేస్తామని చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మంగళవారం సాయంత్రం చింతూరు ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పిడిఎఫ్ లిస్టులో అర్హత పొందటానికి అన్ని డాక్యుమెంట్లను సమర్పించిన వారి పూర్తి వివరాలను సేకరించి పిడిఎఫ్ జాబితాను తయారు చేశామని, ఇప్పటివరకు 12,362 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 9664 మందివి పూర్తిస్థాయిలో డాక్యుమెంటేషన్ అందజేయడంతో వారిని పిడిఎఫ్ లిస్టు తయారు చేయడం జరిగిందని,ఇన్ ఎలిజిబుల్ లిస్టులో పేరు ఉన్నవారు,ఒకవేళ జాబితాలో పేరు లేకున్నా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తాము నియమించిన సర్వే బృందాలు గ్రామాల్లో తిరుగుతున్నాయని, వారికి తమ దరఖాస్తులను అందజేయవచ్చని లేదా తాసిల్దార్ కార్యాలయంలో వారి దరఖాస్తును అందజేయవచ్చని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తమ సర్వే సిబ్బందికి సహకరించి వారి యొక్క డాక్యుమెంట్లను పూర్తిగా వారికి సమర్పించాలని, ఏ ఒక్క నిర్వాసితుడికి అన్యాయం జరగకుండా నూటికి నూరు శాతం న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు, చీఫ్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పోలవరం నిర్వాసితులకు పరిహారం సర్వేలను వేగవంతంగా పూర్తి చేస్తున్నామని, ప్రస్తుతం నడుస్తున్న సర్వే ఫేస్ వన్ బి లో 30 గ్రామాలలో 22 గ్రామాల్లో పూర్తిస్థాయిలో సర్వేలను పూర్తి చేశామని, ఎస్టీలకు భూమికి భూమి ఇవ్వటానికి కూడా పూర్తిస్థాయిలో భూమిని సర్దుబాటు చేశామని, ఎస్టీ నిర్వాసితుల్లో 66% మంది ప్రభుత్వం అందజేసే భూముల కోసం మొగ్గు చూపుతున్నారని, గిరిజనేతర్లు 51% మంది పోలవరం పరిహార స్థలాలకు అనుకూలంగా ఉన్నారని, వచ్చే శుక్రవారం నుంచి చింతూరు, విఆర్ పురం, కూనవరం మండలాల్లోని తాసిల్దార్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయం, గ్రామపంచాయతీ కార్యాలయంలో పిడిఎఫ్ జాబితా లిస్టును అందుబాటులో ఉంచడం జరుగుతుందని, నిర్వాసితులు తమ పేర్లను ఆ లిస్టులో పరిశీలించుకోవచ్చని, పిడిఎఫ్ జాబితాలో పేరు లేకుంటే ఎటువంటి ఆందోళన చెందవద్దని, తమ దరఖాస్తులను తాసిల్దార్ కార్యాలయం లేదా సర్వే సిబ్బందికి అందజేసి తమ పేర్లు పిడిఎఫ్ లో రావటానికి అవసరమైన అన్ని డాక్యుమెంట్లను అందజేయాలని ఆయన కోరారు. అధికారులు సిబ్బంది పారదర్శకంగా పనిచేయటానికి సిద్ధంగా ఉన్నారని ప్రజలు కూడా సహకరించి తమ సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా అడుగులు వేయాలని ఆయన కోరారు. ఏదైనా పోలీసు వారి సహకారం అవసరమైన సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని ఇదే సమావేశంలో చింతూరు ఏ ఎస్ పి బొడ్డు హేమంత్ కోరారు. పోలవరం పరిహారాన్ని కాజేయడానికి చాపకింద నీరుల ప్రైవేటు సంస్థల ప్రయత్నాలు. పోలవరం నిర్వాసితులకు ప్రభుత్వం నష్టపరిహారం అందజేయడంతో నిర్వాసితులకు వచ్చిన సొమ్మును కాజేయటానికి కొన్ని ప్రైవేటు సంస్థలు చాప కింద నీరుల గ్రామాల్లో విస్తరించి అమాయకులను బురిడీ కొట్టించటానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నాయని, అత్యాశకు పోయి ప్రైవేటు వ్యక్తులను నమ్మి తమ డబ్బులను పోగొట్టుకోవద్దని ప్రభుత్వ బ్యాంకులో అవసరమైతే ఫిక్స్ డిపాజిట్లు చేసుకొని సురక్షితంగా తమ డబ్బులు భద్రంగా ఉంచుకోవాలని, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రభుత్వం అందించిన పరిహారాన్ని భద్రపరచుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్, చింతూరు ఎస్పీ బొడ్డు హేమంత్ సూచించారు.

# 'ధర్మానికి అడ్డు రాకండి..

### మీకు చేతనైతే నాకు పోటీగా దానధర్మాలు చేయండి...' సుమారు 15 కోట్ల రూపాయలు ఆలయాలకు, దానధర్మాలకు ఇప్పటివరకు వినియోగించాను..' విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు. శ్రీ సుబ్బారాయుడు గుడి వద్ద అన్న సమారాధనకు లక్ష రూపాయలు విరాళం..!



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): భారతీయ సనాతన ధర్మం చాలా గొప్పది,మన ధర్మ పరిరక్షణకు నిరంతరం పాటుపడుతున్నాను.. మీకు చేతనైతే నాకు పోటీగా మీరు కూడా దానధర్మాలు చేయండి. నేను చేసే మంచి పనులను, ధర్మాన్ని



అడ్డుకుంటే నలిగిపోతారు అని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బిజెపి నాయకుడు కంబాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం కోరుకొండ శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి అన్న సమారాధన కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు గ్రామస్తులు ఆహ్వానం మేరకు రామసేన అధ్యక్షులు 'కంబాల' ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు బ్యాండ్ మేళాలు బాణాసంచా కాల్పులతో ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆయన స్వామివారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. కమిటీ



నిర్వాహకులు, గ్రామస్తులు, భక్తులు సాలువాలు, పూలమాలలతో 'కంబాల' ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పై విధంగా స్పందించారు. కొందరు నేతలు అసూయ ద్వేషాలతో కొన్ని గ్రామాలలోని మా రామసేన సభ్యులను, మా కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నాలు



చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దీనిపై ఆయన స్పందిస్తూ.. కంబాల శ్రీనివాసరావు ధర్మంతో నడుస్తున్నాడు.. ధర్మాన్ని ఎదుర్కొంటే నలిగిపోతారు. మీతో పాటు మీ కుటుంబాలు కూడా నలిగిపోతాయి. మంచి పనులు చేస్తున్న వారిని ఎదుర్కొంటే కుటుంబ పరంగా నష్టపోతారు. తరతరాలుగా నాశనం అవుతారు. ప్రజలను



భయభ్రాంతులను చేసే పనులు చేయవద్దు. మీరు చేయగలిగితే నాతో పాటు మీరు కూడా ప్రజలకు దానధర్మాలు చేయండి ఇప్పటి వరకు నేను 15 కోట్లు ఖర్చు పెట్టాను. మీరు ఖర్చు పెట్టండి. నాకంటే ఎక్కువ బంగారం ఇవ్వండి, చీరలు పంపిణీ చేయండి, అనారోగ్యంతో ఉన్నవారికి డబ్బులు ఇవ్వండి. పేదలను ఆదుకోండి. పేద విద్యార్థుల చదువుల కోసం సహకరించండి.. అంతే తప్ప మంచి పనులను అడ్డుకోవద్దన్నారు. ఎందరో నిరుపేదలు, నిస్సహాయులకు ప్రతి నెలా 250 కుటుంబాలకు బియ్యం ఇస్తున్నాను. మీకు దమ్ముంటే 500 కుటుంబాలకు బియ్యం ఇవ్వండి. అంతేగాని చేసే పనులను అడ్డుకోవద్దని ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ప్రపంచంతో పోటీ పడేలా సింగరేణి సంస్థను తీర్చిదిద్దుతున్నాం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గ్రీన్ ఎనర్జీ రంగం వైపు సింగరేణి విస్తరణకు చర్యలు ఎర్త్ మినరల్స్, క్రిటికల్ మినరల్స్ మైనింగ్ వైపు దృష్టి సారించాలి సింగరేణి కాలరీస్ కంపెనీ నూతన జి.ఎం. కార్యాలయ భవనాన్ని ప్రారంభించి, జె వి ఆర్ ఓపెన్ కాస్ట్ మైన్ ను పరిశీలించిన డిప్యూటీ సిఎం



ఖమ్మం, సత్తుపల్లి, నేటి శుభోదయ ::: ప్రపంచంతో పోటీ పడేలా సింగరేణి సంస్థను తీర్చిదిద్దుతున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు సింగరేణి కాలరీస్ కంపెనీ నూతన జి.ఎం. కార్యాలయ భవనాన్ని సింగరేణి సంస్థ సి.ఎం.డి. కృష్ణ భాస్కర్, ఎన్.పి.డి.సి.ఎల్ సీఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ 137వ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కార్మికుల మధ్య జరుపుకోవడం తనకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ నూతన జీఎం కార్యాలయం విశాలంగా నిర్మించుకొని నేడు ప్రారంభించామని అన్నారు. సింగరేణి సంస్థ నేడు 45 వేల శాశ్వత ఉద్యోగులు, 40 వేల కాంట్రాక్టు ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించిందని అన్నారు. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గు సరఫరా చేస్తూ ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు సింగరేణి సంస్థ కృషి చేస్తున్నదని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఉన్న విద్యుత్ కేంద్రాలు బొగ్గు వాడుకోవడం కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా మనం సరఫరా చేస్తున్నామని, విద్యుత్ ఉత్పత్తికే కాకుండా వ్యాపార అవసరాలకు కూడా మనం బొగ్గును సరఫరా చేస్తున్నామని అన్నారు. బొగ్గు ఉత్పత్తి కంపెనీలు గతంలో ప్రభుత్వ పరంగానే ఉండేవని, కాలక్రమేణ వచ్చిన మార్పులతో ప్రైవేట్ సంస్థలకు కూడా కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. బొగ్గు మైన్స్ ఆక్షన్ లో ప్రైవేటు సంస్థలు కూడా పాల్గొంటున్నాయని, విదేశాల నుంచి కూడా బొగ్గు దిగుమతి చేసుకునే అవకాశం ఉన్నందున పెరిగిన పోటీలో సింగరేణి కాలరీస్ కూడా తట్టుకొని నిలబడాలని అన్నారు. నాణ్యమైన బొగ్గును మార్కెట్ ధరకు సరఫరా చేయాలని, పోటీని తట్టుకునేలా సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి నాణ్యత పెంచుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. సింగరేణి సంస్థకు మైనింగ్ లో ఉన్న ప్రావీణ్యం మరెవరికి ఉండదని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా బొగ్గు తవ్వకాల్లకే పరిమితం కాకుండా సింగరేణి సంస్థ మరిన్ని రంగాలలో రాణించాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెంచాలని ప్రభుత్వం పాలసీలు రూపొందిస్తున్నాయని అన్నారు. ప్రపంచీకరణలో వస్తున్న మార్పులను సింగరేణి కాలరీస్ సంస్థ అలవర్చుకోవాలని, రేర్ ఎర్త్ మినరల్స్, క్రిటికల్ మినరల్స్ మైనింగ్ వైపు దృష్టి సారించాలని అన్నారు. గ్లోబల్ స్థాయికి ఎదిగాలని, ప్రపంచ వ్యాప్తంగా సింగరేణి జెండా ఎగరాలని డిప్యూటీ సీఎం అన్నారు. సింగరేణి విస్తరణ ప్రపంచ వ్యాప్తంగా జరిగేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. సింగరేణి సంస్థను లాభాల బాటలో నడిపించాల్సిన బాధ్యత మనందరి పై ఉందని అన్నారు. సింగరేణి పరిధిలో ఉన్న బొగ్గు బ్లాకులపై కేంద్ర ప్రభుత్వం ఆక్షన్ విధిస్తే బయట ఎవరి చేతిలోకి పోకుండా కట్టుదిట్టమైన ప్రణాళిక అమలు చేస్తున్నామని అన్నారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో కూడా సింగరేణి అడుగు పెట్టిందని, ప్రయోగాత్మకంగా ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో పంపుడ్ స్టోరేజ్ ప్లాంట్ కూడా నిర్మిస్తామని, రాజస్థాన్ ప్రభుత్వంతో 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు సింగరేణి ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగిందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలను పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు డిప్యూటీ సీఎం తెలిపారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ సత్తుపల్లి ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను సింగరేణి సంస్థ సిఎస్ఆర్ క్రింద చేపడుతుందని, నాణ్యమైన బొగ్గు అధిక దిగుబడినిచ్చే సత్తుపల్లి ప్రాంతం నుంచి వస్తుందని అన్నారు.





సింగరేణి ప్రభావిత ప్రాంతాలైన కిష్టారం, వెంగళరావు నగర్ , ఎన్టీఆర్ కాలనీ తీవ్ర కాలుష్యంతో ప్రజలు శ్వాస కోస ఇబ్బందులు పడుతున్నారని, ఇక్కడ ఇండ్లు కోల్పోయిన 40కుటుంబాలకు నూతన ఇల్లు నిర్మించామని, మరో 200 ఇండ్లు నిర్మించాల్సి ఉంటుందని అన్నారు. కిష్టారం గ్రామ ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించి మరో చోటుకు తరలించాలని అన్నారు. అంతకుముందు సింగరేణి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని డిప్యూటీ సీఎం కేక్ కట్ చేశారు. అనంతరం డిప్యూటీ సీఎం జివిఆర్ ఓపెన్ కాస్ట్ మైన్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, విద్యుత్ శాఖ ఎస్ఇ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, సింగరేణి అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ న్యాయవ్యవస్థ లో మరో కీలక నియామకం జరిగింది. సీతాఫల్ మండి శ్రీనివాస్ నగర్ కు చెందిన మాయబ్రహ్మ నరసింహ గారు వికారాబాద్ సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ గా నియమితులయ్యారు




నేటి శుభోదయ వికారాబాద్ 23 డిసెంబర్ : ఈ మేరకు వికారాబాద్ జిల్లా చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కం సీనియర్ సివిల్ జడ్జిలి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకాన్ని తన జీవితంలోని గౌరవాన్వితమైన ఘట్టంగా అభివర్ణించిన నరసింహ గారు, న్యాయ వ్యవస్థ పట్ల తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానని తెలిపారు. న్యాయపరంగా ప్రజలకు న్యాయం అందేలా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తానని చెప్పారు. అలాగే, "క్రమశిక్షణే విజయానికి మూలాధారం. ఇది న్యాయరంగంలోనే కాదు, ప్రతి ఒక్కరి జీవితంలో మార్గదర్శకంగా ఉంటుంది. క్రమశిక్షణ ఉండడం వల్ల అనేక సమస్యలు తలెత్తకుండా నివారించవచ్చు" అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా న్యాయవర్గాలు, స్థానికులు, కుటుంబ సభ్యులు ఆయనను అభినందిస్తూ, కొత్త బాధ్యతల కోసం శుభాకాంక్షలు తెలిపారు.

## సింగరేణి జేవీఆర్ ఓపెన్ మైన్ ను పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### రెండు గంటల పాటు మైన్ లోపల విస్తృతంగా సమీక్ష





ఖమ్మం, సత్తుపల్లి, నేటి శుభోదయ ::: సత్తుపల్లి లోని జలగం వెంగళరావు (జేవీఆర్) ఓపెన్ మైన్ ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులతో కలిసి పరిశీలించారు. మొదట వ్యూ పాయింట్ నుంచి మైన్ పరిశీలించిన డిప్యూటీ సీఎం తదుపరి మైన్ లోపలికి వెళ్లారు. ఓపెన్ మైన్ ను ఎలా ప్రారంభిస్తారు, ఎన్ని పొరలు ఉన్నాయి, మైన్ లో బొగ్గు ఎలా తీస్తారు, ఏ రకమైన బొగ్గు ప్రస్తుతం ఇక్కడ లభిస్తుంది, తీసిన బొగ్గును ఎలా బయటికి పంపిస్తారు, 24 గంటల పాటు మైన్ పనిచేస్తున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరా కి సంబంధించి సౌకర్యాలు ఎలా ఉన్నాయి తదితర విషయాలను డిప్యూటీ సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం వాహనాలు ఎన్ని వినియోగిస్తున్నారు, శాశ్వత సిబ్బంది, కాంట్రాక్టు సిబ్బంది ఎంతోమంది ఉన్నారు వారి వేతనాల చెల్లింపు ఏ లెక్కల్లో చేస్తారు అనే విషయాలను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మైన్ లో ఉత్పత్తి అవుతున్న బొగ్గుకు





మార్కెట్లో ఏ ధర పలుకుతుంది, బొగ్గు తీసే క్రమంలో రవాణా నేపథ్యంలో ఎలాంటి రక్షణ చర్యలు చేపడుతున్నారు వంటి విషయాలు అడిగి తెలుసుకున్నారు. మైన్ నుంచి బయటికి వచ్చిన తర్వాత నేరుగా కోల్ డిస్పాచ్ సెంటర్ కు వెళ్లి అక్కడి నుంచి బొగ్గు ఎలా బయటికి వెళ్తుంది ఏ ఏ ప్రాంతాలకు వెళ్తుంది తదితర వివరాలను డిప్యూటీ సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు. డిప్యూటీ సీఎం వెంట ఎమ్మెల్యే కట్ట రాగమయి, సిఎండి కృష్ణ భాస్కర్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ తదితరులు పాల్గొన్నారు.

## మై ఓం సాయి ఫోటోగ్రఫీకి 'కుందన్ లాల్ జైస్వాల్ సిర్మోరియా పురస్కారం'



నేటి శుభోదయ ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్ 23: కలాలీ జైస్వాల్ సభ వార్షిక సమ్మేళనం -2025 వేడుకలు బాగ్ లింగంపల్లిలోని టీఎస్ ఆర్టీసీ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మై ఓం సాయి ఫోటోగ్రఫీ సంస్థకు 'కుందన్ లాల్ జైస్వాల్ సిర్మోరియా పురస్కారం' అందించారు. ఫోటోగ్రఫీ సంస్థ శ్రేష్ఠతను సమాజానికి చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు. ప్రఖ్యాత కార్డియాలజిస్ట్ డాక్టర్ చంద్రముఖి సునేర్హా ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ పురస్కారాలను ప్రధానం చేశారు. మై ఓం సాయి ఫోటోగ్రఫీ సంస్థ తరపున శ్రీమతి రాయ్ దుర్గేష్ నందిని జైస్వాల్, కుమారి రాయ్ రిద్ధి జైస్వాల్ అవార్డును స్వీకరించారు.

## విప్పలమడక అభివృద్ధిలో భాగస్వామ్యులు అవుతాం టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు



వైరా నేటి శుభోదయ: వైరా మండలంలోని విప్పలమడక గ్రామ అభివృద్ధిలో తమ సంఘం భాగస్వామవుతుందని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఖదీర్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షుడు దుర్వాసాగర్ ఖమ్మం నగర కార్యదర్శి గరిడేపల్లి వెంకటేశ్వర్లుఅన్నారుమండలంలోని విప్పలమడక గ్రామపంచాయతీ ఎన్నికల్లో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఈసీ మెంబర్ మేడా సంపత్ సతీమణి మేడ హేమీమా చక్రపాణి సర్పంచ్ గా గెలుపొందారు. ఆమె నివాస గృహంలో సర్పంచ్ హేమీమా చక్రపాణి వైస్ సర్పంచి బూర్గుల లూర్థమ్మ లను టీ డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ గ్రామ పాలనలో నూతన వరవడిని సృష్టించాలని ఆకాంక్షించారు. రాజకీయాలకు అతీతంగాఆమె పనిచేయాలని కోరారు కార్యక్రమంలో విప్పల మడక గ్రామస్తులు పాల్గొన్నారు

# సైబరాబాద్ లో భారీ గా తగ్గిన నేరాలు..

## 2025 వార్షిక నివేదికను వెల్లడించిన సిపి అవినాష్ మహంతి.....



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి: సైబరాబాద్‌లోని గచ్చిబౌలిలో జరిగిన "సైబరాబాద్ పోలీస్ వార్షిక ప్రెస్ మీట్ - 2025" సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి సీనియర్ అధికారులతో కలిసి ప్రసంగించారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో నేర కేసులు 2025లో స్వల్పంగా తగ్గుదల నమోదు చేశాయి, మొత్తం కాగ్నిజబుల్ నేరాలు 2024లో 37,689 కేసుల నుండి ఈ సంవత్సరం 37,243కి తగ్గాయి, ఇది 1.18% తగ్గుదల అని సైబరాబాద్‌లో మొత్తం నేరాలు స్వల్పంగా తగ్గాయి ప్రాధాన్య మూలం సందర్భంగా నేరారోపణలు 2024లో 37,689 కేసుల నుండి ఈ సంవత్సరం 37,243కి తగ్గాయి, ఇది 1.18% తగ్గుదల అని పోలీసులు మొత్తం మీద తగ్గుదల ఉన్నప్పటికీ, ఆస్తి నేరాలు నేరాలలో 15% ఉన్నాయి, ఇది 2024లో 12% నుండి పెరిగింది, తరువాత రోడ్డు ప్రమాదాలు 12% కేసులుగా ఉన్నాయి, ఇది 2024లో 10% నుండి పెరిగింది. మహిళలపై నేరాలు 8% నుండి



9%కి స్వల్పంగా పెరిగాయి, దాడి, హత్య, లైంగిక వేధింపులు వంటి శారీరక నేరాలు 6% నుండి 8%కి పెరిగాయి. సైబర్ నేరాలు 21% వద్ద అతిపెద్ద నేరాల వర్గంగా కొనసాగుతున్నాయి, అయినప్పటికీ దాని వాటా 2024లో 32% నుండి గణనీయంగా తగ్గింది. పోలీసు అధికారులు పెరిగిన నిఘా, దృష్టి సారించిన అమలు డ్రైవ్‌లు మరియు గుర్తింపు మరియు నివారణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వల్ల ఈ స్వల్ప తగ్గింపు జరిగిందని పేర్కొన్నారు. 2024లో నేరాల సంఖ్య గణనీయంగా పెరగడం అంటే దాదాపు 70%, గత సంవత్సరంతో పోలిస్తే వక్రీకరించబడిందని, ప్రస్తుత గణాంకాలు ఎక్కువగా సాధారణీకరణను ప్రతిబింబిస్తున్నాయని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి అన్నారు. గత సంవత్సరం కేసుల సంఖ్య గణనీయంగా పెరగడం వల్ల ఈ తగ్గింపు మరింత స్పష్టంగా కనిపిస్తోంది. మేము ముందస్తుగా ఎఫ్ఐ ఆర్‌లు నమోదు చేస్తున్నాము మరియు ఆ విషయంలో ఎటువంటి రాజీ లేదు" అని ఆయన అన్నారు.అయితే, ఆస్తి సంబంధిత నేరాలు, ముఖ్యంగా సేవకుల దొంగతనం మరియు ద్విచక్ర వాహన దొంగతనం కేసులు ఈ సంవత్సరంలో పెరుగుదలను నమోదు చేశాయని అధికారులు గుర్తించారు.

### సైబర్ నేరాలలో గణనీయమైన తగ్గుదల

సైబర్ నేరాల కేసులు అన్ని వర్గాలలో అత్యధికంగా తగ్గాయి, 2024లో 11,914 కేసుల నుండి 2025లో 7,636 కేసులకు తగ్గాయి, ఇది 35.9% గణనీయమైన తగ్గుదలను సూచిస్తుంది. 2024లో, సైబర్ నేరాల సంఖ్య 5,983 నుండి 11,914కి రెట్టింపు అయ్యాయి 2025లో సైబర్ నేరాల వల్ల జరిగిన నష్టం ?404.61 కోట్లుగా ఉంది, ఇది 2024లో నమోదైన ?793.18 కోట్ల కంటే గణనీయంగా తక్కువ. పోలీసులు కూడా రికవరీ ఫలితాలను మెరుగుపరిచారు.ఈ సంవత్సరంలో 539 కేసులలో ?45.51 కోట్లకు పైగా రీఫండ్‌లు వచ్చాయి, అయితే పుట్-ఆన్-హోల్డ్ మొత్తం ?54.67 కోట్లుగా ఉంది.ఈ సంవత్సరం అత్యంత సాధారణ సైబర్ మోసాలు పార్ట్-టైమ్ జాబ్ స్కామ్‌లు అని గణాంకాలు వెల్లడించాయి, వీటిలో 2,079 కేసులు పౌరులు ?80.81 కోట్లకు పైగా నష్టపోయారు, ఆ తర్వాత 1,256 కేసులు మరియు ?229.47 కోట్లకు పైగా నష్టాలతో ట్రేడింగ్ మోసం జరిగింది. స్మిషింగ్ మోసం, దీనిలో 689 కేసులు మరియు ?15.82 కోట్ల నష్టాలతో నష్టాలు సంభవించాయి. ఆసక్తికరంగా, 'డిజిటల్ అరెస్ట్' మోసం నాటకీయంగా తగ్గింది, 2024లో 1,002 కేసులు ఉండగా 2025లో 117కి తగ్గాయి. కోల్పోయిన మొత్తం కూడా ?80.57 కోట్ల నుండి ?15.22 కోట్లకు బాగా తగ్గింది. సైబర్ నేరాల కేసుల్లో అరెస్టులు 2025లో 917కి పెరిగాయి, అంతకు ముందు సంవత్సరం 534గా నమోదయ్యాయి.కేసుల సంఖ్య మరియు ఆర్థిక నష్టాలను తగ్గించడంలో దృష్టి సారించిన అవగాహన ప్రచారాలు, మోసపూరిత ఖాతాలను వేగంగా స్తంభింపజేయడం మరియు బ్యాంకులు మరియు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లతో సమన్వయం కీలక పాత్ర పోషించాయి, సైబర్ నేరాల కేసుల తగ్గుదలపై, కమిషనర్ మాట్లాడుతూ, ప్రజలలో అవగాహన పెరగడం, హెల్ప్‌లైన్ 1930లో సత్వర నివేదిక ఇవ్వడం, బ్యాంకులతో సమన్వయం , డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ప్యాడ్ కీలక పాత్ర పోషించాయని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.

# గుడివాడలో అక్షయపాత్ర కేంద్రీయ వంటశాలకు శంకుస్థాపన

### నిత్యం పదివేల మందికి మధ్యాహ్నం భోజనం.. అందించనున్న నూతన భవనం..)

### హెూమ పూజల్లో పాల్గొన్న కలెక్టర్ బాలాజీ,ఎమ్మెల్యే రాము...

### ఇస్కాన్ సంప్రదాయం ప్రకారం ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి... భూమి పూజలు చేసిన ఎమ్మెల్యే రాము

### అక్షయపాత్ర వంటశాల....గుడివాడలో నిర్మితం కావడం సంతోషకరం:ఎమ్మెల్యే రాము

### రూ.10 కోట్లతో 1.60 ఎకరాల్లో భవన నిర్మాణానికి సహకరించిన దాతలు ఆదర్శప్రాయులు: ఎమ్మెల్యే రాము

### నిత్యం దేశవ్యాప్తంగా 23లక్షల మందికి మధ్యాహ్నం భోజనం అందిస్తున్నాం:ఫౌండేషన్ అధ్యక్షుడు వంశీధర దాస



గుడివాడ డిసెంబర్ 23 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) పోషకాలతో కూడిన ఆహారాన్ని నిత్యం వేలాదిమంది విద్యార్థులకు అందించే అక్షయ పాత్ర ఫౌండేషన్ కేంద్ర వంటశాల గుడివాడలో ఏర్పాటు కావడం సంతోషకరమని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు.పి 4స్ఫూర్తితో సంపాదించిన దాంట్లో పదిమందికి ఉపయోగపడేలా భవన నిర్మాణానికి సహకరించిన దాతలు ఆదర్శప్రాయులన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కృషి ఫలితంగా గుడివాడలో అక్షయపాత్ర ఫౌండేషన్ కేంద్రీకృత మధ్యాహ్న భోజన వంటశాల నిర్మాణ పనులు మంగళవారం ఉదయం ప్రారంభం అయ్యాయి. గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని వి. కె. ఆర్. అండ్ వి. ఎన్. బి. పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో 1.60 ఎకరాల భూమిలోహరేకృష్ణ మూమెంట్ వారి అక్షయపాత్ర ఫౌండేషన్... రూ.10 కోట్ల నిధులతో నిర్మిస్తున్న కేంద్రీయ మధ్యాహ్న భోజన వంటశాల భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమాలు మంగళవారం ఇస్కాన్ సంప్రదాయం ప్రకారం అత్యంత వైభవంగా జరిగాయి. ముందుగా నిర్వహించిన హెూమ పూజల్లో కలెక్టర్ డీకే బాలాజీ, ఎమ్మెల్యే రాము, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొని.... పూర్ణహుతిని సమర్పించారు. అనంతరం అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రాము... ఇతర ప్రముఖులు భూ వరాహ పూజలు నిర్వహించి... పలుగుతో భూమిని తవ్వుతూ వంటశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ముందుగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతికతో అక్షయపాత్ర ఫౌండేషన్ కేంద్ర వంటశాల గుడివాడలో ఏర్పాటు కావడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.సీఎం చంద్రబాబు ఆకాంక్షిస్తున్నట్లు పి4 కార్యక్రమానికి అనుగుణంగా భవన.నిర్మాణానికి సహకరించిన దాతలు వేములపల్లి కోదండ రామయ్య, పువ్వాడ వర్ణలను ఎమ్మెల్యే రాము అభినందించారు. ఉన్నత విద్యావంతులు, గొప్ప వ్యక్తులు ఆధ్వర్యంలో అక్షయ ఫౌండేషన్ ఎంతో స్ఫూర్తివంతంగా పనిచేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న నగదు సరిపోకపోయినా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం గొప్ప విషయమన్నారు. గుడివాడలో త్వరగతిన భవననిర్మాణం పూర్తి కావడంలో తాను అన్ని విధాలుగా సహకరిస్తానని పేర్కొన్నారు. అక్షయపాత్ర రీజినల్ అధ్యక్షుడు వంశీధర దాస మాట్లాడుతూ.... ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యం దేశవ్యాప్తంగా 23 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నామన్నారు అత్యాధునిక సౌకర్యాలతో అద్భుతమైన కేంద్రీయ వంటశాలను ఎమ్మెల్యే రాము ప్రోత్సాహంతో గుడివాడలో ఏర్పాటు చేశామన్నారు. దాతల సహకారంతో ఏర్పాటు చేస్తున్న వంటశాల ద్వారా గుడివాడ పరిసర ప్రాంతాల్లోని 200 పాఠశాలల విద్యార్థులు నిత్యం పదివేల మందికి మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు వెల్లడించారు. దాత పువ్వాడ వర్ణ మాట్లాడుతూ అమెరికాలో స్థిరపడిన తాను అక్షయపాత్ర సేవలను ప్రత్యక్షంగా చూసానన్నారు. స్వగ్రామం విజయవాడ సమీపంలో



గుడివాడలో అనేక ప్రత్యేకతలతో నిర్మితమవుతున్న అక్షయపాత్ర ప్రధాన వంటశాల నిర్మాణంలో భాగస్వామ్యం కావడం సంతోషకరమన్నారు. భూమి పూజ కార్యక్రమంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రతినిధులు గోపాల శాస్త్రి గోవింద, పాల్గుణ దాస, వి.కె. ఆర్.అండ్ వి. ఎన్. బి.విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య , గుడివాడ ఆర్డీవో బాలసుబ్రమణ్యం, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, చేకూరు జగన్మోహన్రావు, పంద్రాజు సాంబయ్య, నందివాడ మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, గుడివాడ పట్టణ ప్రముఖులు, అక్షయపాత్ర ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విప్పలమడక నూతన సర్పంచ్ హేమీమా చక్రపాణి ని సన్మానించిన జర్నలిస్టులు



వైరా నేటి శుభోదయ: వైరా మండలం విప్పలమడక సర్పంచ్ గా విజయం సాధించిన జర్నలిస్ట్ మేడా సంపత్ సతీమణి మేడ హేమీమా చక్రపాణి సంపత్ ను మంగళవారం వైరాలోని పలువురు జర్నలిస్టులు సంపత్ నివాసం నందు కలిసి శు భాకాంక్షలు చెప్పడంతో పాటు సంపత్ చక్రపాణి దంపతులను శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జర్నలిస్ట్ కుటుంబంలో తోటి జర్నలిస్ట్ సతీమణి గ్రామ సర్పంచ్ గా గెలవడం ఎంతో ఆనందమని అన్నారు .ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పారుపల్లి కృష్ణారావు, మేడ సూర్యప్రసాద్, సూతకాని ప్రేమ్ చంద్ ,పులి క్రిష్ణర్జున్ రావు, భూక్య శ్రీనివాసరావు, మెరుగు కృష్ణ, సత్తెనపల్లి లక్ష్మాచారి, ఆది శ్రీకాంత్, చింతల వసంతరావు, సూతకాని శ్రీకాంత్, నల్లమోతు శ్రీను, ధర్మపురి రవితేజ ,వెన్నపుస వీరారెడ్డి,గుండ్ల ప్రశాంత్, మామిళ్ళపల్లి విజయ్, సూతకాని శ్రీకాంత్ ,రుద్రాక్ష చారి, మోదుగు వినోద్ ,పమ్మి రాజు ,గొల్లమందల బాబు, సత్తెనపల్లి నరసింహారావు



## గూడూరు సర్పంచ్ దయానంద్ గుప్త ను శాలువాతో సత్కరించిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శు భోదయ ప్రతినిధి డిసెంబర్ 23: షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామానికి నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ దయానంద్ గుప్తను శాలువతో సన్మానం చేసి గూడూరు గ్రామపంచాయతీని అన్ని పథకాలలో ముందు ఉంచాలని దయానంద్ గుప్త కి సలహాలు ఇచ్చిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గూడూరు గ్రామానికి త్వరలో డబుల్ రోడ్డు కాబోతుందని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తెలిపిన షాద్నగర్ ఎమ్మెల్యే మాజీ సర్పంచులు వార్డ్ మెంబర్లు అందరి ఆధ్వర్యంలో దయానంద్ గుప్తా మన అందరివాడు ప్రజలకు హాని చేయని మనిషి అని కొనియాడారు గూడూరు గ్రామాన్ని మండలంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని సలహాలు ఇచ్చినారు గూడూరు గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు గాని డ్రైనేజీ గాని రోడ్లు సిసి రోడ్లు త్వరలో పూర్తిచేసుకుని మీ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని కొనియాడారు

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

బుధవారం - 24 - డిసెంబర్ - 2025

# గుల్బర్గా లో ఘనంగా రైతు వేడుకలు







ఖమ్మం, నేటి శుభోదయ ::: జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా కర్ణాటక రాష్ట్రం కల్బుర్గి (గుల్బర్గా) పట్టణం లో కర్ణాటక రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు వేడుకలు జరిగాయి. ముందుగా వేలాది మంది రైతుల తో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పండిత రంగ మందిర్ హాల్ లో రైతు రత్న శాంత కుమార్ అధ్యక్షత న బహిరంగ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి పార్లమెంట్ సభ్యుడు బొమ్మై ముఖ్య అతిథిగా పంజాబ్ రాష్ట్రం నుండి దల్జిత్ సింగ్ దల్లెవాల్ ,హర్యానా నుండి అభిమన్యు, తెలంగాణ నుండి నల్లమల వెంకటేశ్వర రావు, తమిళనాడు నుండి రామన్ గౌడ్ తదితరులు విశిష్ట అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన ఆదర్శ రైతులకు ఇండియన్ అగ్రికల్చర్ సర్వీస్ (ఐఏఎస్ ) సర్టిఫికెట్లు ఇచ్చి సత్కరించడం జరిగింది.



# ఘనంగా వెల్జాల్ సర్పంచ్ కి సన్మానం

## మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుమ్మరి శంకర్

## మండల బీసీ సంఘం అధ్యక్షులు గుజ్జారి రాఘవేందర్



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సర్పంచిగా భారీ మెజారిటీతో విజయం సాధించిన వానరాశి రాములమ్మ ను ఉప సర్పంచ్ విజయలక్ష్మి లను. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుమ్మరి శంకర్. మండల బీసీ సంఘం అధ్యక్షులు గుజ్జారి రాఘవేందర్ లు ఘనంగా సన్మానించడం జరిగింది. శంకర్ మాట్లాడుతూ తలకొండపల్లి మండల కేంద్రంలో భారీ మెజారిటీతో గెలిచిన వారణాసి రాములమ్మకు, వనరాశి వెంకటేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను, వెల్జాల్ గ్రామ అభివృద్ధిలో మీ సహాయ సహకారులతోపాటు పార్టీ అండదండలు మీకు ఎల్లప్పుడూ ఉంటాయని, గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయాలని తెలిపారు. రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లోను టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిపిస్తారని, కార్యకర్తలకు ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వానరాశి వెంకటేష్ విజయకుమార్.సుభాన్, బాలరాజు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలు,మేకల నట్టల నివారణ మందులు పంపిణీ

## సర్పంచ్ కిలారు మనోహర్,వెటర్నరీ డాక్టర్ రాంజీ



చింతకాని, నేటి శుభోదయ ::: చింతకాని మండల కేంద్రంలో మంగళవారం నాడు గొర్రెలకు,మేకలకు నట్టల నివారణ మందులను చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు ప్రారంభించారు.గొర్రెల,మేకలు లో వచ్చే ఈ నట్టలను సాధ్య మైనంత త్వరగా సరైన సమయంలో మందులు అందించాలని సూచించారు.గొర్రెల లో వచ్చే అంపిటోమ్స్ రకపు నట్టలను పొట్ట జలగలు,ఎర్ర నట్టలు,ఎర్ర పురుగులు అని వివిధ రకాలుగా పిలుస్తారు అని,గొర్రెల జీర్ణ వ్యవస్థలో ఏర్పడి బరువు తగ్గడానికి,రక్తహీనత,తిన్న ఆహారం అరగక,దవడల కింద నీరు రావడం,వేరేచనలు వంటి లక్షలు ఉంటే వెంటనే దగ్గరలోని పశు వైద్యశాల వద్దకు వెళ్ళి నట్టల నివారణ మందులు అందించాలని డాక్టర్ రాంజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పొనుగోటి వెంకటేష్,కొప్పెరా శ్రీను మరియు చింతకాని పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుప్పట్ల పంపిణీ అభినందనీయం: ఎంఈఓ ప్రభాకర్



ఆసిఫాబాద్ డిసెంబర్ 23 నేటి శుభోదయ బ్యూరో: శీతాకాలం కారణంగా చలి తీవ్రంగా ఉన్నందున ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ మండలంలోని ఎంపీపీఎస్ కొలంగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు మంగళవారం ఎంఈఓ ప్రభాకర్ చేతుల మీదుగా దుప్పట్లను పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఎంఈవో ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికి మెరుగైన సౌకర్యాలు కల్పించడం సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. "రేపటి పౌరులు అయిన విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, చలి బాధను మరిచిపోయి, కేవలం చదువుపై మాత్రమే దృష్టి సాదించాలి అనే ఉద్దేశంతో మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం కాసిపేట గ్రామానికి చెందిని దుర్గం శివకృష్ణ వృత్తి రిత్యా సింగరేణి కార్మికుడు అతని జన్మదినం పురస్కరించుకొని దుప్పట్లను అందజేశారని.. అతని జన్మదినం పురస్కరించుకొని దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు.. శివకృష్ణ ప్రతి ఏటా తన జన్మదినం పురస్కరించుకొని సామాజిక సేవ రంగాలలో చురుకుగా ఉంటారని.. ఈ దుప్పట్ల పంపిణీ కూడా అందులో భాగమేనని ఆయన వివరించారు. ఈ పంపిణీ ద్వారా 30 మంది విద్యార్థులకు దుప్పట్లు అందజేశామన్నారు. "విద్యార్థులకు ఈ సమయంలో దుప్పట్లు చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ తో పాటు పాఠశాల హెచ్ఎం విజయ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# మాతాశిశు సంరక్షణకు అంకిత భావంతో కృషి చేయాలి

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 23 నేటి శుభోదయ: మాతా శిశు సంరక్షణే ధ్యేయంగా వైద్యులు, సిబ్బంది అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు.ప్రసవాల సందర్భంగా మాతాశిశు మరణాలు చోటుచేసుకోకుండా ముందస్తుగానే క్రమం తప్పకుండా వైద్య సేవలు అందిస్తూ,నిశిత పర్యవేక్షణ జరపాలని అన్నారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మాతా శిశు మరణాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది.ఇటీవలి కాలంలో జిల్లాలో చోటుచేసుకున్న మాతాశిశు మరణాలపై ఒక్కో సంఘటన వారీగా కలెక్టర్ సవివరంగా విచారణ జరిపారు.ఏ ఆసుపత్రిలో సంఘటన చోటుచేసుకుంది, మరణం సంభవించడానికి దారి తీసిన పరిస్థితులు ఏమిటీ,వైద్య సేవలలో ఏమైనా లోపం జరిగిందా అని వివరాలు ఆరా తీస్తూ, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.మాతాశిశు మరణాలు జరగకుండా ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఎక్కడ సంఘటన జరిగినా లోతుగా పరిశీలన జరుపుతామని,నిర్లక్ష్యం కారణంగా మరణం



సంభవించినట్టు వెల్లడి అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.గర్భిణీలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరుపుతూ,అవసరమైన వైద్య చికిత్సలు అందించాలని సూచించారు.వారు పుట్టింటికి వెళ్ళిన పక్షంలో వారి హెల్త్ రికార్డును అక్కడి అధికారులకు పంపాలని,క్షేత్రస్థాయిలో ఆశాలు,అంగన్వాడీలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోంలలో తప్పనిసరిగా తగిన పరిజ్ఞానం కలిగిన నిపుణులైన వైద్యులు,ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని,వైద్య పరీక్షలు,చికిత్సలు అందించే విషయంలో ఎలాంటి లోపం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా రక్త హీనత,బీ.పీ పరీక్షలు క్రమం తప్పకుండా చేయాలని, అవసరమైన వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తూ,ఎంతో విలువైన నిండు ప్రాణాలు కాపాడాలని సూచించారు.అంతకుముందు గర్భస్థ పూర్వ,గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంపై జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..అన్ని నిబంధనలు పాటిస్తూ,తగిన అర్హతలు ఉన్న స్కానింగ్ కేంద్రాలకు మాత్రమే రిజిస్ట్రేషన్,రెన్యూవల్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.స్కానింగ్ ద్వారా పుట్టబోయే శిశువు ఆడ లేదా మగా అని లింగ నిర్ధారణ చేస్తే,పీసీపీఎన్డీటీ చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆసుపత్రులు,స్కానింగ్ సెంటర్లకు అనుమతుల జారీ,రెన్యువల్ చేసే సమయంలో పార్కింగ్,ఫైర్ సేఫ్టీ అనుమతులు ఉన్నాయా లేవా అన్నది పక్కాగా పరిశీలించాలని సూచించారు.సంబంధిత శాఖల నుండి నిరభ్యంతర పత్రాలు తెచ్చిన వారికి మాత్రమే అనుమతులు,రెన్యువల్ చేయాలన్నారు.ఈ సమావేశాలలో అదనపు కలెక్టర్ అంకిత్,అదనపు డీసీపీ బస్వారెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ,జిల్లా సంక్షేమ అధికారిణి రసూల్ బీ,జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్,జిల్లా అగ్ని మాపక శాఖ అధికారి పరమేశ్వర్,డిప్యూటీ డీఎంహెచ్ఓ రవీందర్,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్వేత,కమిటీ సభ్యుడు బుస్స ఆంజనేయులు, సైకియాట్రిస్ట్ డాక్టర్ విశాల్,స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, సంబంధిత వైద్యాధికారులు,వైద్యులు పాల్గొన్నారు.

# అవనిగడ్డలో పర్యటించిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి



అవనిగడ్డ, డిసెంబర్ 23 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) తెలుగుదేశం పార్టీ స్థాపన కాలంలో సాధారణ కార్యకర్తగా పార్టీలో చేరిన తనకు జిల్లా అధ్యక్షునిగా సేవ చేసే అవకాశం రావడం గర్వకారణంగా ఉందని కృష్ణాజిల్లాపార్టీ అధ్యక్షునీగా ఎన్నికైన, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. మంగళవారం అవనిగడ్డలో పర్యటించిన అనంతరం మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకత్వానికి, కార్యకర్తలకుపెట్టింది పేరని ప్రశంసించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను లక్ష్యంగా పెట్టుకుని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. గతంలో కొనకళ్ల నారాయణరావు నియోజకవర్గానికి ఎక్కువ సమయం కేటాయించినట్లే, తాను కూడా అవనిగడ్డ నియోజకవర్గానికి ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు.తనకు కృష్ణాజిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు. తోలుత పార్టీ కార్యాలయానికి చేరుకున్న గురుమూర్తికి పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, కోడూరు, నాగాయలంక, మోపిదేవి, చల్లపల్లి మండలాల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, మెండు లక్ష్మణరావు, నడకుడిటి జనార్దన్, మోర్ల రాంబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మండవ బాలవర్ధనరావు, దివి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పల ప్రసాద్, మైనారిటీ నాయకులు నబీ ఘోరీ, పర్చూరి దుర్గాప్రసాద్, అవనిగడ్డ నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు బండే కనకదుర్గ, దుర్గ గుడి మాజీ సభ్యులు విశ్వనాధపల్లి పాప, రావి నాగేశ్వరరావు, మేడికొండ విజయ్, ముమ్మనేని నాని తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వర్గీయ కైకాల వర్ధంతి వేడుకలు

## కైకాల విగ్రహానికి నివాళులర్పించిన ప్రముఖులు



గుడివాడ, డిసెంబర్ 23 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) కైకాల కళామందిర్ ను ప్రజలకు అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేసిన సేవాసమితి పెద్దలు, కళాకారులు నవరస నటనా సార్వభౌముడు స్వర్గీయ కైకాల సత్యనారాయణ తృతీయ వర్ధంతి కార్యక్రమాలను గుడివాడ కాపు సేవాసమితి మరియు కళాకారుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా సమితి పెద్దలు, కళాకారుల సంఘ నాయకులు కైకాల విగ్రహానికి నివాళులు అర్పించి జోహార్ కైకాల అంటూ నినాదాలు చేశారు. తెలుగు చలనచిత్ర రంగం ఉన్నంతకాలం ప్రజల హృదయాల్లో కైకాల నిలిచి ఉంటారని ఈ సందర్భంగా సేవాసమితి పెద్దలు కొనియాడారు. సాధారణ వ్యక్తిగా మొదలై లెజెండ్ స్థాయికి ఎదిగిన కైకాల ప్రజా నేతగా గుడివాడ, స్వగ్రామం కౌతవరం గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. గుడివాడలో కైకాల కృషి ఫలితంగా ఏర్పాటైన కైకాల సత్యనారాయణ కళామందిరం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చొరవ తీసుకొని, కళాకారులకు పట్టణ ప్రజలకు కళామందిరం సేవలను అందుబాటులోకి తేవాలని కళాకారుల సంఘ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాపు సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణ, మాజీ అధ్యక్షులు సుంకర గాంధీ, నల్లగంచు రాంబాబు, అధ్యక్షులు నరహరిశెట్టి ప్రసాద్,కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షులు నెరుసు చింతయ్య, ప్రభాకర నాట్యమండలి ప్రధాన కార్యదర్శి మట్టా రాజా , సేవా సమితి పెద్దలు మరియు కళాకారుల సంఘ నాయకులు ఆత్మూరి మల్లేశ్వరరావు, ముడిదాని సత్యనారాయణ, శాయన గాంధీ, పంజల శ్రీనివాసరావు, కోడేబోయిన రమేష్, నరసింహారావు, లోయ రాధాకృష్ణ, విస్సంశెట్టి కృష్ణ కిషోర్, బచ్చు రాధాకృష్ణ, గంటా చంద్రశేఖర, వీరశేఖర్, వెంపల అప్పారావు, సనకా సుబ్బారావు, సుకమంచి మల్లిక్, ఇమేజ్ రవి, సత్యనారాయణ మూర్తి, వద్దాది నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# స్కంద అపార్ట్మెంట్ లో ఘనంగా క్రిస్మస్ సంబరం



గుడివాడ, డిసెంబరు 23 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) పట్టణంలోని స్కంద అపార్ట్మెంట్ లో బిషప్.డాక్టర్. జి.శ్యాంబాబు అధ్వర్యంలో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకను ఘనంగా నిర్వహించారు క్రిస్మస్ కార్యక్రమంలో ఆర్చి బిషప్. డాక్టర్. పండు మద్దాల క్రిస్మస్ సందేశం అందించగా వారి కుమార్తె విక్టోరియా ఇంగ్లీషులో క్రిస్మస్ ప్రత్యేక సందేశమందించగా బిషప్ డా.పండు మద్దాల తెలుగులో అనువదించారు.గ్రీస్మస్ గ్రీటింగ్స్ బి.మోజస్ పాల్ అందించారు.అనంతరం కొద్దిమందికి పాస్టర్.జి.శ్యాంబాబు దంపతులు దుప్పట్లు పంపిణీ చేసారు.సేవకులకు,చిన్నారులకు సేవకురాలు మేరి మద్దాల,వారి కుమార్తె విక్టోరియా క్రిస్మస్ బహుమతులు అందజేశారు.కార్యక్రమాన్ని యం.రామకృష్ణ, నాగమల్లేశ్వరావు ఆర్గనైజింగ్ చేయగా,గోదావరి కృష్ణా కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ వారితో కలిసి దైవ సేవకులు క్రిస్మస్ కేక్ కట్ చేసారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ గుడివాడ సేవకులు,స్కంద కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.పాస్టర్స్ జి.యెహేజ్కేలు,సునీల్ కుమార్, మందా సువర్ణబాబు నేతల రవికుమార్,వి.శ్యామ్ మోజెస్,ఏలీషా, మ అనేకమంది సేవకులతో పాటు స్కంద కమిటీ మెంబర్స్ ఆళ్ళ చెన్న కేశవ రావు,పి.మధు,నాగేశ్వరరావు, జి.బోసు,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# 'రైతు సంతోషంగా ఉంటేనే.. దేశం సుభిక్షంగా ఉంటుంది..'

## రాజానగరం నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు పుప్పాల వెంకటరత్నం




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): రైతు సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని, దేశానికి అన్నం పెట్టే రైతు రుణం ఎన్నటికీ తీర్చుకోలేనిది, వారిని ప్రతి ఒక్కరూ గుర్తించి గౌరవించవలసిన అవసరం ఎంతో ఉందని రాజానగరం నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు పుప్పాల వెంకటరత్నం అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా కోరుకొండ మండలం బొల్లెద్దు పాలెం గ్రామంలో మంగళవారం రైతులకు నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు, సీనియర్ టిడిపి నాయకులు పుప్పాల వెంకటరత్నం ముగ్గురి రైతులకు చిరు సత్కారం చేశారు. సాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ.... ఒక రైతుబిడ్డగా సాటి రైతుల కష్టాలు, బాధలు సమస్యలు పరిశీలిస్తానన్నారు. అంతేకాకుండా వారి సాధక బాధల్లో కూటమి ప్రభుత్వ నాయకుడిగా టిడిపి జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్, 'రుడా' చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి సారధ్యంలో రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో రైతులకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని వెంకటరత్నం పేర్కొన్నారు.





# వీధి వ్యాపారుల ప్రాంగణాన్ని కి శ్వాశత మరమ్మతులు



## అభివృద్ధి కి అంటకంగా కొన్ని శక్తులు

## తప్పుడు సంకేతాలతో తప్పుదోవ

## కమీషనర్ సార్ సేవలు భేష్

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నడి బొడ్డులో ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణాన్ని కి శ్వాశత మరమ్మతులు చేస్తుంటే అది చూసి ఓర్వలేక కొన్ని శక్తులు విషం కక్కుతున్న వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వీధి వ్యాపారుల ప్రాంగణాన్ని మూసి వేసి అన్ని రకాల సదుపాయాలు కల్పించాలనే ధృడ సంకల్పంతో ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ ఎంతో కృషి చేస్తుంటే అది చూసి ఓర్వలేక కొన్ని శక్తులు తప్పుడు ప్రచారం చేస్తూ విషయాన్ని సైతం ప్రక్క దోవ పట్టించే ప్రయత్నం చేయడం తగదని ప్రజాస్వామ్యం శక్తులు తీవ్రంగా ఖండిస్తూ అభివృద్ధి కి అంటకంగా మారకుండా సహకరించాలని కోరారు. వీధి వ్యాపారుల ప్రాంగణంలో బినామీ పేర్లతో దుకాణాలను నిర్వహిస్తున్న కొందరికి ఉపాధి అవకాశాలు పోయాయనే అక్కసు తో తప్పుడు ప్రచారం చేయడం తగదని నగర వాసులు కోరుతున్నారు. ఇటీవల డ్రా పద్ధతిని అమలు చేసి విజయ వంతం అయైన నేపథ్యంలో ఇది చూసి ఓర్వలేక తప్పుడు సంకేతాలతో నగర వాసులకు నిజాని నిర్భయంగా స్వేచ్ఛగా ఒప్పుకోకుండా పబ్బం గడుపుతూ ఉండటం సరైన నిర్ణయం కాదు అనేది నగ్నసత్యం. ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి అభివృద్ధి ని పరుగులు పెట్టిస్తున్న కమీషనర్ సేవలు భేష్ అని చెప్పక తప్పదు. మరో రెండు రోజుల వరకు వీధి వ్యాపారుల ప్రాంగణాన్ని కి శ్వాశత మరమ్మతులు చేసి అధికారంగా దుకాణాలను లబ్ధిదారులకు అప్పగించే ప్రయత్నం చేస్తుంటే అది చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేయడం తగదని ప్రజాస్వామ్యం శక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఖమ్మం నగర అభివృద్ధికి తోడు పాటు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.








# బీరోలు నూతన సర్పంచ్ కు శుభాకాంక్షలు

# తెలియజేసిన మాల మహానాడు జిల్లా నాయకులు

## జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు



తిరుమలాయపాలెం డిసెంబర్ 23 (నేటి శుభోదయ): తిరుమలయపాలెం మండలం పరిధిలోని బీరోలు గ్రామంలో నూతనంగా ఎన్నికైన బీరోలు గ్రామ సర్పంచ్ గుమ్మడి దేవాబిక్షం ని మాల మహానాడు ఖమ్మం జిల్లా కమిటీ తరపున జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు, కోశాధికారి ఎజ్జు ఏలియా, గుమ్మడి సంపత్ లు ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరై సర్పంచ్ గుమ్మడి దేవాబిక్షంతో పాటు వార్డు సభ్యురాలు మద్దెపూడి వరమ్మ లను శాలువతో సన్మానించి ప్రేమ పూర్వక అభినందనలు తెలియజేసినారు. అనంతరం గ్రామ అభివృద్ధిలో భాగంగా సామాజికంగా ప్రభుత్వం ద్వారా వస్తున్న అభివృద్ధి పథకాలను సమానంగా అందే విధంగా చూడాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసినారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620